వాసాలు
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 344, పేజీలు : 12 వెల : 6.50




కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ కన్నుమూత

2లో



గురువారం శ్రీకాకుళం జిల్లా తాళ్లవలస వద్ద జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్, పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు

## జనసేనవస్తే ఉత్తరాంధ్ర

# ఆర్థిక రాజధాని

### యువశక్తి భారీసభలో పవన్ కల్యాణ్

### ఇది కళింగాంధ్రకాదు.. కలియబడే ఆంధ్ర

### మూడుముక్కల ముఖ్యమంత్రికి భయపడేదిలేదు: పవన్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) జనవరి 12ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను ఆర్థిక రాజధానిగా చేస్తానని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలోని తాళ్లవలస వద్ద గురువారం వివేకానంద జయంతి సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువశక్తి భారీ సభలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర పోరాట గడ్డ...ఇది కళింగ ఆంధ్ర కాదు .... కలియ బడే ఆంధ్ర ... తిరగబడే ఆంధ్ర గిడుగు రామ్మూర్తి వంటి మహానుబావులనే ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇంకెన్నాళ్లు వెనుకబడిన ప్రాంతంగా ఉండాలని పాలకలకు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలో ఉపాధి కరువై వలసలు పోతున్నారని విమర్శించారు. నేను చివరి శ్వాసవరకు రాజకీయా లను వదలనన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని మూడు ముక్కల ముఖ్యమంత్రి పాలిస్తున్నారని జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తి తన గురించి మాట్లాడటం ఏంటని ఆయన ధ్వజమెత్తారు. తాను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్‌ను ఎదుర్కొన్న వాడినని.. వీళ్లకు ఎలా భయపడతానని ≫2

# పెట్టుబడుల వరద

### యేడాదికి సగటున రూ. 11,994 కోట్లు రాక

### మార్చి 3-4న విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు

### త్వరలో జరిగే రెండు సదస్సులపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ, జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులను విరివి పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ క్రమంలోనే విశాఖలో మార్చి 3-4 తేదిల్ల గ్లోబల్ ఇన్వెస్టర్లు సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో మన రాష్ట్రంలో వనరులగురించి, రాష్ట్రంలో పెట్టుబడులగురించి వివరిస్తామని, అవకాశాలను కృత్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ పట్ట ణంలో త్వరలో జరగనున్న జి-20 వర్కింగ్ గ్రూపు సన్నా హక సమావేశం, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ -2023 ఏర్పాట్లుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు ఈ సదస్సులకు సంబంధించి ఏర్పాటు చేసిన నమునా కృత్యాలను, ప్రచారంశాల నమునాలను సిఎం జగన్ పరిశీలించారు. అనంతరం మార్చి 3-4 తేదిల్లో విశాఖలో జరగనున్న గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఏర్పాట్లుపై సిఎం జగన్ మాట్లాడుతూ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఇవి ఉండాలన్నారు. 2014-2019 మధ్య రూ.18.87 లక్షల కోట్లుకు ఎంఒయూలు చేసుకుంటే వాస్తవానికి ఆ మధ్య కాలంలో గ్రౌండ్ అయిన పెట్టుబడుల్లో ఏడాదికి సగటున రూ.11,994 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.

2019-2022 మధ్య గ్రౌండ్ అయిన పెట్టుబడుల్లో సగటున ఏడాదికి పెట్టుబడులు సగటున. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,693 కోట్లు వచ్చాయని వెల్లడి చేసారు. 2019 నుంచి ఇప్పటి వరకు ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రతిపాదనలు రూ.1,81,821 కోట్లు, ఈ పెట్టుబడులన్ని వేర్వేరు దశల్లో పురోగతిలో ఉన్నాయని, వీటి ద్వారా 1,40,903 మందికి ఉద్యోగ కల్పన జరుగుతొందన్నారు. వాస్తవిక పెట్టుబడులు లక్ష్యంగా సదస్సు ముందుగా సాగాలన్నారు. రాష్ట్రంలో పెట్టు బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశా లను సమగ్రంగా వివరించేలా కార్యక్రమం రూపొందించాల న్నారు. కొత్తతరహా ఇంధనాల తయారీసహా ప్రపంచవ్యాప్తంగా కొత్త తరహా ఉత్పత్తుల తయారీకి ఎపి వేదిక కావాలని సిఎం జగన్ తెలిపారు. దీనికి గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు ఊతం ఇవ్వాలన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా వివిధ దేశాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తామన్నారు. విదేశాలకు వెళ్తున్న ప్పుడు అక్కడున్న పారిశ్రామికవాడలను పరిశీలించాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. వాటి నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే ఆ దేశాల్లో ఎంఎస్ఎంఇలు నడు స్తున్న తీరు అధ్యయనం చేయాలని సిఎం జగన్ అన్నారు. వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంచుకుని మన దేశంలో అమలు చేసే ప్రయత్నం చేయాలన్నారు. విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు మన దగ్గర ≫2

## జిఒ-1 తాత్కాలికంగా నిలిపివేత : హైకోర్టు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రోడ్లపైన, మూలాల్లో అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీను నిర్వహిం చడాన్ని నిలిపివేస్తూ జారీ చేసిన జీవో నెంబరు -1 ఏపీ హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెల 23వ తేది వరకు జీవో నెంబరు1పై హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎపి ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. హైకోర్టు విచారణలో భాగంగా ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరాం వాదనలు వినిపించారు. పిల్‌పై ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం లేదన్నారు. నిబంధనలు ప్రకారం ఈ కేసులో రోస్టర్ రావడానికి ఆస్కారం లేదన్నారు.

వేకేషన్ బెంచ్ విధాన నిర్ణయాల కేసులను విచారించకూడదన్నారు. జడ్జీలను ఎంపిక చేసుకో వడంలో భాగంగా ఒక రాజకీయ పార్టీ దీన్ని ఉపయోగించుకుంటోందని స్పష్టం చేసారు. కందుకూరు, గుంటూరుల్లో ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో 11మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం జీవో నెంబరు1 ని తీసుకుని వచ్చింది. దీనిపై సీపీఐ నేత కె,రామకృష్ణ హైకోర్టు ఆశ్రయించారు. ఈ క్రమంలో హైకోర్టు జీవోనెం1పై తాత్కాలిక నిలిపివేత ఉత్తర్వులు ఇచ్చింది.

## ఎపి కేడర్ ఐఎఎస్‌లకు

# తెలంగాణలో ఇక్కట్లు!

### హైకోర్టు తీర్పు నేపథ్యంలో తప్పని పాలనా సమస్యలు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు, తదనంతర పరిణామాలు తెలంగాణ సర్కార్ ఇరకాటంలో పడింది. ఇదే సమయంలో రాష్ట్రంలో పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించిన ఐఏఎస్ అధికారులకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. సోమేశ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలతో పాటుగా, పరిపాలనలో కీలకమైన రెవెన్యూ, ఎక్సైజ్, సిసిఎల్ఎ, వాణిజ్య పన్నుల శాఖలే కాకుండా గనుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెరా ఛైర్మన్ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ శాఖలు, బాధ్య తలు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇప్పుడు ఈ కీలక శాఖల బాధ్యతన్నింటినీ ఎవరికి అప్పగించాలనే దానిపై సర్కార్ మల్లగుల్లాలు పడుతోంది. కొన్ని శాఖలు ఒకరికి, మరికొన్నింటి ఇంకొకరికి అప్పగించాలా లేక సిఎస్‌కే అదనపు బాధ్యతలు ఇవ్వాలా అనేది ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇప్పటికే ఐఏఎస్‌ల కొరతతో సతమతమవుతున్న ప్రభుత్వం ఇన్‌చార్జ్‌లు, అదనపు బాధ్యతలతో నెట్టుకొస్తోంది. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో చూస్తే ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఐఏఎస్ అధికారి బిసి కార్పొరేషన్, గురుకులాలు, ఎంబిసి కార్పొరేషన్ ఇలా వివిధ విభాగాలకు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వాస్తవానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒక కమిషనర్, బిసి, ఎంబిసి కార్పొరేషన్లకు ఎండిలు, బిసి కమిషన్‌కు సెక్రటరీ లుగా ఐఏఎస్ అధికారులు ఉండాలి. కానీ వీటన్నిం టినీ ఒకే అధికారి అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కళాశాల విద్య, సాంకేతిక విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్ అదనంగా ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నారు.

ఇక అరవింద్‌కుమార్ ప్రస్తుతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటుగా, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గాకూడా వ్యవహరిస్తున్నారు. అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ అదనంగా తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొ రేషన్ డైరక్టరు, హౌసింగ్ శాఖ కమిషనర్‌గాను, పరిశ్రమల శాఖ కార్యదర్శి జ్యోతి బుధప్రకాశ్‌కు అదనంగా హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్‌తో పాటు, రవాణాశాఖ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా హైదరా ≫2



సిఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సోమేశ్

## ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన సోమేశ్

### సిఎం జగన్‌తో భేటీ


**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారి సోమేశ్‌కుమార్ ఎపి ప్రభుత్వానికి జాయినింగ్ రిపోర్టును అందజేసారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎపి సిఎస్ జవ హర్‌రెడ్డిని కలిసి సర్వీసుల్లో చేరికకు సంబంధిం చిన పత్రాన్ని అందజేసారు. సిఎస్ అనంతరం సోమేశ్ సిఎం జగన్మోహనరెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో సోమేశ్‌కుమార్ కొనసాగింపును ఇటీవల ఆరాష్ట్ర హై కోర్టు కొట్టివేసింది. విభజన సమయంలో ఆయన్ను ఎపికి కేంద్ర ప్రభుత్వం కేటా ≫2

## తిరుమలలో గదుల

# 'అద్దె' రగడ!

### 170 గదుల ఆధునీకరణ!

### విఐపిల వసతి అద్దె మాత్రమే పెంపు



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విఐపిలు బసచేసే గదుల "అద్దె"పెంపుపై రభస మొదలైంది. ఏకంగా 150 రూపాయలు అద్దె ఉన్న గదిని 1,700 రూపాయలకు పెంచడం, 750 రూపాయలు అద్దె గది 1,700 రూపాయలకు పెంచడంతో వసతి భారంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. అలాగే ఇదే విశ్రాంతి భవనాల్లో కార్నర్ సూట్ గదుల అద్దె 250 రూపాయల నుంచి 2,200 రూపాయలకు , స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దె 750 రూపాయల నుంచి 2,200 రూపాయలకు టిటిడి పెంచడం పెద్ద దుమారాన్నే రేపుతోంది. అయితే కొండపై ఉన్న 7,500 గదుల్లో ఇక సామాన్య భక్తులు బసచేసే 50రూపాయలు, 100 రూపాయలు అద్దె ఉన్న 5వేల గదులు పెరగలేదు. పాత అద్దెలనే కొనసాగిస్తున్నారు. మిగి లిన 2,500 గదుల్లో మూడు విశ్రాంతి భవనాలు నారాయణగిరి ,వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి భవనాల్లోని 170గదులను 8 కోట్ల రూపా యలతో ఆధునీకరించి గీజర్లు, ఏసిలు, నాణ్య మైన కొయ్య మంచాలు, దివాన్, టివి తదితర వసతులు కల్పించారు. వసతులు కల్పించి ≫2






సిఎం జగన్‌తో కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారులు

## సిఎం జగన్‌ను కలిసిన కేంద్ర ప్రభుత్వ
# సీనియర్ ఐఎఎస్ అధికారులు

**విజయవాడ.జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ ఐఎఎస్ అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని గురువారం ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌తో వారు పలుఅంశాలపై సౌహార్ద్ర పూర్వకంగా మాట్లాడారు.

ఆయనను కలుసుకున్న అధికారులలో కేంద్ర ప్రభుత్వ డిఎఆర్‌పిజి కార్యదర్శి వి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎన్‌బిఎస్ రాజ్‌పుత్. ఏపీ జీఏడీ స్పెషల్ సీఎస్ కె.ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

# ఆర్థిక రాజధాని

>>ఆయన ప్రశ్నించారు. నేను ఒకే కులానికి చెందిన నాయకుడను కాను. తాను ఆంధ్ర, తెలంగాణ తెలుగు ప్రజలు బాగుండాలనే కోరుకున్న వ్యక్తినన్నారు. నవరత్నాలు అని చెప్పే మూడు ముక్కల ముఖ్యమంత్రి పథకంతో డబ్బును అందించి మద్యంతో అదే డబ్బును లాగేసు కుంటున్న ఈ ప్రభుత్వం అవసరమాంటూ ఎద్దేవ చేశారు. నాకు సాటి మనిషి కోసం బతకడమే ఇష్టం. ప్రజా పోరాటంలో తానెవరికీ బయపడబోనని అవసరమైతే ప్రజల కోసం తన ప్రాణాలు కూడా ఆర్పిస్తానన్నారు. రాజు సరిగా లేకపోతే రాజ్యం నాశన మౌతుందని మనం మేల్కోకపోతే మన హక్కులను పరిర క్షించుకోకపోతే, జనసేన పార్టీకి మీరు అండగా నిలబడకపోతే మీ జీవితాలు మారవన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తానన్నారు. ఉత్తరాంధ్రలో ఉపాధి లేక యువత గంజాయి సాగులో నలిగిపోతుందని విమర్శించారు. నాకు అధికారంకన్నా మీ జీవితాలు బాగుండాలనే కోరుకుంటు న్నానన్నారు. ప్రజాస్వామ్యదేశంలో అందరూ సమాన మేనని తప్పుచేసినవాళ్ల నాయకులైనా సరే నిలదీయా ల్సిందేనని పవన్ అన్నారు. ఇసారైనా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సిపి బుద్ధి చెప్పాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తాను చంద్రాబాబుతో మాట్లాడితే బేరాలు కుదిరిపోయాయని వైఎస్సార్సీ మంత్రులు చులకన రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి చిల్లర వైఎస్సార్సీ పార్టీని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టాలన్నారు. పంచాయతీల్లో నిధులను వైఎస్సార్సీ ప్రభుత్వం దారిమళ్లించడంతో అభివృద్ధి కుంటిపడిందని సర్పంచ్, ఎంపిటిసీలు వాపోతున్నారని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను ఇస్తామన్నారు. తాను దశాబ్ద కాలం పాటు ఒంటరిగా పోరాడాను. ఈసారి కూడా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సభలో పార్టీ పిఏసి సభ్యులు కె నాగబాబు, పార్టీ నేత నాదేండ్ల మనోహర్, హైపర్ ఆది తదితరలు పాల్గొన్నారు.

# పెట్టుబడుల వరద

>> పెట్టుబడి అవకాశాలు,రోడ్డు,జల,ఉపరితల రవాణా వ్యవస్థల గురించి వివరించాలన్నారు. మన రాష్ట్రం సాధిస్తున్న విజయాలు వివరించాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా.వైద్య రంగాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.గత మూడేన్నర ఏళ్ల కాలంలో రైతులకు వివిధ పథకాలు ద్వారా రూ.1.30లక్షల కోట్ల ఆర్ధిక ప్రయోజనం కల్పించామన్నారు. విద్యా,వైద్య,ఆరోగ్యం,వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు.రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు.పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.30వేల కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా అయిదు కోట్ల మందికి అందించామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.23వేల కోట్లుపైగా అందించినట్లు చెప్పారు. విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టు బాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవ్వరైనా రైతు ఆగ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తకు వ్వ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.సమగ్ర భూసర్వే విధానం అమలులో ఉందన్నారు.అన్ని రంగాల్లోను రాష్ట్రం అభ్యున్నతి దిశలో ఉందన్నారు.విశాఖ పట్టణంలో జీ20 సన్నాహక సదస్సు కోసం ఏర్పాట్లు తదితరంశాలపై సిఎం జగన్ మాట్లాడుతూ ఈ సదస్సుకు ప్రపంచ దేశాలనుంచి 250మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఒక్కొక్క జీ-20 సభ్యదేశం నుంచి ఆరుగురు చొప్పున హాజరవుతారని తెలిపారు.అంతరా ్జతీయ సంస్థల నుంచి నలుగురు చొప్పున హాజరవుతారన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మరో 100మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు.మార్చి 28-29 మధ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూపు సమావేశం జరుగుతుందన్నారు. సమావేశం కోసం విశాఖ నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రధాన జంక్షన్లు,సాగరతీరాలను సుందరీక రించాలన్నారు. వీటిని శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేయాలన్నారు.

అతిథ్యం, రవాణా ఏర్పాట్లులో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు వీలుగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశాలకు వచ్చే వారికి సౌలభ్యం కోసం మొబైల్ యాప్‌ను అందు బాటులో ఉంచాలన్నారు. ప్రతినిధులు పర్యాటకప్రదేశాలను సందర్శించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పర్యాటక ప్రదేశాల వద్ద ఆహ్లాదక పరిస్థితులుండాలన్నారు. ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదోర, బూడి ముత్యాలనాయుడు,మంత్రులు తానేటి వనిత,బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్నాథ్,ఆదిమూలపు సురేష్,పినిపే విశ్వరూప్,దాడిశెట్టి రామలింగేశ్వర రావు(రాజా),చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, విడదల రజనీ,సీఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి,డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీ, పరిశ్రమలశాఖా ఎస్‌సీఎస్ కరికాల వలవన్,ఆర్ధిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,పర్యాటక సాంస్కృతి శాఖ ఎస్‌సీఎస్ రజత్‌భార్గవ్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు,ఐఅండ్‌పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె,శ్యామలరావు,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గ్లోబల్ ఇన్వెస్టర్లు,జీ-20 దేశాల సదస్సులకు సంబంధించి వివిధ ఉత్పత్తులను పరిశీలిస్తున్న సిఎం జగన్

## కేంద్ర మాజీమంత్రి
# శరద్ యాదవ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర మాజీ మంత్రి ఆర్జేడి నేత శరద్‌యాదవ్ గురువారం కన్నుమూసారు. ఆయనకుమార్తె సుహాసిని యాదవ్ ఆయన మరణ వార్తను సోషల్‌వెబ్‌సైట్ ఫేస్‌బుక్‌లో ధృవీకరించారు. నా తండ్రి ఇకలేరు అని ఆమె ఫేస్‌బుక్‌లో పోస్టుపెట్టారు. ఏడుపర్యాయాలు లోక్‌సభకు ఎన్నికయిన శరద్‌యాదవ్ రాజ్యసభకు కూడా జెడియు నుంచి మూడుసార్లు ఎన్నికయ్యారు. జనతాదళ్ యునైటెడ్ పార్టీకి మొట్టమొదటి జాతీయ అధ్యక్షుడుగా పనిచేసారు.

2003లో ఆపార్టీ ఆవిర్భావం నుంచి 2016వరకూ పార్టీ అధ్యక్షుడుగానే కొనసాగారు. తదనంతరం రాజ్యసభనుంచి అనర్హత పొంది పార్టీ నాయకత్వం, ఇతర పార్టీపదవులనుంచి కూడా వైదొలగాల్సి వచ్చింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. సోషలిస్టు నాయకునిగా శరద్ యాదవ్‌కు పేరుంది. తాను ఇటీవలే స్థాపించిన లోక్‌తాంత్రిక్ జనతాదళ్(ఎల్జెడీ)ని రాష్ట్రీయ జనతాదళ్‌లో విలీనంచేసారు. 2018లో ఆయన జెడియుతో విభేధించి సొంతంగా ఎల్జేడీని స్థాపించారు. తర్వాత ఈపార్టీని కూడా లాలూ ప్రసాద్‌యాదవ్ తనయుడు అధినేతగా ఉన్న రాష్ట్రీయజనతాదళ్‌లో విలీనంచేసారు.

## విజయవాడ డివిజన్‌లో
# పలు రైళ్లు రద్దు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ డివిజన్‌లో గురువారం పలు రైళ్ళు రద్దయ్యాయి.దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు.ట్రాక్ నిర్వహణ పనులు కారణంగా రైళ్ళను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.13.14వ తేదిల్లో కొన్ని రైళ్ళను రద్దు చేసామని వారు తెలిపారు.విజయవాడ - బిట్రగుంటరైలు, కాకినాడ పోర్టు- విశాఖపట్టణం, విజయవాడ- గూడూరు నేడు రద్దయ్యాయి..13న బిట్రగుంట- చెన్నయి సెంట్రల్, చెన్నయి సెంట్రల్- బిట్రగుంట ,విజయవాడ- ఒంగోలు.విజయవాడ- భద్రచలం ప్యాసింజరు రద్దు అయ్యాయి.13,14న బిట్రగుంట- చెన్నయి,.13న గూడూరు -విజయవాడ,రైలు రద్దయ్యాయి.

### వారం - వర్జ్యం

**13-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
షష్ఠి మ.01-48; ఉత్తర మ.12-58
వర్జ్యం రా.09-44 ల 11-24
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:12/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 687592
2nd Prize Rs.7000/- 68487
3rd Prize Rs.3500/-
06197 07200 08085 17384 29259
30024 63111 72200 74305 84464
4th Prize Rs.200/-
1397 2505 2754 2765 3939 6039 6905
7151 7953 9080
5th Prize Rs.100/-
1732 1972 2570 4174 4529 4621 5208
6136 9112 9519
6th Prize Rs.50/-
0006 2304 3754 4398 5820 7672 8708
0219 2343 3788 4817 5907 7699 8780
0393 2531 3806 4860 5986 7788 9027
0509 2598 3816 4869 6012 7814 9060
0765 2608 3826 4987 6046 7902 9428
0875 2637 3857 5058 6161 7923 9775
0890 2733 3897 5140 6181 7977 9799
0952 2781 3951 5161 6220 8183 9875
1252 2921 4009 5216 7156 8215 9962
1313 2956 4049 5454 7232 8329 9966
1396 2973 4081 5468 7241 8334
1431 3204 4139 5626 7430 8385
2147 3223 4307 5659 7454 8525
2196 3511 4332 5679 7521 8532
2302 3732 4355 5704 7639 8664

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 584949
2nd Prize Rs.7000/- 26008
3rd Prize Rs.3500/-
08093 11113 21490 29507 36236
36929 48290 52658 61104 87523
4th Prize Rs.200/-
0806 2204 2393 2473 3080 3870 6487
7562 9176 9983
5th Prize Rs.100/-
0621 1378 1420 1821 4320 4862 7214
7859 8095 9022
6th Prize Rs.50/-
0118 1281 3006 4589 6476 7695 9115
0172 1321 3150 4642 6531 7813 9152
0190 1342 3156 4754 6674 7814 9225
0207 1526 3474 4807 6901 7821 9251
0208 1635 3524 4920 7078 7877 9314
0250 1839 3593 4932 7157 8010 9493
0395 2102 3604 4994 7186 8062 9555
0460 2236 3702 5001 7346 8133 9632
0697 2266 3836 5032 7388 8241 9636
0753 2316 3844 5035 7406 8301 9672
0765 2676 4011 5553 7508 8650
0780 2684 4019 5733 7535 8751
0834 2699 4059 5884 7563 8791
0966 2797 4330 6019 7566 8956
0978 2915 4449 6139 7618 9042

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:12/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 719428
2nd Prize Rs.7000/- 93908
3rd Prize Rs.3500/-
08837 14271 26113 31393 38801
44630 66327 69675 75651 90831
4th Prize Rs.200/-
1709 1981 2182 3191 5165 6204 6342
7237 7777 8957
5th Prize Rs.100/-
0468 1441 1733 4018 5408 5718 6956
8426 8893 9505
6th Prize Rs.50/-
0458 1817 2927 4724 6102 7873 9263
0649 1858 2973 4906 6186 7982 9341
0672 1965 3097 4913 6348 8174 9346
0722 1986 3241 5161 6391 8537 9369
0817 2118 3268 5175 6566 8639 9712
0938 2129 3451 5384 6756 8746 9755
0950 2269 3549 5388 6879 8763 9833
1059 2326 3557 5430 6987 8860 9853
1157 2368 3984 5733 7010 8898 9890
1163 2381 4126 5818 7013 8902 9950
1289 2504 4166 5843 7072 8945
1341 2555 4213 5870 7267 9062
1360 2598 4546 5873 7306 9081
1742 2626 4636 5892 7507 9095
1783 2884 4667 6097 7760 9129

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 823477
2nd Prize Rs.7000/- 09999
3rd Prize Rs.3500/-
12983 24372 36614 36812 54988
68697 73029 80989 82243 84099
4th Prize Rs.200/-
0551 0622 1978 4614 4841 5037 6623
7479 8650 9208
5th Prize Rs.100/-
1315 1393 1697 2133 2378 3001 3357
5753 6875 9629
6th Prize Rs.50/-
0111 1071 3146 4585 5939 7464 8565
0175 1129 3280 4738 6038 7621 8798
0370 1347 3333 4833 6059 7679 8833
0408 1381 3586 4912 6077 7694 9183
0415 1385 3590 5016 6304 7834 9277
0439 1523 3623 5132 6461 7837 9410
0483 1732 3686 5262 6565 7878 9719
0534 2065 3765 5376 6791 8078 9821
0667 2118 3821 5379 6897 8124 9878
0720 2396 3907 5402 6943 8196 9983
0747 2816 3909 5589 6948 8199
0786 2817 4162 5726 7050 8223
0852 2952 4245 5756 7210 8237
0921 2956 4369 5890 7290 8297
0976 3064 4465 5893 7395 8311

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:12/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 398936
2nd Prize Rs.7000/- 13843
3rd Prize Rs.3500/-
02220 30300 52463 70549 73521
84731 87018 88183 96372 96705
4th Prize Rs.200/-
3327 4231 4524 5105 5246 6445 6745
8791 9291 9680
5th Prize Rs.100/-
0693 0891 1574 2469 4543 5321 6399
7468 8020 8753
6th Prize Rs.50/-
0160 2065 3879 5547 6587 7402 9232
0334 2097 3881 5565 6718 7405 9453
0713 2291 4012 5599 6811 7498 9457
1190 2350 4155 5686 6844 7584 9550
1201 2489 4338 5956 6919 8254 9774
1410 2492 4594 5974 6929 8363 9775
1573 2545 4833 6130 6977 8603 9823
1652 2566 4875 6243 7027 8660 9878
1715 2842 4999 6247 7054 8825 9917
1740 3132 5012 6249 7154 8844 9948
1983 3369 5058 6297 7198 8853
1992 3620 5124 6402 7227 8863
2033 3685 5172 6427 7260 8886
2055 3703 5279 6466 7262 9023
2064 3789 5292 6478 7362 9224

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 275763
2nd Prize Rs.7000/- 03694
3rd Prize Rs.3500/-
10008 26277 37636 50784 64143
65277 79221 89451 91586 95897
4th Prize Rs.200/-
0382 0773 0968 1865 1899 2943 5941
5947 6424 8254
5th Prize Rs.100/-
0470 0990 1800 4539 6635 7281 8428
8522 8778 9830
6th Prize Rs.50/-
0241 1612 2964 4173 5512 7208 9286
0297 1652 3106 4180 5653 7228 9288
0437 2039 3148 4328 5895 7254 9357
0438 2046 3165 4344 5959 7480 9435
0461 2048 3300 4402 6258 7566 9487
0535 2140 3350 4591 6304 7641 9555
0689 2260 3356 4609 6314 8038 9766
0746 2559 3387 4620 6414 8196 9784
0814 2607 3563 4676 6439 8372 9833
0986 2707 3574 4856 6733 8535 9883
1153 2718 3668 4857 6781 8588
1239 2802 3675 5138 6807 8644
1253 2914 3721 5209 6834 8851
1488 2929 3723 5328 6860 8926
1558 2936 3790 5419 7016 9120

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:12/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 615917
2nd Prize Rs.7000/- 16041
3rd Prize Rs.3500/-
09472 10523 38971 42026 51735
59818 65380 81123 93790 93865
4th Prize Rs.200/-
1040 1897 1955 3126 3998 5059 6496
6972 7432 9231
5th Prize Rs.100/-
1318 1388 2327 3973 4119 4442 4674
4837 9421 9951
6th Prize Rs.50/-
0120 1405 2477 4380 5785 7635 8960
0203 1491 2508 4775 5829 7709 9062
0290 1505 2548 4856 5969 7796 9095
0359 1547 2569 4858 6032 7832 9215
0404 1577 2948 4900 6045 7891 9493
0510 1742 3047 5010 6135 7898 9522
0554 1852 3187 5118 6349 8045 9671
0807 1952 3414 5231 6663 8101 9710
0842 2006 3483 5258 6885 8267 9759
0955 2181 3713 5287 6921 8404 9775
1172 2204 4033 5361 6982 8617
1197 2216 4035 5475 7020 8626
1204 2220 4127 5575 7225 8767
1357 2318 4128 5751 7274 8804
1385 2416 4272 5772 7362 8949

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 193807
2nd Prize Rs.7000/- 40406
3rd Prize Rs.3500/-
05381 06263 12978 18267 18446
19722 29852 90750 93665 98858
4th Prize Rs.200/-
1009 1212 1308 1588 2801 3965 4149
4626 6574 8755
5th Prize Rs.100/-
2037 2211 3798 7109 7458 7656 8238
9112 9324 9854
6th Prize Rs.50/-
0131 1488 2864 4448 5553 7267 9197
0169 1501 2943 4453 5635 7304 9268
0212 1642 3068 4520 6098 7586 9285
0265 1728 3202 4621 6127 7734 9355
0294 1916 3254 4835 6258 7774 9357
0364 1918 3451 4899 6383 7879 9404
0523 1930 3556 4912 6445 8235 9405
0678 1937 3877 4925 6530 8254 9438
0893 1938 4114 4930 6565 8256 9641
0951 1993 4192 5002 6628 8406 9699
0964 1997 4204 5075 6734 8815
1002 2435 4305 5089 6781 8992
1253 2458 4318 5167 6960 9052
1280 2716 4326 5321 6965 9081
1383 2765 4405 5342 7243 9149

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:12/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 926262
2nd Prize Rs.7000/- 35457
3rd Prize Rs.3500/-
06753 21423 25573 44741 46319
61712 62704 69414 73757 92038
4th Prize Rs.200/-
1324 3046 3111 5089 5281 7247 7358
7402 8500 9986
5th Prize Rs.100/-
0895 3211 3259 3273 4116 4934 7177
8076 8581 8597
6th Prize Rs.50/-
0226 1993 3750 4961 5822 7151 9016
0461 2059 3811 4980 5931 7279 9107
0558 2273 3885 5049 5960 7334 9144
0596 2342 3897 5182 5990 7434 9172
0648 2563 3969 5252 6198 7473 9229
1032 2730 4075 5333 6235 7674 9432
1144 2756 4380 5413 6252 7702 9574
1415 2824 4422 5435 6325 7762 9597
1438 3074 4456 5507 6347 7975 9677
1628 3180 4585 5604 6395 7976 9933
1634 3290 4639 5625 6514 8097
1747 3368 4643 5667 6589 8332
1854 3478 4647 5738 6865 8629
1857 3619 4728 5754 6962 8768
1871 3635 4837 5820 7077 8940

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 373644
2nd Prize Rs.7000/- 62346
3rd Prize Rs.3500/-
18600 20186 22010 30764 33851
43263 67198 75517 84148 96582
4th Prize Rs.200/-
0770 0894 3139 3482 6914 7035 7134
7145 8211 9777
5th Prize Rs.100/-
1226 3291 4896 5065 6638 6692 6768
7009 9511 9955
6th Prize Rs.50/-
0254 1710 3049 4762 6274 7574 8620
0264 1851 3271 4867 6448 7576 8905
0467 1857 3289 4945 6492 7742 8913
0632 2102 3354 4973 6517 7827 9255
0744 2216 3541 5088 6523 7837 9430
0856 2243 3562 5355 6640 7864 9487
0880 2356 3632 5565 6797 7992 9661
0915 2405 3810 5687 6944 8061 9691
0951 2431 3855 5806 6950 8063 9724
1271 2457 4097 5822 6963 8145 9864
1356 2648 4208 5843 7048 8209
1379 2783 4513 5878 7333 8305
1600 2810 4522 5983 7349 8310
1601 3029 4629 6166 7352 8354
1660 3045 4761 6259 7433 8532

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:12/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 262718
2nd Prize Rs.7000/- 73104
3rd Prize Rs.3500/-
16432 16950 27535 38416 49217
51105 62422 73911 84396 95481
4th Prize Rs.200/-
1244 2170 2304 2962 4411 4750 5832
7150 9365 9861
5th Prize Rs.100/-
0038 0328 2275 2710 3059 3553 3675
8035 8695 9858
6th Prize Rs.50/-
0065 1722 2795 4489 5787 7198 8816
0203 1822 2908 4553 5808 7607 8883
0236 1904 2923 4643 5840 7608 9162
0245 1980 2925 4694 5926 7679 9245
0500 2018 3100 4799 6005 7729 9352
0569 2040 3201 4952 6050 7920 9516
0664 2056 3626 4958 6065 7944 9676
0736 2145 3882 5082 6183 8185 9685
0912 2152 3942 5178 6205 8186 9722
1068 2236 4020 5221 6365 8188 9923
1086 2297 4119 5432 6664 8408
1146 2332 4178 5496 6835 8444
1349 2347 4235 5502 6967 8768
1392 2378 4259 5641 7000 8783
1482 2383 4338 5682 7142 8796

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 315330
2nd Prize Rs.7000/- 61161
3rd Prize Rs.3500/-
15991 26934 37987 48267 48977
59496 61938 72924 83596 94323
4th Prize Rs.200/-
0003 0670 1259 2107 2674 2868 5095
7771 8233 9413
5th Prize Rs.100/-
1548 1875 2363 2898 4219 5306 5326
6079 9052 9729
6th Prize Rs.50/-
0006 1576 3030 5119 6780 7851 9358
0094 1641 3190 5361 6860 7942 9372
0196 1704 3227 5397 6868 8026 9395
0298 1773 3284 5653 6882 8069 9436
0680 1895 3366 5784 6910 8114 9482
0876 2143 3368 5854 7044 8154 9549
0888 2157 3856 6015 7054 8284 9563
1010 2266 3869 6111 7124 8341 9565
1182 2321 4061 6151 7356 8402 9706
1216 2371 4259 6210 7453 8403 9981
1338 2439 4353 6267 7494 8427
1404 2492 4363 6500 7575 8436
1517 2555 4976 6581 7669 8688
1535 2936 4997 6594 7835 9082
1574 2984 5100 6738 7843 9088

# తెలంగాణలో ఇక్కట్లు!

>>బాద్, మ మేడ్చల్ తదితర జిల్లాలకు పూర్తి స్థాయి కలెక్టర్లు కాకుండా ఇన్‌ఛార్జులే ఉన్నారు. ఈ విధంగా ఒకరికే పలు అదనపు బాధ్యతలు అప్పగించి పరిపాలనను సాగిస్తున్న తరుణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహారంలో కోర్టు తీర్పు, అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ విభాగం (డిఒపిటి) ఆ వెనువెంటనే రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వాన్ని గందరగోళంలో నెట్టేశాయి. మిగిలిన అధికారుల విషయంలోనూ ఇదే తరహా వైఖరిని అనుసరిచే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయింపులు జరిగినా కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) స్టేతో తెలంగాణలో కొనసాగుతున్న 8 మంది ఐఎఎస్‌లకూ ఇబ్బందులు తప్పకపోవచ్చని ఉన్నతాధికారవర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా వాణీప్రసాద్, ఎం ప్రశాంతి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, కాటా అమ్రపాలి తదితర ఐఎఎస్‌లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు జరిపినా క్యాట్ స్టేతో తెలంగాణలో కొనసాగుతున్నారు. ఇప్పుడు వీరందరి పరిస్థితి ఏమిటనేది అటు ఐఎఎస్ అధికారవర్గాల్లోనూ, మరోపక్క ప్రభుత్వంలోనూ సందిగ్ధత నెలకొంది.

# తిరుమలలో గదుల 'అద్దె' రగడ!

>> ధరలను పెంచడంపై గత కొద్దిరోజులుగా వస్తున ్న ఆరోపణలు,విమర్శలను టిటిడి అధికారులు తప్పుపడుతున్నారు. విఐపిలు బసచేసే గదుల్లో అద్దె వ్యత్యాసం లేకుండా చేసేందుకే అద్దె నిర్ణయించామనే వాదన టిటిడి అధికారులు వినిపిస్తున్నారు. ఆధునీకరించిన గదుల్లో విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చుగా రోజుకు 600 రూపాయలు వరకు వ్యయం అవుతుందని, సామాన్యభక్తులు కోసం ఉన్న 50,100 రూపాయలు గదుల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యుత్ ఛార్జీలు. ఇతర నిర్వహణ ఖర్చులు రోజుకు 250 రూపాయలు వ్యయం అవుతుందని టిటిడి అధికారుల సమాచారం. ఈ నేపథ్యంలోనే విఐపిలు బసచేసే విశ్రాంతి భవనాల గదుల అద్దెమాత్రమే పెంచడం జరిగిందని టిటిడి వెల్లడించింది.

**రూ.120కోట్లతో కాటేజీల అద్దెగదుల ఆధునీకరణ!:**

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు బసచేసే జిఎన్‌సి, ఏఎన్‌సి, ఎస్ఎన్‌సి, ఎస్ఎంసి, టిబిసి, రాంభగీచా,సప్తగిరి విశ్రాంతి భవనాల్లోని 5వేల వరకు గదులు అద్దె రోజుకు 50రూపాయలు, 100 రూపాయలు గదులను 120కోట్ల రూపాయలతో గీజర్లు, ఫర్నీచర్, ఫ్లోరింగ్ తదితర ఆధునీకరణ పనులు చేపట్టినా అద్దె పెరగలేదు. తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని అతిధి గృహాలు గదులు గాక విఐపిలకు కేటాయించే నారాయణగిరి 1,2,3,4 విశ్రాంతి గృహాలు, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్ విశ్రాంతి గృహాల్లో 170 గదులు ఆధునీకరించడంతోనే అద్దెలను 1,700 రూపాయలు, 2,200 రూపాయలకు పెంచారు. ఈ గదుల అద్దెతో బాటు కాషన్ డిపాజిట్ కూడా అంతే మొత్తంలో భక్తులు చెల్లించాల్సి రావడం భారంగానే భావిస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్య భక్తులకు నాలుగు వసతి సముదాయల్లో దాదాపు 7,400 లాకర్లులో దాదాపు 15వేల మంది వరకు భక్తులకు ఉచితంగా బస కల్పిస్తోంది. ఇంకా తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాద వితరణ. జలప్రసాదం, ఉచిత బస్సుల రవాణా, ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ పంపిణీ వంటి సదుపాయాలు భక్తులకు టిటిడి కల్పిస్తున్నా, గదుల అద్దెల పెంపుపై దుమారం రేపడాన్ని టిటిడి అధికారులు, ఉద్యోగులు, కొందరు భక్తులు కూడా తప్పుపడుతున్నారనేది టిటిడి ఉన్నతాధికారుల వాదన. మొత్తం మీద గతంలో ఎన్నడూలేని విధంగా గదులు ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతోనే అద్దె పెంపు జరిగిందనేది టిటిడి కొసమెరుపు సమాధానం.

**100 కోట్లతో పిఎసి 5 నిర్మాణం!:**

సాధారణంగానే తిరుమలగిరులు రోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడితో కిటకిటలాడుతుంటుంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు 30వేలమందివరకు వసతి కల్పించే అవకాశం ఉంది. ఈ సంఖ్య దాటితే గదుల కొరత ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సామాన్యభక్తుల సౌకర్యార్థం తిరుమలలో యాత్రికుల ఉచిత వసతి సముదాయాలు పిఏసి 1,2,3లో 15వేలమంది వరకు భక్తులు బసచేసినా ఉచితంగా గదులు, లాకర్లు, మరుగుదొడ్లు, స్నానపగదులు కల్పించారు. ఇదే తరహాలోనే త్వరలోనే మరింతమంది సామాన్య భక్తులకు ఉచిత వసతి కల్పించే యోచనతో టిటిడి 100 కోట్ల రూపాయలతో పిఏసి 5 నిర్మాణం చేపట్టడంపై దృషిపెట్టింది. ఇందుకోసం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి కార్యాచరణ చేపట్టింది.

# ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన సోమేశ్

>> యించగా, కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) తెలంగాణకు మార్చింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం 2017 తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను కొట్టేసి సోమేశ్‌కుమార్ ఎపిలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ తీర్పు వచ్చిన గంటల వ్యవధిలోనే కేంద్రసిబ్బంది,శిక్షణ వ్యవహారాల శాఖ (డిఒపిటి) ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమేశ్‌కుమార్ ఎపి ప్రభుత్వానికి రిపోర్టు చేసారు. తనకు అప్పగించే బాధ్యతల్లో కొనసాగాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు సోమేశ్‌కుమార్ స్థానంలో తెలంగాణా కొత్త సిఎస్‌గా శాంతి కుమారిని నియమించారు.సోమేష్‌కుమార్ విఆర్ఎస్ తీసుకుంటారని ప్రచారం జరిగింది.అయితే ఆయన ఇంకా తనకు ఆలోచనలేదని తెలిపారు.ప్రభుత్వం తనకు ఏ పనిని అప్పగిస్తే అది చేస్తానని తెలిపారు.ప్రభుత్వ సర్వీసుల్లో బాధ్యతలను సరిగ్గా నిర్వహించడం ముఖ్యమన్నారు.తనకు సముచితమైన బాధ్యత ఎపి ప్రభుత్వం అప్పగిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

### వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృత్తి కళాకారులకు లాభదాయకం.

**వృషభం:** బ్యాంకు రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది.ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** దైవ చింతన అలవడుతుంది. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** చిరు వ్యాపారులకు సామాన్యం. పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది.

**వృశ్చికం:** నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ ఖర్చులు అధికం.


**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**మకరం:** స్త్రీలకు సామాన్యం. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి.

**కుంభం:** సాహిత్య సభలకు హాజరవుతారు. ఉద్యోగులకు పనిభారం అధికం.

**మీనం:** ప్రారంభించిన పనులు వాయిదా. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 67.01 కోట్లు
మరణాలు-67.21 లక్షలు


**దేశంలో**

తాజా కేసులు - 196
మరణాలు -0

**తెలంగాణలో**

తాజా కేసులు- 5
మృతులు -0

# సామాన్యభక్తులపై 'అద్దె'భారం లేదు!



## టిటిడిపై దుష్ప్రచారం నమ్మొద్దు: ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై అద్దె గదుల ధరలు పెంచామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, పూర్తి సమాచారం తెలుసుకోకుండా మాట్లాడటం బాధాకరమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అన్నారు. తిరుమలలో గదుల అద్దె పెంచారని విమర్శలు వస్తుండటం, రాజకీయంగా చర్చ జరుగుతున్న నేపధ్యంలో గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి , జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్‌తోకలసి మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తిరుమలలో 7,500 గదులు ఉన్నాయని, వీటిలో సామాన్యభక్తులు బసచేసే కాటేజీల గదుల అద్దె 50,100 రూపాయలు గత40 సంవత్సరాలుగా అలగే ఉందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 116 కోట్ల రూపాయలతో గదులు ఆధునీకరణ చేశామన్నారు. తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే 50 రూపాయలు గదిని ప్రైవేటు హోటళ్ళలో 2వేల రూపాయలకు కేటాయిస్తారన్నారు. ఒక్కో గదికి ఆధునీకరణకు 5లక్షలు రూపాయలు ఖర్చుచేశామన్నారు. పెరిగిన అద్దె ధరల వల్ల టిటిడికి ఆదాయం నామమాత్రమే. సామాన్యభక్తుల కోసం టిటిడి అందిస్తున్న సౌకర్యాలకు నెలకు 30కోట్లు రూపాయలు ఖర్చుచేస్తోందన్నారు. టిటిడిపై విమర్శలనూ ఆయన ఖండించారు. టిటిడిపై విమర్శలు చేసేవారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని, తిరుమలకు వచ్చి స్వయంగా పరిశీలించవచ్చున్నారు. సామాన్యభక్తుల గదుల అద్దె పెరగలేదని, విఐపిలు బసచేసే విశ్రాంతి భవనాల అద్దె మాత్రమే పెంచామన్నారు. పద్మావతి, ఎంబిసి ప్రాంతాల్లో సౌకర్యాలు ఎక్కువగా ఉన్న గదుల అద్దె ఎక్కువగా ఉంటుందన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ టిటిడి నిర్ణయాలపై విమర్శించడం సరైన విధానం కాదన్నారు. వైకుంఠ ఏకాదశి వైకుంఠద్వార దర్శనాలు పదిరోజులు చేసి వ్యాపార కేంద్రంగా మార్చారని విమర్శలు చేయడం సబబు కాదన్నారు. దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, టిటిడి మాజీ ఛైర్మన్ చర్చకు రావాలని ఇఒ ఆహ్వానించారు. మఠాధిపతులు, పీఠాధిపతులతో చర్చించి సాంప్రదాయం ప్రకారం తీసుకున్న నిర్ణయాలను తప్పు పడుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైష్ణవ సాంప్రదాయం కావున 32మంది పీఠాధిపతులు, అనేకమంది ఆచార్యులు చెప్పిన తరువాతే పదిరోజులు వైకుంఠద్వార దర్శనం అమలుచేస్తున్నామన్నారు. పదిరోజులు పాటు వైకుంఠ దర్శనాలు 6.9లక్షలమంది భక్తులకు కల్పించామన్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని ఆధునీకరించిన నారాయణగిరి, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి గదులను అక్కడి సౌకర్యాల గురించి వివరించారు. తిరుమల, తిరుపతిలో టిటిడి చేపట్టిన సౌకర్యాలు, చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు హరీంధ్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## 28న మినీబ్రహ్మోత్సవంపై సమీక్ష

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం సప్తగిరుల్లో 28వతేదీ సూర్య జయంతి సందర్భంగా రథసప్తమి పర్వదినం వేడుకలు నిర్వహణపై గురువారం సాయంత్రం అన్నమయ్య భవనంలో టిటిడిఇఒ ఎవి ధర్మారెడ్డి సమీక్షించారు. ఒకేరోజు సప్తవాహనాలపై ఏడు కొండలదేవుడు ఊరేగనుండటం, ఉదయం తొలి వాహనంగా సూర్యప్రభవాహనం, రాత్రి చివరగా చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ ఒకేరోజు వేడుకలకు అశేషసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు హరీంధ్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.



## ఇకనైనా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయండి

### అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** జిఒ నెం.1ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పునివ్వడం హర్షణీయం. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతపక్షనేతలపై కక్షసాధింపు కోసం ఇచ్చే ఇటువంటి జీవోలు న్యాయ స్థానాల్లో నిలబడవని సైకో సీఎం ఇప్పటికైన గుర్తించి తమ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాలన సాగించిన హిట్లర్, ముస్సోలిని నియంతలు కాలగర్భంలో కలసిపోయారన్నారు. అధికారమదంతో మితిమీరి ప్రవర్తిస్తున్న జగన్‌రెడ్డి కూడా చివరికి చరిత్రపుటల్లో మాయనిమచ్చగా మిగిలిపోక తప్పదు.ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఒంటెద్దుపోకడలతో వ్యవహరించి నియంతల ముగింపు ఎంత దారుణంగా ఉంటుందో చరిత్రపుటలను సైకో సిఎం ఒకసారి తిరగేసి చూసుకోవాలి, ఇకనైనా రాజారెడ్డి రాజ్యాంగాన్ని వదిలి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## ధర్మాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### టిప్పర్ ఢీకొని ముగ్గురు మృతి

**జమ్మలమడుగు, జనవరి 12, ప్రభాతవార్త:** జమ్మలమడుగు పట్టణం నుంచి ప్రొద్దుటూరు వెళ్లే దారిలో ధర్మాపురం గ్రామం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగు వైపు వస్తున్న 10 టైర్ల టిప్పర్ వాహనం అతి వేగంగా రోడ్డుపై నిలబడి ఉన్న ముగ్గురిపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు శరీర భాగాలుతునాతునకలై అతి దారుణంగా మృతి చెందారు. అనంతరం టిప్పర్ పల్టీలు కొట్టింది. ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్ ఉప్పలపాడు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌గా తెలిపారు. ఈ ప్రమాదాన్ని చూసి సమీపంలోని గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. విషయం తెలిసిన వెంటనే జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు సకాలంలో బిందుసేద్య పరికరాలు అందించాలి




సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి

### చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో సర్వే వేగవంతం చేయాలి!

### ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి

**కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త :** బిందుసేద్యం పరికరాలకు దరఖాస్తులు చేసుకున్న రైతులకు సకాలంలో పరికరాలు అందించాలని రాష్ట్ర మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం చిత్తూరు జిల్లా కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని పిడిలు, ఎపిడిలు, డిడిలు,ఎడిహెచ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు, తుంపర్ల సేద్యం రాయితీలకు దరఖాస్తు చేసుకున్న రైతుల భూముల ప్రాథమిక సర్వే, పరికరాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో బిందు సేద్యం పథకం అమలుకు ఎంఐ కంపెనీలు, మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది సర్వేలు చేయాలన్నారు. బిందుసేద్యం పరికరాల కోసం డిడిలు చెల్లించిన రైతులకు కంపెనీల ప్రతినిధులు జాప్యం చేయక సకాలంలో పరికరాలు అందించి అమర్చడం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మూడు జిల్లాల పరిధిలో అమలవుతున్న బిందు సేద్యం విస్తీర్ణం, పంటలసాగు, రైతులకు అందిస్తున్న రాయితీల గురించి అడిగి తెలుసుకున్నారు.

5 ఎకరాల లోపు ఉన్న సన్న,చిన్నకారు రైతులకు 90శాతం రాయితీతో రూ 2.18లక్షలకే బిందుసేద్యం పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. 5 ఎకరాల పైబడి కలిగిన రైతులకు 70శాతం రాయితీతో రూ 3.46 లక్షల రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే సన్న,చిన్నకారు రైతులకు స్ప్రింక్లర్లపై 55 శాతం, 5 ఎకరాలనుంచి పది ఎకరాలు కలిగిన రైతులకు 45శాతం రాయితీ అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి పిడి మధుసూధన్ రెడ్డి, హార్టీకల్చర్ ఎడి కోటేశ్వరరావు, ఎపిఎంఐపి ఎపిడి రమణారెడ్డి, హెచ్ఓ డింపుప్రియశ్రీ, హార్టీకల్చర్,ఎపిఎంఐపి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది



స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకయ్యనాయుడు

### దేశ సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**వెంకటాచలం ( నెల్లూరు), జనవరి 12, ప్రభాతవార్త:** దేశం భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, దేశ సమైక్యత, సౌభ్రాతత్వాన్ని కాపాడడంలో యువత భాగస్వాములు కావాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి పారాయణుడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మహనీయులు చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. నేటి తరం విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ జాగృతమైన లక్షణాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేవరకు నిరంతరం కృషి చేయాలని వివేకానంద పిలుపు నిచ్చారన్నారు.

ఆయన పిలుపును ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని స్వామి వివేకానంద సూక్తులు గుర్తుంచుకుని జీవితంలో ఆచరించాలన్నారు. నేటి యువత పాశ్చాత్య వ్యామోహం, సినిమా, టివి రంగంలో వస్తున్న మార్పుల పట్ల ఆకర్షితులు పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా భారతీయులం.. జన్మనిచ్చిన తల్లిని, జన్మభూమిని, మాతృబాషను, మాతృ దేశాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చదువు చెప్పిన గురువులను ఎప్పుడూ మరిచిపోరాదని, పెద్దలను సమాజంలో గౌరవించాలని, పశుపక్షాదులు సైతం భక్తితో నమస్కరించుకుని ప్రకృతిని ఆరాధించడం మరచిపోరాదన్నారు. భారతీయ సంస్కృతి, మన దేశ ఆధ్యాత్మిక సంపద గొప్పదనాన్ని, సనాతన ధర్మం గురించి చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని, వారి జీవితాన్ని పాఠంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు.

## పూజల పేరుతో 'ఆన్‌లైన్' మోసం

### శ్రీకాళహస్తిలో వెలుగు చూస్తున్న ఘటనలు



ఆలయ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తున్న నిజామాబాద్‌వాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆన్‌లైన్ పూజలు జరిపిస్తామనినమ్మించి భక్తుల నుంచి సొమ్ములు వసూలు చేసుకొని మోసగిస్తున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ కు చెందిన సతీష్‌రెడ్డి భక్తుల శివదీక్షితులు అనే పూజారిగా ప్రకటించుకున్న ఆయన చేతిలో మోసపోయిన సంఘటన గురువారం వెలుగు చూసింది.వారు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో శ్రీకాళహస్తి అర్బన్ ఎస్ఐ తిమ్మయ్యకు ఫిర్యాదు చేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ఆన్‌లైన్ పూజలు' జరిపిస్తామంటూ కొందరు తమ పేరుతో ఉన్న మెయిల్స్‌ను భక్తులకు అందజేస్తున్నారు.దానిని ఆధారంగాభక్తులు వారు సూచించిన పేరుకు సొమ్ములు ఆన్‌లైన్ ద్వారా పంపుతున్నారు.తీరాఇక్కడకు వస్తే ఈ మేయిల్ బోగస్, వ్యక్తులు మోసం అన్నట్లు మారింది.

**మోసపోయిన నిజామాబాద్ భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ, కాలసర్పదోష నివారణ పూజలు జరిపిస్తామని నిజామాబాదుకు చెందిన మన్నూరు సతీష్‌రెడ్డి అనే భక్తుని శ్రీకాళహస్తికి చెందిన శివదీక్షితులు అనే పూజారిగా నెట్‌లో పరిచయం చేసుకున్నారు.

ఇక్కడ పూజలు జరిపించుకొనుటకు అయ్యే ఖర్చు రూ.19వేలు పంపాలని ఆయన పేరుతో కాకుండా మోహన్ అనే పేరుకు ఫోన్‌పే చేయాలని సూచించారు. ఈ మేరకు నవీన్ ఫోన్ పే ద్వారా రూ.19వేలు సొమ్ములు చెల్లించారు. గురువారం ఇక్కడకు నిజామాబాద్ నుంచి పూజలు చేయించుకొనుటకు వచ్చారు. ఇక్కడకు వచ్చి శివదీక్షితులకు ఫోన్ చేస్తే ఆయన తాను ఇక్కడ లేదని మీరు గోపురం వద్ద ఉండండి నా శిష్యుడు వస్తాడంటూ సూచించారు. ఆయన ఇచ్చిన ఫోన్ నెంబర్‌తో ఫోన్ చేస్తే అదిగో ఇదిగో అంటూ చివరకు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు. తరువాత శివదీక్షితులకు ఫోన్ చేస్తే ఆయన కూడా తాను హెడ్ క్వార్టర్స్‌లో లేదని మరో సారి మీకు పూజలు చేయిస్తామంటూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు.

**ఛైర్మెన్ రంగ ప్రవేశం:**

ఈ వివాదాలు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దృష్టికి వచ్చింది. అయితే గోపురం వద్దకు బాధితులతో పాటు తన మనిషిని పంపి ఎవరు వస్తారో చూడాలని పంపారు. కానీ అక్కడకు రాకపోయే సరికి నిజామాబాద్ వాసుల నుంచి జరిగిన తతంగంను రాతపూర్వంగా తీసుకొని ఫోన్ నెంబర్లను నమోదు చేసుకున్నారు. బాధితులకు శ్రీకాళహస్తీశ్వరాలయం అనేది పెద్ద ఆర్గనైజేషన్ దీనికి ఈ మెయిల్ అధికారికంగా ఉంది. ఇక్కడ ఇఒ ఉంటారు. ఆయన పేరుతో డిడిలు పంపితే ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరిపించుకునే అవకాశం ఉంది. కానీ ఎందుకు ఇలా మోసపోతున్నారంటూ వారిని అవుట్ పోస్ట్‌లో ఉన్న ప్రోటోకాల్ పోలీసు నరేష్‌కు అప్పగించారు. ఆయన సమస్యను ఎస్ఐ తిమ్మయ్య వద్దకు పంపారు. బాధితులు జరిగినదంతా తమను మోసం చేసిన ఆయన ఫోన్ నెంబర్లు ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు కొల్లలు. ప్రతిరోజూ ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన బాధితులు బయటపడుతూనే ఉన్నారు. కానీ దేవస్థానం మాత్రం తమకు సంబంధం లేదని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం తప్ప పరిష్కారం కనుగొనటం లేదు.



వివేకానంద స్వామికి నివాళిని అర్పిస్తున్న సిఎం జగన్

## స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తన కార్యాలయం ప్రాంగణంలో ఏపీ సీఎం జగన్ వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.యువత శక్తివంతమైతే వ్యవస్థ అన్ని దిశలో దృడపడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్ధి, యువతకు ప్రభుత్వం అత్యంతర స్ఫూర్తిదాయకమై సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలను అందించే దిశలో విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. జిల్లాకు ఒక వైద్యకళాశాల ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి ఆధారిత విద్యను కళాశాల స్థాయిలో అందిస్తున్నామన్నారు. ఐటిఐ.పాలిటెక్నికల్ విద్యలో అత్యాధునీక కోర్సులు తీసుకుని వస్తున్నామన్నారు. వివేకానందుడు చెప్పినట్లు విద్యార్ధి,యువత బాధ్యతను గుర్తించాలన్నారు.ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సచివాలయం ఆవరణలో ఆప్కో స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాధ్

**సచివాలయం. జనవరి 12. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆప్కో స్టాల్‌ను రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, ఐ.టి మరియు చేనేత, జౌళి శాఖల మంత్రి గుడివాడ అమర్నాధ్ గురువారం ప్రారంభించారు. స్టాల్‌లో క్రయాల కోసం ఉంచిన ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం తదితర ఫ్యాన్సీ చీరలతో పాటు పెడన కలంకారీ, పొందూరు ఖద్దరు వస్త్రాలను మంత్రి సందర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌కు డిజైన్‌ను రూపొందించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ప్రతినిదులను అభినందిస్తూ వారిని దుశ్శాలువాలతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాధ్ మాటా్లడుతూ నూతన డిజైన్‌తో కూడిన చేనేత వస్త్రాలను ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సంక్రాతి కానుకగా ఈ స్టాల్‌ను సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా నున్న 90 అప్కో షోరూంల ద్వారా ఈ ఏడాది రూ.100 కోట్ల మేర వ్యాపారం చేయాలనే లక్ష్యంతో అప్కో సంస్థ పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేతన్న నేస్తం పథకం క్రింద ఇప్పటికే రూ.775 కోట్ల మేర ఆర్దిక సహాయాన్ని చేనేత కార్మికులను అందజేయడం జరిగిందన్నారు.

చేనేత కార్మికులకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరాలన్న లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం చేనేత కార్మికుల పింఛను అర్హత వయస్సును 60 నుండి 50 సంవత్సరాలకు తగ్గించడం జరిగిందన్నారు. దీంతో లక్ష మంది చేనేత కార్మికులకు ఫింఛనును జగనన్న ప్రభుత్వం అందజేయడం జరుగుచున్నదన్నారు. ఇందు కోసం ఇప్పటి వరకూ రూ.1150 కోట్లను ఫించను రూపంలో చేనేత కార్మికులకు అందజేయడం జరిగిందన్నారు. విశాఖపట్నంలో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ జి-20 సదస్సులో కూడా అప్కో ఉత్పత్తులను ప్రమోట్‌చేసేలా ఒకకార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ అండ్ టెక్సుటైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత, కమీషనర్ ఎం.ఎం.నాయక్, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తదితరు పాల్గొన్నారు.

## ధర్మానికి హాని జరిగితే బిజెపి సహించదు

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు హెచ్చరిక



కొంతమూరు గ్రామంలో ధ్వంసం చేసిన హిందూ దేవాలయ ప్రాంతాన్ని పరిలీస్తున్న వీర్రాజు

**రాజమహేంద్రవరం,జనవరి 12, ప్రభాతవార్త:** పాలకులు అన్నివర్గాలకు న్యాయం జరిగేలా పాలన సాగించాలని,ఒకవర్గం మెప్పుకోసం ఇతర వర్గాలను ఇబ్బంది పెట్టడం పాలకులకు సరికాదని, ధర్మానికి అన్యాయం జరిగితే భారతీయ జనతాపార్టీ చూస్తూ ఊరుకోదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు హెచ్చరించారు.తిరుమల శ్రీ వెంకటేశ్వరుని సన్నిదిలో అతిధిగృహాల అద్దె ధరల భారీ పెంపును నిరసిస్తూ రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద బిజెపి గురువారం నిర్వహించిన ధర్నాలో వీర్రాజు పాల్గొన్నారు. అనంతరం రాజమహేంద్రవరం రూరల్‌మండలం కొంతమూరు గ్రామంలో హిందూ దేవాలయాన్ని హిందూ వ్యతిరేకులు ధ్వంసం చేయడంతో ఆప్రాంతాన్ని సోము వీర్రాజు సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా ఉన్న ఆలయం నిర్మాణంలో ఉండగా ఆరు నెలల క్రితం ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు.అక్రమ రిజిస్ట్రేషన్లు, రెవెన్యూశాఖ అవకతవకలు వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోయాయన్నారు.ఒక వర్గానికి కొమ్ము కాసే విదంగా వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, ఆ ధైర్యంతోనే ఇటువంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయన్నారు.

## జంగారెడ్డిగూడెంలో స్టాంప్ వెండర్స్‌పై దాడులు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారి స్టాంపులను విక్రయిస్తున్న నలుగురు స్టాంప్ వెండర్లపై గురువారం ఏలూరు విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా పొందిన డాక్యుమెంట్ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఏలూరు విజిలెన్స్ ఎసిపి కరణకుమార్ ఆదేశాల మేరకు ఈదాడులు నిర్వహించామని సిఐ శివరామ కృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ విలేకర్లకు తెలిపారు. స్టాంపువెండర్లు ప్రసాద్, బాజీ, తులసి, రాధలపై కేసు నమోదు చేశామని, వారి వద్ద నుంచి విక్రయించకుండా మిగిలిన స్టాంపులను స్వాధీపర్చుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూకుమ్మడి తనిఖీల్లో భాగంగా ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. విజిలెన్స్‌బృందంలో ఎస్పై నాగరాజు, ఎఇ శ్రీధర్ పాల్గొన్నారు. విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయ పరిధిలో 200 మీటర్లు లోపు దూరంలో స్టాంపులు విక్రయించడం నేరమని, తాము దర్యాప్తు చేసిన అంశాలతో నివేదికను రాష్ట్ర అధికారులకు సమర్పిస్తామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ జగన్మో హన్‌రావు వద్ద నుంచి వారు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

వార్త


ప్రపంచంలో ప్రతి మనిషి ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.

-నథానియల్ హాథోర్న్

# కల్తీని కట్టడి చేస్తేనే ఆరోగ్యభారతం!

జనారోగ్యమే దేశ సౌభాగ్యం. ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా పాలకులు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతూనే ఉన్నారు.లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. నిత్యావసర వస్తువులను సరసమైన ధరల్లో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడు కుంటున్న కల్తీని నిరోధించలేకపోతున్నారు. రోజురోజుకు కల్తీ అదుపులేకుండా పెరిగిపోతున్నది. కల్తీకారణంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అనారోగ్యానికి గురై రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పో తున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనాల ప్రకారం కలుషిత ఆహారంతో యేటా నాలుగు లక్షల ఇరవైవేల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో ఒకరు అనారోగ్యం పాలవుతున్నారని వెల్లడించింది. సురక్షితం కాని ఆహారం వల్ల అనారోగ్యంపాలైనవారు వైద్యఖర్చుల రూపేణా యేటా పదకొండువేలకోట్ల డాలర్లు నష్టపోతు న్నారని అంచనా. కల్తీ భారతదేశంలో కూడా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించేఅంశం. అక్కడా ఇక్కడా అనికాదు.తాగే నీటినుంచి తినేపప్పులో,ఉప్పులో, నూనెల్లో, ఎరువుల్లో, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో అదీఇదీ అని లేకుండా మొత్తం కల్తీ మయమైపోతున్నది. రానురాను మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. అన్నింటి కంటే మించి చిన్నపిల్లలనుంచి వృద్ధుల వరకు వయసుతో నిమిత్తం లేకుండా తాగే పాలల్లో కల్తీ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. తెలుగురాష్ట్రాల్లో కల్తీ ప్రమాదకరస్థాయి లో విస్తరిస్తున్నట్లు సమాచారం. తాజాగా తెలంగాణాలో భువనగిరి జిల్లాలో పాలల్లో కల్తీ చేస్తున్న ఒక వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కల్తీ పాలను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధ వారం అధికారులు బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై వెళ్తున్న పాల వాహనాన్ని తనిఖీ చేశారు. పాలల్లో ప్రమా దకరమైన రసాయనికాలు కలుపుతున్నట్లు తెలుసుకొని అదుపులోకి తీసుకొని విచారించగా కొండమడుగు గ్రామం లోని పాలకేంద్రాల్లో హానికర రసాయనికాలు ఉపయోగిస్తు న్నట్లు వెలుగుచూసింది. దీంతో అధికారులు హుటాహుటి న అక్కడికి చేరుకొని పాలసేకరణ చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో రైతుల నుంచిపాలను సేకరించి వాటికి రసా యనికాలు కలిపిరోజూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని మిఠాయి దుకాణాలకు క్యాన్‌లలో గత ఇరవైఏళ్లుగా సర ఫరా చేస్తున్నాడు. అయితే పాలువిరిగిపోకుండా శవాలను భద్రతపరచడానికి ఉపయోగించే ఫార్మల్‌హైడ్ సుక్రోజ్ అమోనియా సల్ఫేడ్ రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఆ రసాయనాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతనిని పోలీసులకు అప్పగించారు. ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు, చివరిసారి కూడా కాకపోవచ్చు. కల్తీచేసి పట్టుబడి జైలుకు వెళ్లివచ్చినవారు కూడా తిరిగి అదేవ్యాపారంలో కొనసాగు తున్నారు.ప్రజలప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించడానికి నిర్మాణాత్మక చర్యలుచేపట్టి కల్తీ పునరా వృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదా అంటే అదేమీ లేదు. నగరాల్లో సైతం పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నది. ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఆర్థికపరంగా నష్టపోతేపోయారు. ఆరోగ్యాన్ని కోల్పోతున్నా రు. కేన్సర్,క్షయ లాంటిరోగాలకు కూడా గురై కోలుకో లేక ఏళ్లతరబడి మంచానికి అంకితమై అసువులు బాస్తు న్నారు. నిరుపేదల దగ్గర నుండి కోటీశ్వరుల వరకు వాడే టీ పొడిలో కూడా భారీగానే కల్తీ జరుగుతున్నట్లు ఆరోప ణలు వస్తున్నాయి.దేశవ్యాప్తంగా యేటా టీపొడి దాదాపు నలభై కోట్ల కిలోలవరకు వాడుతున్నట్లు అంచనా.తెలుగు రాష్ట్రాల్లో మూడుకోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికార వర్గాలను బట్టి తెలుస్తున్నది. జీడిమామిడికాయల పైపొర తోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడి మామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతంలో ఈ కల్తీ కార్యక్రమం కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా ఇనుపరజన్‌ను కలుపుతున్నారు. ఇందువల్ల తూకం కూడా బాగాపెరిగే అవకాశం ఉంది. ఇక అసోం తదితర ప్రాంతాల నుండి వచ్చే టీపొడిలో క్యాషూ హస్క్‌ను కలుపుతున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో కొత్త పొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు. ఈ విషయాలు ఏమీ కొత్తవి కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసిన దాడుల్లో బయటపడు తూనే ఉన్నాయి. గిరిజన ప్రాంతాలు, కుగ్రామాల్లో అమ్ము తున్న టీ పొడి గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన అవ సరం లేదు. ఇలాంటి టీపొడి వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుది దశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లే చెబు తున్నారు. అలాగే ప్రజలు నిత్యంవాడే కారం, పసుపు, నూనెల్లో కూడా కల్తీ అదుపు లేకుండాపోతున్నది. కారం పొడిలో రంపపుపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు. ప్రభుత్వ వసతిగృహాలకు సరఫరా చేస్తున్న సరుకులను ఒకసారి తనిఖీచేస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మందుల్లో కల్తీ అదుపు లేకుండా పోతున్నది. కల్తీని అరికట్టకుండా ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే లక్ష్యం ఎన్నటికీ నెరవేరే అవకాశంలేదు. పాలకులు ఈవిషయంలో ఇప్పటికైనా దృష్టిపెట్టి మనిషి మనుగడకే సవాల్‌గా మారుతున్న ఈ కల్తీని అరికట్టాల్సిన అవసరంఉంది. ఈ బాధ్యతను ప్రభు త్వంపైనే వదిలివేయకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజా స్వామ్యవాదులు, ప్రజలు కలిసికట్టుగా నడుం బిగించాలి.

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్‌స్పియర్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమ్మీద బతకడం నేర్చుకోలేదు.



బెట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు

### ఉక్రోష వీరులతో ఉపద్రవం

**కొంతమంది** నాయకులు ఉక్రోష వీరులు గెలిస్తే అహంకారం, ఓడిపోతే ఉక్రోషం. ఓడిపోయినప్పుడు తమలోతాము ఉడు క్కుంటే ఎవరికీ నష్టం లేదు. అలాకాకుండా గుండెలు బాదు కుంటూ వీలైనంత నష్టాన్ని అందరికీ కలిగించాలనుకుంటేనే ప్రమాదం.అలాంటి ధోరణిని ఎక్కడున్నా ఛీకొట్టి తప్పుపట్టా ల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యానికి, ప్రజాభిప్రాయానికి విలువనివ్వని ధోరణి సమాజానికి చేటు. బ్రెజిల్‌లో నిన్నటి దాకా అధ్యక్ష పీఠంపై ఉన్న మితవాది బొల్సనారో అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయాడు. కొత్త అధ్యక్షుడిగా లులాని ప్రజలు తమ తీర్పుద్వారా పట్టంకట్టారు. ఓటమి రూఢీ అయిన క్షణమే బొల్సనారో ఎన్నికల ప్రక్రియనే తప్పుపట్టాడు.అందరూ కలిసి కుట్ర చేసి తప్పుడు ఫలితాల్ని తెప్పించారంటూ ఆ ఫలితాల్ని ఫేక్‌గా ప్రచారంచేశాడు. తన మద్దతుదారుల్ని రెచ్చగొట్టి తాను అమెరికా యాత్ర చేపట్టాడు. ఆ మహానుభావుడి అనుచరగణం అక్కడి పార్లమెంట్‌ని, సుప్రీంకోర్టుని చుట్టుముట్టి విధ్వంసం సృష్టించింది.అయినా వారినివారించిన పాపానపోలేదు. పెద్దమనిషి ఓడిపోగానే చేసిన నిర్వాకమిది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### శబ్దకాలుష్యం

**శబ్దకాలుష్యం** వలనచెవిలోని కర్ణభేరికూడా నిత్యం తట్టుకో లేకపోతుంది.ప్రకటనలు, ప్రసంగాలు,ఊరేగింపులు, ఉత్స వాలు, మైకులు, డీజే శబ్దాల వలన ప్రజల వినికిడి సమ స్యలుఎదుర్కొంటున్నారు.విద్యార్థులు,నిరుద్యోగులు, పోటీ పరీక్షల కోసం,వార్షిక పరీక్షల కోసం సిద్ధం అవుతున్నారు. గ్రామాలలో పట్టణాలలో అధికారులు అధిక శబ్దం చేసే వారికి నోటీసులుజారీ చేయాలి. ప్రజలను శబ్దకాలుష్యం నుండి రక్షించాలి. దీనివలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### సెల్‌ఫోన్ మోజులో యువత

**నేటి యువత** సెల్‌ఫోన్ మోజులో ఎక్కువగా పడిపోతున్నారు. ఇంటర్ విద్యను అభ్యసించే వారు తమకు తప్పకుండా సెల్ ఫోన్ కావాలని తల్లిదండ్రులపై భారం పెడుతున్నారు. మధ్య తరగతి కుటుంబాలకు ఇది శక్తికి మించిన భారం అవుతుంది. సెల్‌ఫోన్‌లపై యువత ఎక్కువగా ఆధారపడకూడదు. ఒకవేళ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే ఒక గంటపాటు కంప్యూటర్ నుంచి తీసుకున్న చాలా బాగుగా ఉంటుంది. సెల్‌ఫోన్‌ను కాలేజీల్లో అనుమతించరాదు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### గోవధను నిషేధించాలి

**తూర్పుగోదావరి** జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందలకొద్ది గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం,శ్రీకాకుళం,నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి,చోటులేకపోయినా కుక్కేసి అమానవీ యంగా సామర్ల కోట, పిఠాపురం ప్రాంతాలలో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగా వధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నా రు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు అలవాలమైన పిఠా పురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం పట్ల స్థానికులకు తీవ్రఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు.నిత్యం గోవధ చేస్తూ పశు వ్యర్థాలను రోడ్లపైనే పడేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రాథమిక తరగతులకు వర్ణమాల

ప్రభుత్వం ప్రాథమిక తరగతులకు తెలుగు పాఠ్యాంశంగా వర్ణ మాల గుణింతాలు కనీసం ఐదో తరగతి వరకు ముద్రించాలి. అలాగే తెలుగు హిందీ పాఠ్యాంశంగా ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి దాకా వర్ణమాల గుణింతాలు పాఠ్యాంశంగా పెట్ట డంమంచిది.ఎందుకంటే ఒకటి, రెండు తరగతుల్లో విద్యార్థులు పూర్తిగావర్ణమాల గుణింతాలు నేర్చుకున్నా మరిచిపోయే అవకా శంఉంటుంది.కావునప్రభుత్వం ఐదోతరగతిదాకా పాఠ్యాంశంగా తెలుగు హిందీ సబ్జెక్టులకు వర్ణమాల గుణింతాలు ముద్రించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభు త్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం ఆప్రతిపాదితసాగునీటి ప్రాజెక్టులకు నిధులుఇవ్వడం లేదు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండా ఉదాసీనంగా ఉండటం పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్మార్ట్‌ఫోన్లు జన జీవనానికి వరమా! శాపమా?

**సెల్‌ఫోన్ల ద్వారా విస్తరిస్తున్న చెడును కృత్రిమ మేధస్సు ద్వారా కట్టడి చేసే బాధ్యతను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిందే. ఈ క్రమంలో దేశ మొబైల్‌ఫోన్ల ప్రపంచంలోకి 5జి ఐదోతరం అట్ట హాసంగా అడుగిడుతున్న వేళ ఊహకందని వేగంతో సోషల్ లైఫ్‌లో అది సృష్టించబోయే విధ్వంసంతోపాటు అతిభయంకర మైన రేడియేషన్‌తో వివిధ జీవరాశుల మనుగడయే ప్రశ్నార్థకంగా మారు తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నవేళ స్మార్ట్‌ఫోన్ల ఆకర్షణతో కొట్టుకుపోతున్న పౌర సవజాన్ని ప్రభుత్వాలెలా కాపాడతాయో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.**

నీలం సంపత్

అప్పుడెప్పుడో కూడు, గూడు, గుడ్డ మానవ మనుగడకు అత్యవసరాలైన వస్తువులుగా అర్థశాస్త్రవేత్తలిచ్చిన నిర్వ చనాన్ని తిరగరాస్తూ సదరు వస్తువులకు స్మార్ట్‌ఫోన్లని జతచేయ డమే కాకుండా వాటిని మానవజాతి చరిత్రను మార్చే అల్లావుద్దీన్ అద్భుతదీపంగా అభివర్ణించకతప్పదు. రమారమి 140 కోట్ల ఈ దేశ జనాభాలో మూడు పూటలా కాదు కనీసం రెండు పూటలా కూడా కనీస పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందలేకపో తున్న వారి శాతం 12.4 శాతం. ఇకపోతే ఈ దేశ ప్రజల్లో 95 శాతంమంది ప్రజలు మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. అందు లో 75 శాతం మంది స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తుండడం గమ నార్హం. కేవలం ఐదు శాతం మంది ప్రజలకు మాత్రమే మొబైల్ ఫోన్లు అందుబాటులోలేవు. అంటే ఆకలి తీర్చుకునే శక్తి లేనివారి లో సైతం 7.4 శాతం మంది మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నిన్నటి తరం పిల్లలు చాక్‌లెట్ కావాలని మారం చేసేవారు. కానీ ఈ తరం పిల్లలు ట్యాబ్ లేదా మొబైల్ కావాలని డిమాండ్ చేయడాన్నిబట్టి సెల్‌ఫోన్ల వాడకం ఏ స్థాయికి ఎదిగిందో సులభంగానే అర్థంచేసుకోవచ్చు. క్యాష్ లావా దేవీలను క్రమక్రమంగా మరుగునపరుస్తూ మొబైల్ బ్యాంకింగ్‌కు ఊపిరులూదుతూ ఫోన్‌పే, గూగుల్‌పే, పేటియమ్ లాంటి అన్ని ఈ పేమెంట్స్‌కి యూ.పి.ఐ సౌకర్యంతో అనుసంధానకర్తగా మారు తున్న మొబైల్ ఫోన్లు లేని ఆర్థిక వ్యవస్థకు మనుగడే లేదని చెప్పక తప్పదు. ఇన్ఫర్మేషన్ ఎక్చేంజ్‌లో తనకు తానే సాటిగా ఊహించని వేగంతో, ఎక్యూరేసీతో సమాచారాన్ని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓ వ్యక్తినుంచి మరోవ్యక్తికి చేరవేస్తున్న వైనం నిస్సందేహంగా అభినందనీయమే. మరోవైపు ఉదయం నిద్ర లేపే అలారంతోపాటు బ్రేక్‌ఫాస్ట్‌ని అందించే స్విగ్గీ, జొమాటో లతోపాటు ఇంటిల్లిపాదికి అవసరమైన రేషన్‌ను, సేవలనూ సమ కూర్చే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మింత్ర, రెడ్‌బస్, ఐ.ఆర్.సి.టి.సి, టిఫోలియో, ఆర్.టి.ఏ.యమ్, వ్యాలెట్ లాంటి అనేక ప్రభుత్వ ప్రైవేట్ యాప్‌ల సేవలు సెల్‌ఫోన్ల ద్వారానే లభ్యమవుతుండడం గమనార్హం. ఇకపోతే స్మార్ట్‌ఫోన్లకు ఆరోప్రాణంగా భావించే ఇంటర్ నెట్ సదుపాయాన్ని కలిగించడం కోసం దేశవ్యాప్తంగా ఇబ్బడి ముబ్బడిగా నిర్మిస్తున్న సెల్‌టవర్లు వెదజల్లుతున్న రేడియేషన్ ఆ పరిసర ప్రాంతాలలో తిరుగాడే మనుషులకే కాదు అన్ని జీవరాశు లకు అంచనాలకు మించిన హానిని కలిగిస్తోంది. పది నెలల పిల్లల నుండి పండుముదుసలి వరకు సెల్‌ఫోన్ లేని జీవితం జీవితమే కాదనే విధంగా వ్యవహరించడానికి కారణం కారుచౌకగా ఇంటర్ నెట్ సదుపాయం లభించడంతోపాటు కలల ప్రపంచంలోకి వారిని తీసుకెళ్లే శక్తిని కలిగి ఉండడమే. అమ్మమ్మలూ, నానమ్మలు చంద మామ రావే, జాబిల్లిరావేకి చెల్లుచీటి చెప్పి సెల్‌ఫోన్లలో పాటలు పెట్టి చిన్న పిల్లలకు ఉగ్గూ, పాలు అందిస్తుండడం ఆధునిక నాగరికతలో భాగమైంది. టీనేజ్ పిల్లలూ, యువతా వీడియోగేమ్ లు, పబ్జీగేమ్‌లూ, ఆన్‌లైన్ రమ్మీలు, ఇతర గేమ్‌లతోపాటు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్,వాట్సాప్, స్నాప్ షాట్, టెలి గ్రామ్,ట్విట్టర్, మెసెంజర్, క్యాప్ కాట్ వీడియో,ఎడిటర్,బిజినెస్, స్పాటిఫై లాంటి సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల్లో మూవీస్, మెసేజ్, మస్తీలూ, ఛాటింగ్‌లతో హ్యాంగ్ ఔట్ మత్తులో అల్లాడుతున్నారు. సీనియర్ సిటిజన్లుగా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాల హారంలో దారంగా మారాల్సిన పెద్దవాళ్లు సైతం అందరినీ గాలి కొదిలి సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది.మరోవైపు దేశాధినేత చొరవతో సెల్ఫీవిత్ స్టూడెంట్స్ తో ప్రారంభమైన సెల్ఫీల కార్యక్రమం పుణ్యమా అని సెల్‌ఫోన్ల వినియోగదారులనేకమంది వెర్రిగా సెల్ఫీలకు ఎగబడి ప్రమాదాలకు



గురై విలువైన ప్రాణాలను కోల్పోతున్నవైనం అత్యంత బాధాకరం. ఇన్‌స్టంట్‌లోన్ యాప్‌లూ సైబర్ నేరగాళ్ల దుశ్చర్యలతో ఫొటోల మార్ఫింగ్‌లూ,ఆన్‌లైన్ దోపిడీలతో మానసిక వేదనకు గురవుతున్న సెల్ వినియోగదారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ పేపర్, ఈ మార్కెటింగ్, ఈ కామర్స్ లాంటి ఇంటర్నెట్ ఆధారిత మొబైల్ యాప్‌లే నేటి ప్రపంచ గమనాన్ని శాసిస్తున్న వైనం లోక విదితమే. సోషల్ నెట్‌వర్కింగ్‌ల పుణ్యమా అని పట్టుమని పది మంది స్నేహితులను కలిగివుండే అవకాశమే లేని యువత సైతం వివిధ సోషల్ మీడియాల ద్వారా వేలాదిమందితో స్నేహాన్ని కొన సాగిస్తూ తద్వారా తమ వ్యక్తిగత సమాచారాన్ని వారికి చేరవేస్తూ వారిచ్చే లైక్‌ల కోసం, షేర్‌ల కోసం వెంపర్లాడుతూ విలువైన సమయాన్ని వృథాచేసుకోవడమే కాకుండా కొంత మంది మోసగాళ్ల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. తిండి,నిద్ర, విశ్రాంతులకు దూరమై ఏ పనిపై మనస్సుని లగ్నం చేయలేక తీవ్రమైన మాన సిక ఒత్తిళ్లతో జీవనాన్ని కొనసాగిస్తున్నవైనం ఆందోళనకలిగిస్తోంది. ఇక ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ అన్నిస్థాయిల్లో పనిచేస్తు న్న ఉద్యోగులు పని వేళల్లో సైతం పనికి పాతరేసి సెల్‌ఫోన్లతో సమయాన్ని వెల్లిబుచ్చుతున్న వైనం బహిరంగ రహస్యమే. వీధుల వెంటా, వాహనాలను నడిపేటప్పుడు, చివరకు బాత్‌రూమ్‌లో సైతం,అప్పుడిప్పుడని కాదు ఎల్లవేళలా ఆడా,మగా తేడా లేకుండా మనుషులందరి శరీరంలో భాగంగా మారుతున్న మొబైల్ ఫోన్లు అత్యంత భయంకరమైన బాక్టీరియాను కలిగివుంటూ సృష్టిస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. మనుషులను యంత్రాలుగా మారుస్తూ, కుటుంబ సభ్యులు తలా ఒక సెల్‌ఫోన్‌తో ఒకే ఇంట్లో నివసిస్తున్నా వారి మధ్య ఆశించిన ప్రేమానురాగాలు లేకుండా ఎవరి ఫోన్‌తో వారు కాలం గడుపుతున్నారు. ఫలితంగా కుటుంబ కలహాలకు ఊపిరిపోస్తూ, నిద్రలేమితో ఫోన్ ఫోబియా చట్రంలో బిగించి రేడియేషన్‌తో కేన్సర్ లాంటి భయంకరమైన రోగాలతో వినియోగదారుల ఆరోగ్యాన్ని పాడుచేయడంతోపాటు వారి డి.యన్.ఏపై సైతం ప్రభావాన్ని చూపుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. కరోనా కాలంలో ఫిజికల్ డిస్టెన్స్ మెయింటెన్ చేయడం తప్పనిసరై విద్యాసంస్థలన్నీ మూసివేసిన సందర్భంలో సుదీర్ఘకాలంపాటు విద్యార్థులు తరగతుల్లో విద్యాబోధనకు దూర మైనప్పుడు ఆన్‌లైన్‌ద్వారా విద్యాబోధన కోసం సెల్‌ఫోన్లు లెర్నింగ్ యాప్‌లతో విద్యార్థుల విద్యావసరాలను తీర్చడానికి ఎంతగానో తోడ్పడిన వైనం బహిరంగ రహస్యమే.ఆన్‌లైన్ తరగతులు ప్రత్యక్ష విద్యాబోధనకు సరైన ప్రత్యామ్నాయం కాకపోయినప్పటికీ తప్పని సరి పరిస్థితుల్లోతాత్కాలిక వెసులుబాటు కోసం ఆమార్గమే శరణ్య మైంది. అనుకోని పరిస్థితుల్లో అనివార్యంగా ప్రారంభించిన ఈ చర్య అదనంగా లక్షలూ, కోట్లాది మంది విద్యార్థులకు సెల్‌ఫోన్‌ను పరిచయం చేయడం గమనార్హం. నిజానికి ఓ లక్ష్యంకోసం మొద లైన సెల్‌ఫోన్ల అలవాటు ఈ రోజు వారిని ఆ లక్ష్యానికి దూరం చేసి,అశ్లీల విడియోలు, ఆన్‌లైన్ గేమ్‌ల్లాంటి దురలవాటుకు బాని సలుగా మార్చిందని సగటు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నా రు. లింగ,వయోభేదం లేకుండా ఆధునిక మానవుల జీవనాన్ని అత్యధికంగా ప్రభావితం చేస్తున్న ఈ బహుళ ప్రయోజన దాయ కమైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌కు శాస్త్రసాంకేతిక విజ్ఞానపు ఫలాలను మానవాళికి అందిస్తూ వారికి ఓ అద్భుతమైన జీవితాన్ని కానుకగా ప్రసాదించే శక్తి ఉండడం గమనార్హం. దానితోపాటు మానవీయ విలువలను విధ్వంసం చేస్తూ ఈ సమాజాన్ని అమానవీయంగా మార్చి అర్థాంతరంగానే మానవ జీవితాన్ని అంతం చేసే దుష్టశక్తి కూడా ఉందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. అందుకే సెల్‌ఫోన్ల ద్వారా విస్తరిస్తున్న చెడును కృత్రిమ మేధస్సు ద్వారా కట్టడి చేసే బాధ్యతను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిందే. ఈ క్రమంలో దేశ మొబైల్‌ఫోన్ల ప్రపంచంలోకి 5జి ఐదోతరం అట్ట హాసంగా అడుగిడుతున్న వేళ ఊహకందని వేగంతో సోషల్ లైఫ్‌లో అది సృష్టించబోయే విధ్వంసంతోపాటు అతిభయంకర మైన రేడియేషన్‌తో వివిధ జీవరాశుల మనుగడయే ప్రశ్నార్థకంగా మారు తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నవేళ స్మార్ట్‌ఫోన్ల ఆకర్షణతో కొట్టుకుపోతున్న పౌర సవజాన్ని ప్రభుత్వాలెలా కాపాడతాయో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది. ●

# అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం


ఐ.పి.రావు

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొత్త ఒరవడులు, విపరీతమైన ధోరణులు పెచ్చుమీరుతున్నవేళ ప్రజా స్వామ్యవాదులు అంతా ఉలిక్కిపడుతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి, ఫలితాలు అనంతరం కొత్త పార్టీలు అధికారంలోకి వస్తున్న తరుణంలో, అప్పటివరకూ అధికారం చెలాయించిన పార్టీ నాయకులు కార్యకర్తలు విధ్వంసం సృష్టిస్తూ ఆయా దేశాల్లో అరాచకాలకు పునాదులు వేస్తూ, నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వాలను అస్థిరత చేయడానికి ప్రయత్నా లు చేయడంపట్ల మిగిలిన ప్రజాస్వామ్యదేశాలు అవాక్కవుతున్నా యి. రెండు సంవత్సరాల క్రితం ప్రజాస్వామ్యదేశంగా పేరుపొం దిన అమెరికాలో ట్రంప్ ఓడి, జోబైడెన్ అధికారం చేపట్టే సమ యంలో ట్రంప్ మద్దతు దారులు ఎంత అలజడి సృష్టించినారో మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. సాక్షాత్తు దేశ అధ్యక్షుడు భవనాన్ని కూడా తమ ఆధీనంలో తీసుకోవడానికి ఎన్నిరకాల దాడులు చేశారో ప్రపంచపౌరులు అందరికి తెలిసిందే. నేటికీ అమెరికాలో పలుప్రాంతాల్లో ఈ అసంతృప్తి జాడలు కనపడుతు న్నాయి.దీని వెనుక అప్పటివరకూ అధికారంలో ఉన్నప్రభుత్వాధి నేతలు, పార్టీలే అని చెప్పకనే తెలుస్తోంది. ఇక ప్రస్తుతం దక్షిణ అమెరికా ఖండంలోని 'బ్రెజిల్'లో అ పరిణామాలు చోటు చేసు కున్నాయి. ఇటీవల ఈ దేశంలో జరిగిన ఎన్నికల్లో నియంతగా పాలించిన బొల్సినారోను ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధిచెప్పి, లులాకు విజయం అందించిన విషయం తెలిసిందే. అయితే గతవారంలో అధికారం చేపట్టిన లులా ప్రభుత్వాన్ని అస్థిరపరచ డానికి, మొన్నటి వరకూ అధికారం చెలాయించిన బొల్సినారో మద్దతుదారులు అధ్యక్ష భవనం ఇతర ప్రాంతాల్లో హింసా పద్ధతులకు పాటుపడుతూ విధ్వంసం సృష్టిస్తూ,ఆ దేశవ్యాప్తంగా అలజడి సృష్టించడం పట్ల సర్వత్రాఉత్కంఠం నెలకొంది. ఇటు వంటి చవకబారు పనులకు ప్రజాస్వామ్యవాదులు అంతా చెక్ పెట్టాలి. ఇటువంటి విధ్వంసాలను, వీటిని వెనుక ఉండి నడి పించే శక్తులను, వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. ముఖ్యంగా



ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు, ప్రజలతీర్పు. వీటిని గౌరవించే వారే ప్రజాప్రతినిధులు, నాయకులు. అంతేగానీ ఓడినా గెలిచినా మేమే అధికారంలో ఉండాలనే నాయకులు సాక్షాత్తు నియంతల తో సమానం. ఇటువంటి నైజం కలవారిని శాశ్వతంగా అధికారా నికి దూరంగా ఉంచాలి.ప్రజలకు నిస్వార్థంగా, ఉపయోగకరంగా పనిచేసిన ప్రభుత్వాలను, పార్టీలను, నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ గెలిపిస్తారు అని చరిత్ర చెబుతోంది. ముఖ్యంగా మనదేశంలో సుమారు 30సంవత్సరాలు పశ్చిమబెంగాల్‌ను పాలించిన సిపియంపార్టీ, జ్యోతిబసును, అలాగే వరుసగా రెండు పర్యాయాలు కేరళలో సిపియం పార్టీవిజయన్ సారథ్యం, ఢిల్లీలో ఆప్ సర్కార్ కేజ్రీవాల్ నేతృత్వం మన చూస్తూనే ఉన్నాం. కావున ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక ఎన్నికలను, ఫలితాలను నేటికాలంలో అందరూ గౌరవించాలి. ప్రజాతీర్పు లకు శిరస్సువంచి ఆమోదించాలి. పరిణితి చెందిన ప్రజాస్వామ్య వాదులుగా పేరుగాంచాలి. వారు అధికారంలో ఉన్న కాలంలో చేసిన పొరపాట్లకు నెమరువేసుకుంటూ, తదుపరి ఎన్నికలలో సరిదిద్దుకునే విధంగా ముందుకు సాగాలి. ప్రజల అభిమానాన్ని చూరగొనాలి. అంతేకానీ ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసేందుకు ప్రయత్నించి, ప్రజలకు మరింత దూరం కాకూడదు. ఇకనైనా ఓటమిని హుందాగా తీసుకుని, చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించి భవిష్యత్తులో ప్రజాస్వామ్య పద్ధతిలో గద్దెఎక్కే ప్రయత్నాలు చేయడం శ్రేయస్కారం. లేనియెడల వారి భవిష్యత్తు రాజకీయ జీవితం మరింత దుర్భరం అవుతుంది అని గ్రహించాలి. ప్రజా తీర్పేనాయకులను,పార్టీల భవిష్యత్‌ను నిర్ణయించేది అనిఅందరూ గ్రహించాలి. గౌరవించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, సంపద అంటే ఆ దేశాల ప్రజల ఆస్తి అని గ్రహించాలి. అసంతృప్తితో ఆ ఆస్తులను ధ్వంసం చేయడం ఆ దేశాలను అన్ని రకాలుగా,అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టించడానికి కారణం అవుతుంది అని గ్రహించాలి. ఇకనైనా గద్దెదిగిన నాయకులు గుణపాఠాలు నేర్చు కుని, ఎన్నికల ఫలితాలను, కొత్త ప్రభుత్వాలను గౌరవించాలి. ప్రభుత్వాలు చేసేతప్పులను ప్రజాస్వామ్య పద్ధతిలోఎండగట్టాలి. అధికార పార్టీనేతలు చేస్తున్న తప్పులను,బలహీనతలను ప్రతి పక్షాలు తమకు బలంగామలుచుకుని,ప్రజామోదం ద్వారా తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేయడం మంచిది. ●

# జనాభా పెరుగుదల దేశాభివృద్ధికి ఆటంకం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

బీహార్ ప్రభుత్వం ఇటీవల కులాల వారీగా జనాభా సేకరణ ద్వారా వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధిని లెక్కించడాన్ని ఒక మహత్తర కార్యంగా చేపట్టినారు.ఎందుకంటే స్వాతంత్ర్యం అమృత మహోత్సవాల నాడు దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు? ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనరో? వృద్ధి ఫలాలు ఎవరు పొందలేకపోయారో ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాల వారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టితే దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు వీలవుతుంది. ప్రపంచ దేశాలలో మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటే సరిపోదు. జనాభారీత్యా కూడా మనం తొందరలో ప్రపంచంలోనే మొదటి స్థానంలోకి వెళ్లిపోతున్నాం. అందుకే మనం జనాభా రీత్యా అందరి ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. గత రెండు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం 85 కోట్ల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసిందని మరువరాదు. విభజించు పాలించు విధానంతో కులాల మధ్య చిచ్చుపెడుతూ మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తిచెప్పి ఏ కులం వారు ఏ మతం వారు వృత్తి ఉద్యోగ ఆదాయాలలో వెనుకబడిపోయారో లేదా ముందంజలో ఉన్నారో అనే దానిని తెలుసుకోవాలంటే కుల జన గణన సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. వెనుక బడిన కులాలతోపాటు అగ్రవర్ణాల వారికి కుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల వారికి అభివృద్ధి అందిరాదనేది తెలు సుకోవాలి. ఇప్పటికీ దేశంలో ఎన్నో సామాజిక వర్గాలకు కనీస సదుపాయాలు అందడం లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఇది తెలియాలంటే కులాల వారీగా లెక్కలు కావాలి. ముఖ్యంగా జనాభాలో 52 శాతం ఉన్న బిసిలు ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. 2011లో యూపిఏ ప్రభుత్వం కులాల జనాభా లెక్కల సేకరణను ఆక్షేపం లేకుండా సమ్మతించి శాస్త్రీయంగా చేపట్టగా 2016లో గ్రామీణ అభివృద్ధి పార్లమెంటరీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవని తేల్చింది. అయితే ఎన్డీయే ప్రభుత్వం ఈ జనాభా లెక్కలను బయటపెట్టకపోగా ఆ జనాభా లెక్కలు తప్పుడు తడకలని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. కొత్తగా జనాభా లెక్కల సేకరణ చేపట్టను లేదు. బ్రిటిష్ పాలనలో 1931లో జనాభా లెక్కల ప్రకారం 4417 కులాలను గుర్తించి లెక్కించినారు. మన సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం 6400



కులాలు, ఆరు మతాలు, 1618 భాషలు దేశంలో ఉన్నాయి. 2011లో సామాజిక ఆర్థిక కులాల లెక్కలలో 46 లక్షల కులాల పేర్లు ఉన్నాయి. ఒక్కో కులానికి ఎన్నో ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయో ఈ కులాల గణన ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలను ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు? దేశంలో అనేక గణాంకాల వివరణ ప్రకారం కుల సంఘాల ప్రకారం 80 శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతు న్నారు. దీనికి ప్రధాన కారణం పెరుగుతున్న జాతీయ ఆదాయాలు అందరికీ అందడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. మానవ అభివృద్ధి రీత్యా అత్యంత అల్పంగా ఉన్న దేశం మనది. స్థూల జాతీయో త్పత్తి రీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ మానవాభివృద్ధి రీత్యా 2021-22లో ఐక్యరాజ్య సమితివారు చేపట్టిన నివేదిక ప్రకారం 191 దేశాలలో మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా,వైద్యం, రీత్యా, ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్ రీత్యా భారత ప్రజలు 153దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపుగా మనదేశం ఎదుగుతున్నదంటే ఇలా పెరుగుతున్న ఆదాయాలు ఎవరి జేబుల్లోకిపోతున్నాయో పాలకులకు తెలియదా? లోప భూయిష్టమైన ఆర్థిక అభివృద్ధి ఫలితమిది. కావున కులాల జనాభా లెక్కల సేకరణతో వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలను ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు. 114సార్లు రాజ్యాంగ సభ సభ్యులు కూర్చుని భావి భారత దేశ సమాజం ఎలా ఉండాలి అని చర్చించి అతి పురాతన సంస్కృతి సంప్రదాయాలు కలిగిన మన సమాజం ఆధునిక సమాజంవైపు అడుగులు వేసేందుకు ప్రభుత్వం చేపట్టవలసిన విధానాలను సూచించింది. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అన్ని కులాల వారు అన్ని మతాలవారు అభివృద్ధి చెందాలని ఆశించారు. కులం అనేది సామాజిక వర్గం అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి. ఆర్టికల్ 15(4), 15(5), ప్రకారం సామా జికంగా విద్యాపరంగా వెనుకబడిన వారిని షెడ్యూల్ కులాల తెగల కన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయసహకా రాలు అందించి అభివృద్ధిపరచాలి. వెనుకబడిన కులాలను గుర్తిం చడం లెక్కించడం రాజ్యాంగ పరిధిలోనిదే.అందుకే కులాల సెన్సె స్ లేదా జనాభాలెక్కల ద్వారా వారి విద్యఉద్యోగ ఆదాయ రాజ కీయ తదితర అంశాలను పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి.●

# అభివృద్ధి పథంలో ఒకటో డివిజన్

**--సుందరీకరణ పార్కుల పట్ల కార్పొరేటర్ రంగారెడ్డికి కమీషనర్,మేయర్ల ప్రశంస**

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 12, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా మార్చుకోవడానికి నగరపాలక సంస్థ ప్రత్యేక కృషిచేస్తుందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు.స్థానిక ఆర్టీసీ కాలనీలోని 5వలైన్‌లో రూ.42లక్షలతో అభివృద్ధి చేసిన మున్సిపల్ కార్పొరేషన్ పార్కును



మేయర్,ఎమ్మెల్యే మహ్మద్‌ముస్తాఫా,కమీషనర్ కీర్తి చేకూరిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి ని కమీషనర్,శాసనసభ్యులు,మేయర్ తదితరులు డివిజన్‌లో జరుగుతున్న శరవేగ అభివృద్ధి పనుల పట్ల అభినందించారు.మేయర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,అందులో భాగంగా ఆర్టీసీ కాలనీలో సుమారు అర ఎకరంలో స్థానికులకు ఎంతగానో ఉపయోగపడేలా ఆహ్లాదం,ఆరోగ్యం అందించేలా పార్కు ను అభివృద్ధి చేశామన్నారు.ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కుల,మత,రాజకీయాలకు అతీతంగా నగరంలోని 57వార్డులను మోడల్ వార్డులుగా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా పార్కులు ఏర్పాటుచేస్తే సదరు ప్రాంతంలో ప్రజారోగ్య రక్షణకు చర్యలు తీసుకున్నట్లేనన్నారు.కమీషనర్ మాట్లాడుతూ నగరంలో కాలనీల్లో స్థానికంగా ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.ఆర్టీసీ కాలనీ పార్కులో రూ.42లక్షలతో గార్డెనింగ్,మొక్కలు,ప్రహరి,ఓపెన్ జిమ్,వాకింగ్‌ట్రాక్,పిల్లల ఆట వస్తువులు ఏర్పాటుచేశామన్నారు.తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించి,పార్క్ ప్రధాన ద్వారాన్ని ఓపెన్‌జిమ్ ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.అనంతరం మేయర్,ఎమ్మెల్యే,కమిషనర్లు షటిల్ ఆడి షటిల్ కోర్టును ప్రారంభించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా,స్థానిక కార్పొరేటర్ కె.రంగారెడ్డి,ఏడిహెచ్ రామారావు,ఈఈ కోటేశ్వరరావు,డిఈఈ కళ్యాణరావు,ఏఈ సేతుబాబు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత ప్రేరణ తరగతులు

**గుంటూరు విద్య, జనవరి 12, ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని జివిఆర్ కోచింగ్ సెంటర్‌లో ఈనెల 14వ తేది ఉదయం 9నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రముఖ సైకాలజిస్ట్,వేలాది జీవితాను ప్రభావితం చేస్తున్న డాక్టర్ ప్రత్యూష సుబ్బారావుచే ఉచిత ప్రేరణ తరగతులు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ వీరయ్య తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ ప్రేరణా తరగతులకు హాజరై ఈనెల 22వ తేదిన జరిగే పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో విజయం సాధించాలని వీరయ్య సూచించారు.

## తెలుగుపాటకు గోల్డేన్ గ్లోబ్ పురస్కారం రావడం తెలుగువారందరికీ గర్వకారణం

**గుంటూరు కల్చరల్, జనవరి 12, ప్రభాతవార్త :** ఆర్ ఆర్ ఆర్ సినిమాలోని నాటునాటు పాట ప్రతిష్టాత్మక గోల్డెన్ గ్లోబ్ పురస్కారం గెలుచుకోవడం తెలుగువారందరికీ గర్వకారణమని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు హర్షం ప్రకటించారు. కార్యక్రమంలో సినీరచయిత,



దర్శకుడు కనగాల జయకుమార్ మాట్లాడుతూ ప్రేక్షకుల మనసుల్ని దోచి ఆస్కార్ పురస్కారాలపై గురిపెట్టిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ సంచలనాల దిశగా పయనిస్తుందని,అందులో భాగమే ఈ గోల్డెన్‌గ్లోబ్ పురస్కారమన్నారు.గాయకుడు రత్నాజీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు,కొమరం భీమ్ బ్రిటిషు పాలకులపై కలసిచేసిన పోరాటమే ఇతివృత్తంగా నిర్మించిన ఈ ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని పాటకు ప్రతిష్టాత్మక పురస్కారం రావడం దేశభక్తులు,భారతీయులందరికీ గర్వకారణమన్నారు.కార్యక్రమంలో గాయనీ గాయకులు నాటు నాటు పాటను ఆలాపించారు.మొగిలి,భాగ్యలక్ష్మి,రాజశేఖర్,మల్లేశ్వరరావు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ద్విశత చండీహోమం,మహాపూర్ణాహుతి

**గుంటూరు కల్చరల్, జనవరి 12, ప్రభాతవార్త :** గత 17రోజులుగా భారతీ ధార్మిక



విజ్ఞాన పరిషత్ కన్వీనర్ శ్రీ బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న ద్విశత చండీహోమం, మహాపూర్ణాహుతి 51 విశేషహోమం ద్రవ్యలతో అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నంబూరి సాంబశివరావు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య,కార్యదర్శి ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు.దేవాలయ పాలకమండలి కార్యవర్గం ఊటుకూరి నాగేశ్వరరావు,శ్రీలంకా విజయ్‌బాబు,పుట్టగుంట ప్రభాకర్‌రావు,ఆవుల అచ్యుత రామయ్య,సూర్యదేవర వెంకటేశ్వరరావు,బండారు సాంబశివరావు,ప్రసాద్,సూరపనేని రామచంద్ర మూర్తి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సుసంపన్నమైన 176వ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 12, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతి సంఘం ఆధ్వర్యంలో జనవరి 8నుంచి 12వ తేది వరకు నిర్వహిస్తున్న 176వ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు గురువారంతో సుసంపన్నమైయ్యాయి.ఉదయం 9గంటల నుండి ప్రాంగణంలోని శ్రీ త్యాగరాజ స్వామి ఆలయంలో శ్రీ సీతారాములుకు,శ్రీ త్యాగరాజ కి విశేషాభిషేకార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక కళాకారులు,వాయిద్య కళాకారులు పంచరత్న సేవతో శ్రీ త్యాగరాజస్వామిని సేవించుకొని,స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు.సాయంత్రం 6గంటల నుండి హరికథా



భారతి,హరికథా చూడామణి,నేమాని నాగలక్ష్మి భాగవతారిణి,తాడేపల్లిగూడెం బృందం వారిచే శ్రీ త్యాగరాజ చరితం హరికథాగానం చేస్తూ శ్రీత్యాగరాజస్వామి జీవిత చరిత్రను శ్రావ్యంగా గానం చేస్తూ సంగీతాభిమానులను అలరించారు.





ఐగ్రో పాఠశాలలో వార్షికోత్సవ వేడుకల దృశ్యం

# నవరత్నాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పాటునిస్తాయి

**: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట,జనవరి12,ప్రభాతవార్త:** నవరత్నాలతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలో 32వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వార్డు వైసిపి నాయకులు, యువకులు, మహిళలు మంత్రి విడదల రజినికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ గత మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను మహిళలకు అందించి పథకాల గురించి వివరించారు. ఈ సందర్బంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక, రైతు భరోసా కేంద్రాలు, వసతిదీవెన, నాడూనేడు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాలు ప్రజలను ఆదుకుంటున్నాయన్నారు. సంక్షేమ పథకాల లబ్ది నేరుగా ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలలోకి జమ అవుతుందని ఇదంతా జగనన్న ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు. రోబోయే రోజులలో ప్రజలు జగనన్నకు అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



32వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# మామను హత్య చేసిన అల్లుడు

**తెనాలి, జనవరి 12, ప్రభాత వార్త :** మండల పరిధిలోని దుండిపాలెం గ్రామానికి చెందిన కంచుల బ్రహ్మారెడ్డి (45)ని అల్లుడు పిట్టు ప్రశాంత్‌రెడ్డి కోడి కత్తితో దాడి చేయడంపై చుండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్రహ్మారెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉంటాడు. ఆయనకి ఇద్దరు సంతానం కుమార్తె పదవ తరగతి చదువుతూ ఉండగా గ్రామంలో జులైగా తిరిగే ప్రశాంత్‌రెడ్డి ప్రేమ పేరుతో లోపర్చుకొని ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకొనగా గత నెల 31వ తేదిన ఆటోలో ఉన్న మామ బ్రహ్మారెడ్డిని అల్లుడు ప్రశాంత్‌రెడ్డి పదునైన కోడి కత్తితో విచక్షణారహితంగా పొడవడంతో తీవ్ర గాయాలై తెనాలి వైద్యశాలకు తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకి తరలించారు. గత పది రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి హాస్పటల్‌లో మృతి చెందాడు. గురువారం మృతదేహాన్ని తీసుకురావడంతో బ్రహ్మారెడ్డి బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.



మృతదేహాన్ని ప్రధాన రహదారిపై ఉంచి అల్లుడు ప్రశాంత్ రెడ్డి కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేయాలని ఇప్పటికే జైల్లో ఉన్న ప్రశాంత్‌రెడ్డిని గ్రామస్తులకు అప్పగించాలని అతన్ని రోడ్డుపై ఉరితీయాలని బ్రహ్మారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రశాంత్‌రెడ్డిపై ఆగ్రహించిన గ్రామస్తులు అతని ఇంటిని ముట్టడించి ఇంటిని కూల్చేందుకు గడ్డ పొలుగులతో ఇంటిపైకి దూసుకొచ్చిన గ్రామస్తులను ఎస్సై నవీన్‌కుమార్, సిఐ కళ్యాణ్‌రాజులు పోలీసులతో వారిని నిలువరింప చేశారు. సిఐ కళ్యాణ్‌రాజు గ్రామస్తులతో చర్చించినప్పటికి చర్చలు సఫలం కావపోటంతో రాత్రి 8గంటల వరకు ధర్నా కొనసాగుతూనే ఉంది. దీంతో ఈ మార్గంలో వెళ్ళే తెనాలి నుండి చుండూరు వెళ్ళే వాహనాలు చుండూరు నుండి తెనాలి వైపు వచ్చే వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఐగ్రో విద్యాసంస్థ

**: జేసి శ్యామ్‌ప్రసాద్**

**నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ఐగ్రో పాఠశాల నిర్వహించడం అభినందనీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. పాఠశాల ఆవరణలో 6వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. సంస్థ ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అతిథులుగా విచ్చేసిన జేసి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అత్యున్నత మౌలిక వసతులతో పాటు అదే స్థాయిలో పాఠ్యాంశాలు కూడా బోధించడం జరుగుతుందన్నారు. పాఠ్యాంశాలతో పాటు వివిధ రంగాలలో విద్యార్థులు రాణించేందుకు అవసరమైనటువంటి శిక్షణ కల్పించడం సంతోషమన్నారు. అటు చదువులోనూ ఇటు విద్యార్థుల క్రమశిక్షణలోనూ రాజీ పడకుండా పాఠశాల నిర్వహిస్తున్న ఛైర్మన్ పల్లబోతుల వెంకట్‌ను జేసి శ్యామ్‌ప్రసాద్ ఈ సందర్బంగా అభినందించారు. పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పాఠశాల పురోభివృద్ధికి సహకారం అందిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పాఠశాల నిర్వహణకు తగిన ప్రోత్సాహం అందిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలు భవిష్యత్తులోనూ ఉండాలని ఈ సందర్భంగా ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## అవగాహన...లో స్వామి వివేకానంద జయంతి

**గుంటూరు కల్చరల్, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద చెప్పిన అమృతవాక్యాలు యువతను ప్రేరేపించి ఆలోచింపచేస్తున్నాయని ఇవాళ దేశానికి కావలసింది వివేకానందలాంటి స్ఫూర్తి ప్రధాతలేనని అవగాహన సంస్థ నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో పాల్గొన్న విద్యావేత్తలు,మేధావులు అభిప్రాయపడ్డారు.తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రచయిత్రి ఏవికె సుజాత మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తి,దేశభక్తి,వైవిధ్యంలో ఏకత్వం,సమ్మిళితత్వం స్వచ్ఛత మొదలైన వివేకానంద ప్రభోదాల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవడానికి ఆయన పుట్టిన రోజున పూనుకుందామన్నారు.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి,గాయకులు టి.సాయిబాబు, ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు,చందు హనుమాయమ్మ, వెంకటేశ్వర్లు,కృష్ణారావు తదితరులు నివాళులర్పించారు.

## జీఓ నెంబర్ ఒకటిని రద్దుచేయాలి

**గుంటూరు విద్య, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిసే జీవో నెంబర్ ఒకటిని తక్షణం రద్దుచేయాలని పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది.సమావేశం అంబేద్కర్ అరండల్‌పేటలోని మినీహాల్లో జరిగింది.ముఖ్యఅతిథిగా సామాజిక న్యాయ కేంద్రం రాష్ట్ర కన్వీనర్ వైకే పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వైకే మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటిని రద్దుచేయాలని శుక్రవారం ఉదయం 11గంటలకు గుంటూరు జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీల నాయకులు పాల్గొన్నారు.తాటికొండ నరసింహారావు,నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు,కే రవిచంద్ర నిర్బంధన వ్యతిరేక వేదిక కో-కన్వీనర్,పివి రమణయ్య,బిసి ఉద్యోగుల రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గంట ప్రభుదాస్ దళితి ఉద్యమవేదిక రాష్ట్ర అధ్యక్షులు,బిసి మహాజనసభ రాష్ట్ర కన్వీనర్ ఉగ్గమ సాంబశివరావు,ప్రటిబండ్ల కోటేశ్వరరావు,ఏరువాక రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు,గని రాజు రాష్ట్ర అధ్యక్షులు పిడిఎస్‌యు,రజక మహిళా నాయకురాలు పెనుమాక రమాదేవి,భీమ్ భారత్ మహిళా నాయకురాలు,కమలకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ తెలుగుదేశం మైనారిటీసెల్‌అధికారప్రతినిధిగా అల్లావుద్దీన్

**పెదకాకాని, జనవరి12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంనికి చెందిన షేక్.అల్లావుద్దీన్‌కు పొన్నూరునియోజకవర్గం మాజీశాసనసభ్యులు ధూళిపాళ్ళ నంరేద్రకుమార్ ఆదేశాలు మేరకు గుంటూరుపార్లమెంట్ తెలుగుదేశంపార్టి మైనారిటీసెల్ అధికారప్రతినిధిగా షేక్.అల్లావుద్దీన్ నిమించిటం జరిగిందాని గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు తెనాలిశ్రావణ్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగాఅల్లావుద్దీన్ మాట్లాడుతూ మైనారిటిసెల్ అధికార ప్రతినిధిగా నియమించినందుకు నరేంద్రకుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేస్తున్నాను అని.రాబోవురోజుల్లో జరుగుఎన్నికలో మైనారిటీ సభ్యులనుచైతన్యపరిచి,ఉత్తేశపరిచి పొన్నూరులో నరేంద్రకుమార్ గులుపు కోసం.అంద్రప్రదేశ్‌లో నారాచంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయటం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## వివిఐటి విద్యార్థులు జాతిసమైక్యతా నడక

**పెదకాకాని, జనవరి, 12.ప్రభాతవార్త:** స్వామి వివేకనంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిఐటి కళాశాల విద్యార్థులు 12వజాతిసమైక్యత నడక దర్గా టు దుర్గా ను నిర్వహించారు,గుంటూరు నగరములోని హజరత్‌కాలేషా మస్తాన్ దర్గా వద్ద వివిఐటి ఛైర్మన్ విద్యాసాగర్ ఈసమైక్యతా నడకను ప్రారంభించారు.దర్గా నుండి జైన్‌టెంపుల్ డోలాస్‌నగర్ చర్చి మీదగా విజయవాడ దుర్గగుడి వరకు 33కి.మీమేర సాగిన ఈనడకలో కళాశాల చెందిన విద్యార్థులు 2వేలమంది పాల్గొన్నారు.మార్గమధ్యములోని దేవాలయాలు,చర్చిలలో విద్యార్థులు ప్రత్యేకపూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.కళాశాల ఛైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ గత12సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నదని అన్నారు.భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియపరచేలా విద్యార్థులకు ఈనడకతోడ్పడుతున్నదని అన్నారు.ఈకార్యక్రమములో విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.



## సరస్వతీ పౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపీణి

**పెదకాకాని, జనవరి.12, ప్రభాతవార్త:** సరస్వతీఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదకాకానిగ్రామపంచాయతీ పారిశూధ్య కార్మకులకు 60మందికి దుప్పట్లు మరియు ఆహర పంపీణి చేశారు, ఈసందర్భంగా సరస్వతీ ఫౌండేషన్ ఛైర్మన్ కె.సరస్వతీ మాట్లాడుతూ ఈట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవకార్యక్రమాలలో భాగంగా పంచాయతీ పారిశూధ్య కార్మికులకు



ఆహరా,దుప్పట్లు పంపిణి చేయాటంజరిగిందన్నారు,సరస్వతీఫౌండేషన్ స్థాపించి నేటికి 3సంవత్సరంలు అవుతుందని,ఇప్పటి వరకు ఎన్నోకార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు,బడుగు బలహీన వర్గాల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడుకంతేటి యలమందరావు మాట్లాడుతూ ఇటువంటి సరస్వతీపౌండేషన్ అధ్వర్యంలో ఫౌండర్ సరస్వతీ చేయడం అభినందనీయమన్నారు,ఇటువంటి కార్యక్రమాలు చేయిటంకు దాతలు సహకరించాలనికోరారు,కార్యక్రమంలో గుడిమెట్లుదీనమ్మ,జెట్టి విజయలక్ష్మి,మానస,గుంటూరు సరిత తదితరులు పాల్గోన్నారు.

## మహిళా అధ్యయన కేంద్రంలో జాతీయ సదస్సు

**- బ్రోచర్ ఆవిష్కరించిన వీసి రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి12, ప్రభాతవార్త:** వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ డా॥.కె.వి.శాంతిశ్రీ తెలిపారు. 'మహిళా సాధికారతకు హింస ఆటంకం' అనే అంశంపై యూజిసి ఆర్థిక సహకారంతో సదస్సు జరుగుతుందన్నారు. సదస్సు బ్రోచర్‌ను గురువారం వైస్- ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ విడుదల చేశారు. ఈసదస్సులో



జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

మహిళలపై జరుగుతున్న హింసలపై అవగాహన, హింసను అధిగమించేందుకు వ్యూహాలు వంటి అంశాలను సదస్సులో చర్చించనున్నట్లు శాంతిశ్రీ పేర్కొన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, ఈ సదస్సులో పరిశోధనా పత్రాలను సమర్పించాలని కోరారు. ఫిబ్రవరి 10వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. సదస్సులో విలువైన అంశాలపై చర్చలు జరగాలని అవి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని వీసి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, సోషల్‌సైన్స్ డీన్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డా॥నాగరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య రవిశేఖర్, కోఆర్డినేటర్‌లు ఉదయకుమార్, సంధ్యాకోల్, ఆచార్య వి.వెంకటేశ్వర్లు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- వైకాపా జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త:** కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి వైకాపాను మళ్ళీ అధికారంలోకి తేవాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి కృష్ణా గార్డెన్ హాల్‌లో గురువారం జరిగిన నియోజకవర్గ రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పొన్నూరు నియోజకవర్గాన్ని వైకాపా ఖాతాలో వేయడం అభినందనీయమన్నారు. ఈసారి భారీ మెజార్టీతో పొన్నూరులో వైకాపా గెలిచే విధంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని ప్రజాహిత కార్యక్రమాలను జగన్మోహనరెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించడం వల్లే 151సీట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పాలన చేసి జగన్మోహనరెడ్డి మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకొన్నారని, అదే రీతిలోమళ్ళీ 2024లో కూడా జగన్మోహనరెడ్డి అభిలషించిన విధంగా 175 నియోజకవర్గాల్లో వైకాపా అభ్యర్థులు గెలుపొందే విధంగా పార్టీ కార్యకర్తలను, నాయకులను చైతన్య పరుస్తున్నాట్లు చెప్పారు. పొన్నూరు నియోజకవర్గంలో ఏవైనా చిన్న చిన్న మనస్పర్థలు ఉన్నప్పటికీ వాటన్నింటిని పక్కన పెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని ప్రజలను చైతన్య పరచాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించే సత్తా ఒక్క జగన్మోహనరెడ్డి మాత్రమే ఉందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని, అందుకు తగ్గట్లుగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకుడు గౌతంరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడారు.




# ఆనందాలు పంచే పండుగ సంక్రాంతి

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికీ ఆనందాలను పంచే పండుగ సంక్రాంతి అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి భవనం మారుతీ శేషమాంబ అన్నారు. స్థానిక ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయంలో పొన్నూరు సెక్టార్‌లోని కార్యకర్తల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేషమాంబ మాట్లాడుతూ చిన్న, పేద తేడా లేకుండా సంక్రాంతి పండుగ అందరి మనస్సుల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు. ఐసిడియస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎస్.వెంకటరమణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమన్నారు. నెల రోజులపాటు ఇంటి ముంగిళ్ళలో రంగు రంగుల రంగవల్లికలు తీర్చిదిద్ది, గొబ్బెమ్మలు పెట్టి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం తెలుగు మహిళల సంస్కృతికి తార్కాణమన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెక్టార్‌లోని కార్యకర్తలు సాంప్రదాయమైన వంటలను తయారు చేసి పంచిపెట్టారు. చిన్నారులకు బోగిపళ్ళు పోసి ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ యు.పద్మజ, సెక్టార్ పరిధిలోని కార్యకర్తలు, తల్లులు, పిల్లలు హాజరయ్యారు.



# చోరీ కేసులో నిందితుల అరెస్టు

**తెనాలి, జనవరి 12, ప్రభాత వార్త :** స్థానిక నాజరుపేటలోని ఇటీవల జరిగిన దొంగతనం కేసులో నిందితులను ఒన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు విలేఖర్ల సమావేశంలో డిఎస్పీ డాక్టర్ స్రవంతిరాయ్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 2న నాజరుపేటకు చెందిన పి.రత్నకుమారి నర్సరావుపేటలోని తమ బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి మరుసటి రోజున ఇంటికి రాగా కిటికీ గ్రిల్స్ తొలగించి దొంగతనం జరిగినట్లు గుర్తించిన రత్నకుమారి ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. క్లూస్‌టీమ్, ఐటికోర్ విభాగం సహకారంతో కేసును కొద్ది రోజుల్లోనే చేదించారు. బాలాజీరావుపేటకు చెందిన చిలుమూరి నాగరాజు, పోతురాజు సాయికుమార్, పిల్లి సురేష్ ముద్దాయిలుగా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుల వద్ద నుండి రూ.5.92లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు, కెమెరా, చీరలు స్వాధీనం చేసుకోవడంతో వీరు చోరికి ఉపయోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బందిని ప్రత్యేకంగా డిఎస్పీ అభినందించారు.



# ఎల్లలు దాటిన అనుబంధం..

**కొల్లిపర,జనవరి 12 ప్రభాతవార్త:** ఆ వంశీయుల అనుబంధం ఎల్లలు దాటింది.ప్రతి సంవత్సరం అందరూ ఒక్కమారు సంక్రాంతి పండుగకు కలుసుకునే సాంప్రదాయంతో గ్రామీణ వాతావరణానికి శోభ చేకూరింది.మండల కేంద్రం కొల్లిపరకు చెందిన ఆరిమండ,బొంతు,గుదిబండి, భీమవరపు వంశీయులు గురువారం పరస్పరం కలుసుకున్నారు.దూర ప్రాంతాల లో ఎక్కడ ఉన్నా ఏటా కలుసుకునే సాంప్రదాయాన్ని ఆ వంశస్థులు పాటిస్తున్నారు.తమ ఆడపడుచులను కూడా పిలిచి పసుపు,కుంకుమలతో పాటు బట్టలు పెట్టి దీవించి పంపటం ఆనవాయితీగా వసుంది.అందులో భాగంగా ఆ వంశీయులు గురువారం ఏర్పాటు చేసిన సామూహిక విందు భోజనానికి 11 వేల మంది హాజరయ్యారు.దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు గ్రామంలోని అందరినీ కలిసి పరస్పర క్షేమ సమాచారం తెలుసుకున్నారు.గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.పెద్దలను గుర్తు చేసుకున్నారు.అనంతరం సామూహికంగా విందు బోజనం చేసారు.దీంతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.



# క్రీడలతో కూడిన విద్యతో సమాజంలో గుర్తింపు

తెనాలి రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి

**కొల్లిపర,జనవరి 12 ప్రభాతవార్త:**
క్రీడలతో కూడిన విద్యతో సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని తెనాలి రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలని.ఇందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు.విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు.కార్యక్రమంలో స్వర్ణోత్సవాల కమిటీ చైర్మన్‌లు డాక్టర్ కొండా సుధాకర్‌రెడ్డి,ఆళ్ళ శివశంకరరెడ్డి,బొంతు శ్రీనివాసరెడ్డి,వరల్డ్ లిఫ్టింగ్ చాంపియన్ జ్ఞానదివ్య,గ్రామ పెద్దలు ఆరిగ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# వివేకానంద స్ఫూర్తిని కొనసాగించాలి

**బాపట్లరూరల్,జనవరి12,ప్రభాతవార్త :**
భారతీయులందరూ ఐక్యత కల్గిన వారని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద స్ఫూర్తిని కొనసాగించాలని రాష్ట్ర బీసి సంఘం రాష్ట్ర అద్యక్షులు కేశన శంకరరావు తెలిపారు.స్థానిక విశ్వశాంతి హైస్కూల్‌లో వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శంకరరావు మాట్లాడుతూ యువత ఉత్సాహంగా బీసి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.యువత పాత్ర ప్రధానమైనద న్నారు.స్వామి వివేకానంద ఒక వ్యక్తిగా రెండు శతాబ్దాల అందరిని చైతన్య పరుస్తూ మరో కొన్ని వేల సంవత్సరాలు అదర్శంగా నిలవడానికి పాటించిన పద్దతులు నేటి యువత అవలంబించుకోవాలన్నారు.చిన్న తనంలోనే తండ్రిని కొల్పోయి ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ పస్తులు ఉంటూ అకలి తాపంతో రోడ్డున పడిపోయిన సందర్భాలు వివేకానందుని జీవితంలో ఉన్నాయన్నారు. అన్ని సమస్యలను ఏదుర్కొంటూ అంతర్జాతీయ స్థాయిలో అందరిని తన వైపు అకర్షించే స్థాయికి ఎదిగిన వ్యక్తి వివేకానందుడు అని అన్నారు.బాపట్ల నియోజకవర్గ జిల్లా స్థాయి కమిటీలు,గ్రామస్థాయిలో నియామకాలు జరగటం శుభపరినామమన్నారు.యువత ఉపాదిలేక అవస్థలు పడుతున్నారని వారందరికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానం కల్పించాలన్నారు.బీసి అభ్యర్థులను గెలిపించుకుంటే రాజ్యాధికారం సాధించుకోవచ్చునన్నారు.బిసి గతంలో వలే లేరని వారిలో సామాజిక చైతన్యం కల్గిందనే విషయాన్ని అన్ని పార్టీలు గుర్తించుకోవాలన్నారు.అనంతరం ఆయన బాపట్ల నియోజకవర్గ వరి 2ంగ్ ప్రసిడెంట్ ఆవులు మహేష్,నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఎన్ఎస్‌పి రాజులను నియమిస్తూ నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో బీసి నాయకులు మద్దిబోయిన తాతయ్య,రహీంరెడ్డి,బాపట్ల రవికుమార్,,పి.శ్రీమన్నారాయణ,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు,లక్ష్మీనారాయణ,రోజన్‌బాబు,సలగల చంటి,ఫణికుమార్,బాలమ్మ,చిలకా గోపి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల మండల రీసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా సురేష్

**బాపట్ల,జనవరి12,ప్రభాతవార్త :**
బాపట్ల మండల రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా తోట సురేష్ పదోన్నతి పొందారు.బాపట్ల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల సెలవుపై వెళ్ళిన సురేష్‌కు ఉన్నతాధికారులు మండల రీసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా బాద్యతలు అప్పగించారు.పదోన్నతి పొందిన సురేష్‌కు పలువురు అభినందనలుతెలియజేసారు.



# అమృత్ అవార్డుకు ఎంపికైన కూచిపూడి నాట్యాచారులు శ్రీమన్నారాయణ

26న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్న శ్రీమన్నారాయణ

**బాపట్ల,జనవరి12,ప్రభాతవార్త :**
బాప్ల పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి నాట్యాచారులు మహంకాళి శ్రీమన్నారాయణ దేశం గర్వించే స్థాయిలో అమృత్ అవార్డు కు ఎంపికైయ్యారు.అజాదికా అమృత్ మహోత్సవ్‌లో బాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమి దేశంలోని కూచిపూడి కళాకారులలో నాట్య వయోధికులైన శ్రీమహంకాళి శ్రీమన్నారాయణ నుఅమృత్ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ అవార్డును ఈ నెల 26వ తేదిన దేశ రాజధానిలో నిర్వహించనున్న రిపబ్లిక్ వేడుకల్లో రా ష్ట్ర పతి చేతుల మీదుగా అందించనున్నారు.అవార్డు గ్రహిత శ్రీమన్నారాయణ బాల్యం నుంచే నాట్యం పై మక్కువతో చింతా కృష్ణమూర్తి వేదాంతం పార్వతీశంతో పాటు తన తండ్రి వద్ద నాట్యంలో మహోన్నత శిక్షణ పొందారు,యక్షగానంలో చిన్నతనంలోనే ప్రహ్లాదునిగా అద్భుతమైన ప్రధర్శనలు ఇచ్చి మహనీయుల మన్నలను పొందారు.కృష్ణాజిల్లా కూచిపూడి కి చెందిన శ్రీమన్నారాయణ తన 18వ ఏట బాపట్లకు వచ్చి స్థిరపడ్డారు.అప్పటి నుంచి అంచెలంచలుగా ఎదిగి కూచిపూడిలో యక్షగాణ చక్రవర్తిగా ఖ్యాతి గడించారు.బాపట్ల నాట్యాచారుడిగా రాణించిన మహోన్నత గురువు మహంకాళి శ్రీమన్నారాయణ సుమారు 3 వేల మందికి పైగా నాట్య కళాకారులుగా తీర్చిదిద్దారు, ఆయన శిష్యురాలు హైదరాబాద్‌లో కూచిపూడి నాట్య అకాడమిని స్థాపించి గురువు అడుగు జాడల్లో నడుస్తూ ఎంతోమందిని నాట్య కళాకారులుగా తీర్చిదిద్దుతుందన్నారు.రాష్ట్ర పతి అవార్డు సాధించిన శ్రీమన్నారాయణను బాపట్ల ప్రముఖులు,ప్రముఖ నాట్యకళాకారులు ప్రత్యేకంగా అభినందించారు.



# వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు అందజేత

**అమృతలూరు, జనవరి 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్యాపర్రు గ్రామంలోని వృద్ధాశ్రమం నిర్వాహకులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను స్వర్గీయ ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా 100 సేవా కార్యక్రమాలలో భాగంగా మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో దాత సహకారంతో నిర్వాహకులకు అందజేశారు. గురువారం అమృతలూరు గ్రామానికి చెందిన పచ్చ ధనుంజయప్రసాద్ జ్ఞాపకార్థం సతీమణి పచ్చ కస్తూరి ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులను ఆశ్రమ నిర్వాహకులు వేములపల్లి జయశ్రీ, దాసరి రమేష్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి శ్రీధర్, నార్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటరెడ్డిపాలెంలో రోడ్డుపైకి చేరిన మురుగు

**తాడేపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :**
మంగళగిరి తాడేపల్లి పరిధిలోని కాజలో వెంకటరెడ్డిపాలెం అండర్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారి సర్వీసురోడ్డుపై మురుగునీరు చేరింది.విచ్చలవిడిగా ఆక్రమణలు పెరిగిపోవడం,కార్పొరేషన్ అధికారులు కన్నెత్తి చూడక పోవడం,డ్రైనేజీ సౌకర్యం కల్పించక పోవడం వెరసీ ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారికి శాపంగా మారింది.కాజలో ఆక్రమణదారులదే పైచేయిగా ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.ఆమ్రణదారుల కబ్జాలో ఉన్న స్థలాలను ఖాళీ చేయించే పరిస్థితిలేదని అధికారులు బాహటంగా చెబుతున్నారు.రాజకీయ నేతల అండతో బలమైన శక్తులుగా కబ్జాదారుల ఎ దిగి వారు శాసిస్తున్నారని ప్రజానీకం విమర్శిస్తున్నారు.మురుగునీరు చాలావరకు ఊరు మధ్యలో ఉన్న చెరువుకు చేరుతోంది.తాగునీరు కలుషితం అవుతుందని దోమలు పెరిగి రోగాలబారిన పడుతున్నామని పరిష్కారం చూపాలని పౌరులు చాలాకాలంగా కోరుతున్నా పట్టించుకున్న వారేలేరంటున్నారు.పదివేల జనాభా ఉండి పన్నుల రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా డ్రైనేజీ ఏర్పాటుకు



# కాజాలో ఆటల పోటీలు ప్రారంభం

**తాడేపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :** కాజా గ్రామంలో డివైఎఫ్ఐ మహిళా సంఘం ఐద్వాల సంయుక్తాధ్వర్యంలో కామ్రేడ్ సింహాద్రి బసవ పున్నయ్య అప్పికట్ల శ్రీనివాసరావు మాస్టర్ సంక్రాంతి ఆటల పోటీలు గురువారం ప్రారంభించారు.కామ్రేడ్ ఆర్తుల సూర్యనారాయణ క్రీడా ప్రాంగణంలో షటల్ పోటీలను డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్,హైస్కూల పిడి డి.భాస్కరరావులు ప్రారంభించారు.4రోజులపాటు ఈ ఆటల పోటీలు జరగనున్నాయని సంఘ నేతలు తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత పెడదోవల వైపు మరలకుండా ఉండేందుకు ఇటువంటి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు బొమ్ము త్రికేష్‌రెడ్డి,ఆర్థల సాంబశివరావు,ఆదిశేఖర్,బి.కోటేశ్వరి,అప్పికట్ల ప్రకాశరావు,కారుమూరు మాధవరెడ్డి,సింహాద్రి సుమ,ఆర్థల శ్యామల,జ్యోతి,అవుతు విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.కాగా బసవపున్నయ్య ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామం ఐదు సెంటర్లలో ప్రజలకు డెంగ్యూ,కరోనా రాకుండా హోమియో మందులు పంపిణీ చేశారు.

# ఆనందోత్సాహాల నడుమ ముగ్గుల పోటీలు

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త:** పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ప్రాంగణంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహి ంచారు. ఈముగ్గుల పోటీలలో పాల్గొనేందుకు మహిళలు పోటీ పడ్డారు. రంగు రంగుల రంగవల్లులను తీర్చిది ద్దారు. వాసవిక్లబ్ అధ క్షుడు ఎవిఎం రూపేష్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం అంటే మహిళలకు అత్యంత ఇష్టమని, వారిలో ఆనందాన్ని నింపేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. 40మంది మహిళలు పోటీలలో పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. వీరిలో ఎ.వాసంతి ప్రథమ బహుమతి సాధించి వెట్‌గ్రైండర్‌ను సొంతం చేసుకొన్నారు. సిహెచ్ ఉమాదేవి ద్వితీయబహుమతి సాధించి ఎలక్ట్రిక్ కుక్కను సాధించారు. మూడవ బహుమతి సాధించిన వై.మోహనలక్ష్మికి నాన్‌స్టిక్ పెనమ్ అందజేశారు. అదే విధంగా గాలిపటాల ఎగురవేసే పోటీలలో పట్టణానికి చెందిన యువకులు షేక్ యాసిన్, జెహెచ్ కార్తీక్, పి.అజయ్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకొన్నారు. కార్యక్రమంలో కొణిజేటి సుధీర్, పొట్టి వెంకటేశ్వరరావు, వెల్లంపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# చేబ్రోలు ఎస్సైగా ఆనంద్

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల ఎస్సైగా కట్టా ఆనంద్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన వై.సత్యనారాయణ బదిలీపై వెళ్ళడంతో ఇక్కడ ఖాళీ ఏర ్పడింది. ఆనంద్ గతంలో పల్నాడు జిల్లాలో నరసరావుపేట, దాచేపల్లి, నకిరికల్లు, సత్తెనపల్లి, క్రోసూరు, రెంటచింతల, అచ్చంపేట స్టేషన్‌లలో పని చేశారు. బదిలీపై ఇక్కడకు వచ్చారు. మండలంపై పూర్తి అవగాహన పెంచుకొని విధులు నిర్వహిస్తామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో పేకాట, కోడి పందాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేవారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు తగ్గట్లుగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అసాంఘి కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే నేరుగా తమకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



# వివేకానందుని బోధనలు స్ఫూర్తిదాయకం

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త:** వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా విశ్రాంత న్యాయమూర్తి జి.వెంకటకృష్ణయ్య అన్నారు. నిడుబ్రోలు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ వివేకానందుని జీవితాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహనీయుల జీవితాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయమనీ, ఆచరణ, అనుసరణీయ మన్నారు. లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం ఆ లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించవద్దని వివేకానందుడు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తే లక్ష్యాన్ని చేరుకోవడం శులభమవుతుందన్నారు. తొలుత రైలు పేటలోని స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గండు శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొనిగల అంకమ్మరావు, సీనియర్ న్యాయవాదులు పొందుగల జయరాజు, నక్కా కృష్ణ, బిజెపి నాయకులు బోగినేని వెంకటేశ్వరరావు, వడ్రాణం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు కాలెండర్ ఆవిష్కరణ

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త:** స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జిల్లా మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సి ఐటి యు) 2023క్యాలెండర్‌ను కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో గడపాలలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త నిర్ణయాలు తీసుకొని వాటిని పూర్తిస్తాయిలో అలయ్యే విధంగా చేసుకోవాలని కోరారు. కమిషనర్ కార్మికులందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి బి.ముత్యాలరావు, మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మా క్రికెట్ ఛాంపియన్స్ విజేత 'నిప్స్'

- విజ్ఞాన్ ఫార్మసీలో ముగిసిన జాతీయస్థాయి క్రికెట్ పోటీలు

**పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: ఫార్మా** క్రికెట్ ఛాంపియన్స్ టోర్నమెంట్-2023 జాతీయస్థాయి క్రికెట్ ట్రోఫీని నిప్స్ ఫార్మసీ కళాశాల జట్టు చేజిక్కించుకొంది. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో గురువారం డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఫార్మా క్రికెట్ చాంపియన్స్ టోర్నమెంట్-2023 జాతీయస్థాయి పోటీల క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడ తాయన్నారు. విద్యార్థులు తరచు క్రీడల్లో పాల్గొంటే ఎనలేని ప్రయోజనాలు సొంతమవుతాయన్నారు. విద్యార్థులు ఓటమిని విజయానికి తొలి మెట్టుగా మలచుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో పోటీ తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. బలమైన దేశం కావాలంటే అది ఒక క్రీడలతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం గెలుపొందిన జట్ల సభ్యులకు ట్రోఫీలను అందజేశారు. టోర్నీలో ఉత్తమంగా రాణించిన క్రీడాకారులను అభినందించారు. ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్కోరు వివరాలు:** టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల జట్టు నిర్ణీత 10ఓవర్లలో మూడు నష్టానికి 116పరుగులు చేసింది. లక్ష్య చేధనలో నిప్స్ ఫార్మసీ కళాశాల జట్టు 9.5ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టపోయి 117పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్‌లో నిప్స్ ఫార్మసీ కళావాల ఆటగాడు నవీన్ 57పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు.టోర్నీలో బెస్ట్ బ్యాట్స్‌మెన్: సందీప్(విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల), బెస్ట్ బౌలర్: ప్రశాంత్(విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల), బెస్ట్ ఆల్ రౌండర్: ప్రశాంత్(విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల) పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.



# స్వామి వివేకానందునికి నివాళి

**నరసరావుపేట టౌన్, జనవరి 12 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత చెక్‌పోస్ట్ వద్ద ఉన్న స్వామి వివేకానందుని విగ్రహానికి పట్టణ ప్రముఖులు డాక్టర్ తెలికేపల్లి లక్ష్మీనారాయణశాస్త్రీ, సింధూ రామకృష్ణ, భావన కళాశాల ప్రిన్సిపాల్ జి.రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వివేకానందుని జీవిత విశేషాలను ఆయన జీవిత విశేషాలను తెలుసుకోవాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎటువంటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని వివేకానందుడు నిరూపించారని తెలియజేశారు. భారతదేశ గొప్పతనాన్ని ఇతర దేశాలలో తెలియజెప్పి కీర్తి ప్రతిష్ఠలను ఆయన ఇనుమడింపజేశారన్నారు. క్రమశిక్షణ కలిగి ఉండి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవడం అంత కష్టం కాదని చాటి చెప్పడం జరిగిందన్నారు. విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ఈ సందర్భంగా వివేకానందునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు.



# అవినీతి పాలనకు ప్రజలు చెక్ పెట్టాలి

**నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** అవినీతి పాలనకు ప్రజలు చెక్ పెట్టాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని 27వ వార్డులో గురువారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా పాలనలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశంలో ఉంటున్నాయన్నారు. చివరకు చెత్తపై సైతం పన్నులు వేస్తున్నారని, ప్రజలను పీడిస్తున్నారన్నారు. నరసరావుపేటతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి తిరిగి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతులై ఓటుతో అధికారపార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల కోసమే తెలుగుదేశంపార్టీ ముందుకు వెళ్తుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్, వనమా పవన్, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వర్ కళాశాలలో నేషనల్ యూత్ డే, సంక్రాంతి సంబరాలు

**నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నేషనల్ యూత్ డే, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివేకానందుని గొప్పతనాన్ని వారు తెలియజేశారు. వివేకానందుని జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అదే విధంగా సంక్రాంతి సంబరాలకు సంబంధించి రంగోళి పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఛైర్మన్ షేక్.మీరావలి మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో జాతీయ యువజన దినోత్సవంతో పాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఆధ్యాత్మిక సామాజిక రంగాలలో ఉన్నతంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో వివేకానందునికి నివాళి

**నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని 160వ జయంతి వేడుకలు జరిగాయి. పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు, సైదారావు, కోటేశ్వరరావు, వల్లెపు కృపారావు, మేడికొండ కబిరెడ్డి, రవిశంకర్, కోటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత స్థాయిలో వివేకానందస్వామి నిలిపారని తెలియజేశారు. ఆయన ఉపన్యాసాలు, పర్యటనలు దేశ ఖ్యాతిని పెంచాయన్నారు. ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించి ఆయన సంకల్పదీక్షను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వివేకానందుని కీర్తిని బిజెపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామినేని హనుమంతరావు, అమ్మజిలానీ, చంద్రశేఖర్, భాస్కరరెడ్డి పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల ప్రదర్శన

**నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన పల్నాడులో 13వతేదీ నుండి జరగనున్న సంక్రాంతి సంబరాల వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ పిలుపునిచ్చారు. జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా పట్టణంలో నిర్వహిస్తున్న తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. మల్లమ్మసెంటర్ నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ జిల్లా స్టేడియం వరకు కొనసాగింది. వేడుకలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారికి ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. 13వతేదీన స్టేడియంలో జబర్దస్త్ టీమ్‌తో కార్యక్రమం ఉంటుందన్నారు. 14వతేదీన బోగి మంటలు, గంగిరెద్దులు, చెఱకుగడల ప్రదర్శన, బోగిపళ్లు, బొమ్మలకొలువులు, మహిళలకు ముగ్గులు, ప్రముఖ గాయనీ గాయకులచే సంగీత విభావరి, ఒరిస్సా వారిచే నృత్య ప్రదర్శన, ఈజిప్ట్ తరహా ప్రదర్శన ఉంటాయన్నారు. 16వతేదీన కామెడి ఆర్టిస్ట్ శివారెడ్డి ప్రదర్శన, సినీ గాయకుడు సింహాతో సంగీత విభావరి, ప్రభుత్వ స్టాల్స్ ప్రదర్శనలు ఉంటాయని కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు. ర్యాలీలో తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, డిఆర్‌డిఏ పి.డి.బాలునాయక్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



# జనసేన ఫ్లెక్సీలు తొలగించడం హేయమైన చర్య

**దాచేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని పెదగార్లపాడులో సంక్రాంతి పడుగ సంద్భంగా జనసేన పార్టీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొన్నారు. స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి పెదగార్లపాడు గ్రామంలో గురువారం పర్యటిస్తున్న నేపధ్యంలో జనసేన పార్టీ ఫ్లెక్సీలను తొలగించి వైపిపి ఫ్లక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనికులు జనసేన పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం హేయమైన చర్య అని, స్థానిక వైసిపి నేతలతో పాటు పోలీసులు దగ్గరుండి బ్యానర్లు తొలగించడం దారుణమన్నారు. చట్టం అందరికి ఒకటేనని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మందపాటి దుర్గారావు, తదితర జనసేన కార్యకర్తలు తదితరులున్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలి

**రొంపిచర్ల, జనవరి 12 ప్రభాతవార్త :** గ్రామాలలో నెలకొన్నటువంటి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మార్కెట్‌యార్డులో విద్యుత్‌శాఖ సిఎండి జనార్ధన్‌రెడ్డి, ఆశాఖ ఉన్నతాధికారులు జైభారత్‌రావు, డి.ఇ.లు, ఏ.ఇ.లు ప్రత్యేకంగా వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, విద్యుత్ తీగల సమస్యలు, నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు తదితర అంశాలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా కోటప్పకొండ తిరునాళ్లకు సంబంధించి నరసరావుపేట రూరల్, మున్సిపాల్టి పరిధిలోని కొన్ని లైన్లు కలపాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా విద్యుత్‌శాఖకు సంబంధించి గడపగడపకు కార్యక్రమంలో వచ్చేటటువంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. సదస్సులో 56 అర్జీలు వచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పేదలను వైకాపా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** పేదలను వైకాపా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలుగుదేశంపార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిస్మస్, సంక్రాంతి వంటి పండుగలు పేదలు చేసుకునే పరిస్థితి లేదన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక, రంజాన్‌తోఫా ఇచ్చేదని గుర్తు చేశారు. ఆ పథకాలను రద్దు చేసి ప్రభుత్వం పేదలకు అన్యాయం చేసిందన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వమని అడిగి పేదల గొంతు కోశారని తెలిపారు. బలహీనవర్గాల కార్పోరేషన్ నిధులు ఆపి వేశారన్నారు. గత టిడిపి హయాంలో లక్షల సంఖ్యలో పేదలకు ఇళ్ళు కట్టామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం జగనన్న కాలనీ పేరు పెట్టుకొని మాత్రమే పబ్బం గడుపుతుందన్నారు. పేదలను పట్టించుకోవడమే ప్రభుత్వం మాని వేసిందన్నారు. నెల నెల అధికారపార్టీ నాయకులు అవినీతి సొమ్ము ఎంత వచ్చిందోనని లెక్కలు వేసుకోవడమే సరిపోయిందన్నారు. రైతులు సైతం పొలాలను బీడుగా పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ ఒక్క రైతు సంతోషంగా లేరన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడంతో క్రాఫ్‌హాలిడే ప్రకటిస్తున్నారని ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు తెలిపారు. విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు దారునాయక్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.



# నడికూడిలో ఘనంగా స్వామి వివేకానంద 160 జయంతి

**దాచేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దాచేపల్లి శాఖ ఆధ్వర్యంలో నడికూడిలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు అత్యంత వైభకంగా గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి ఉత్సవంలో భాగంగా నడికూడి, నారాయణపురం మహిళామణులకు సాంప్రదాయ చుక్కల ముగ్గుల పోటీలునిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముగ్గుల పోటీలలో 50మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి గ్రైడర్ పి.విజయలక్ష్మి, రెండివ బహుమతి మిక్సీ వర్ర శిరీషా, మూడవ బహుమతి రైస్‌కుక్కర్ కె.విజయలక్ష్మి లకు ఆర్.ఎస్.ఎస్.నేతలు అందజేసారు. ముగ్గుల పోటీలలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి భగవద్గీతను బహుమతిగా అందజేసారు. అనంతరం నేతలు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ యువతకే కాకుండా ప్రపంచ యువతకు మార్గనిర్దేశంగా నిలిచారన్నారు. స్వామి వివేకానంద జయంతిని ప్రపంచ యువత దితోత్సవంగా ప్రపంచం మొత్తం జరుపుకోవడం భారతీయులుగా మనం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యాక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు సుధాకర్‌జి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలూరి శశికుమార్, శ్రీసిమెంట్స్ జియం.శ్యామ్‌సుందర్‌జి, దాచేపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఆరె.వెంకటేశ్వర్లు, నిర్వాహకులు మల్లెమారపు నాగేశ్వరావు, బొడ్డు పెద్ద నరసింహారావు, స్వర్ణ సుబ్బారావు తదితరులు పాల్గోన్నారు.



# తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజన రైతు కుటుంబసభ్యులు ఆందోళన

**కారంపూడి, జనవరి 12 ప్రభాతవార్తః** పూర్వం నుంచి సాగు చేసుకొని అనుభవిస్తున్న భూములను శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కొనుగోలు చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని మండలంలోని పేటసన్నిగండ్లతండా గిరిజన రైతు కుటుంబసభ్యులు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. తండాకు చెందిన రమావత్ హనుమానాయక్ 1969 నుంచి శ్రీసింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన భూములను సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. హనుమానాయక్‌కు తెలియకుండా తన అన్న దేవస్థాన భూమి నాలుగు ఎకరాలను ఫ్యాక్టరీ యాజమాన్యానికి అమ్మకాలు జరిపి అగ్రిమెంట్ రాసిచ్చాడు. విషయం తెలుసుకున్న హనుమానాయక్ భూమిలో సాగు చేసేందుకు వెళ్లాడు. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్యం కొనుగోలు చేశామని, భూమిలోకి రావొద్దని హెచ్చరించారు. గత్యంతరం లేని హనుమానాయక్ ఎస్టీ కమిషన్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. నెలరోజులపాటు విచారించిన అధికారులు తహసీల్దార్‌కు నివేదికను పంపి భూమి సాగుచేసుకునేలా చూడాలని ఆదేశించారు. సాగు చేసుకోవడానికి వెళ్లిన హనుమానాయక్‌పై ఫ్యాక్టరీ యాజమాన్యం అడ్డుకొని పొలంలో హద్దురాళ్లను ఏర్పాటు చేసుకున్నారు. తనకు న్యాయం చేయాలంటూ హనుమానాయక్ కుటుంబసభ్యులతో తహసీల్దార్ కార్యాలయం వద్ద పురుగుమందు డబ్బాలతో ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. రాజకీయ నాయకులు, అధికారులకు ఎవరికి ఇవ్వాల్సింది వారికి ఇస్తున్నామని, ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా మాట్లాడుతోందని తెలిపారు. వికలాంగుల పిల్లలతో అవస్థలు పడుతూ ఇబ్బంది పడుతున్నామని కుటుంబసభ్యులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.



**తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్**

దేవస్థాన భూములు అమ్మకాలు, కొనుగోలు చేయకూడదని తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ విలేకరులకు తెలిపారు. పేటసన్నిగండ్ల పరిధిలో దేవస్థాన భూమి 156 ఎకరాల వరకు సాగులో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హనుమానాయక్ సాగు చేసుకుంటున్న భూమిని అప్పగిస్తామని తెలిపారు. ఫ్యాక్టరీ యజమాన్యం కొనుగోలు చేస్తే విచారించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

**ఫ్యాక్టరీ ఎస్‌వో మూర్తి**

హనుమానాయక్ అన్న గత 12 యేళ్ల క్రితం దేవస్థాన భూమిని తమకు అమ్మారని, అందువల్లనే భూమిలో చుట్టూ హద్దురాళ్లు ఏర్పాటు చేశామని ఫ్యాక్టరీ ఎస్‌వో మూర్తి తెలిపారు.

# ముస్సాపురంలో రూ.7.32 కోట్లతో సంక్షేమాభివృద్ధి చేపట్టాం

**: ఎమ్మెల్యే శంకరరావు**

**పెదకూరపాడు, జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని ముస్సాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న మంచిని చూసి మనస్సుతో ప్రజలు ఆశీర్వదించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. ముస్సాపురం సచివాలయ పరిధిలో రూ.7.32 కోట్లతో సంక్షేమాభివృద్ధి చేపట్టామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తెలిపారు. స్థానిక మహిళలు హారతులతో ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. తండాలో గడపగడపకు వెళ్ళిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మూడున్నరేళ్ళలో ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్దిని వివరించి కరపత్రాలు అందజేశారు. సంక్షేమ పథకాలు, వాటి అమలు గురించి వివరించారు. మహిళలను, చిన్నారులను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్ళలో ముస్సాపురంలో రూ.7.32 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ఆర్థిక ప్రయోజనాల కోసం సిఎం జగన్ నవరత్నాలు ప్రకటించారన్నారు. సంక్షేమ పథకాలతో ఎంతో మంది పేదలు సంతోషంగా ఉన్నారన్నారు. అందుకు తనకు గడపగడపలో లభిస్తున్న ఆత్మీయ స్వాగతమే నిదర్శనమన్నారు. సంక్షమ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో సంతోషపు వెలుగులు నింపేందుకు పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఆశీర్వదించాలని కోరారు.



# సమాజంలో ప్రతి వ్యక్తికి ఆశ కాదు ఆశయం గొప్పదిగా ఉండాలి

**అమరావతి, జనవరి 12 ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి వ్యక్తికి ఆశ కాదు ఆశయం గొప్పదిగా ఉండాలని భారతదేశము యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుని జనచైతన్య సమితి నిర్వాహకులు వేలితోటి అనీల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని జనచైతన్యసమితి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో జనచైతన్యసమితి ఆధ్వర్యంలో 160 వ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనీల్‌కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాన దేశ ప్రతిష్టతను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని ఆయన అన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జన చైతన్యసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కళ్యాణి, గొట్టెం భాస్కరరావు, నాగమణి, చంద్రశేఖర్, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపిలో తొలి లిక్విఫైడ్,ఎల్‌సిఎన్‌జి స్టేషన్

**గుంటూరు విద్య, జనవరి 12, ప్రభాతవార్త :** భారతీయ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) పరి శ్రమ ఏజి అండ్ పీ ప్రధమ్, ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి లిక్విఫైడ్ కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌సీఎన్‌జీ) స్టేషన్‌ను వైఎస్సార్ జిల్లా కడపలోని ఏపిఐఐసి పారిశ్రామిక పార్కు వద్ద ప్రారంభించింది. ఈ ఎల్‌సీఎన్‌జి స్టేషన్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా, షేక్ బెపారీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, ఏజీ అండ్ పీ ప్రధమ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అభిలేష్ గుప్తా, ఏజీ అండ్ పి ప్రధమ్ సీనియర్ మేనేజ్‌మెంట్ పాల్గొంది.

# అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న ఆత్మీయుడు

## పల్నాటి వివేకానందుడు.. మెట్టు గోవిందరెడ్డి

**మాచర్ల, జనవరి 12 ప్రభాతవార్తః** మానవ సేవయే మాధవ సేవ.. స్వామి వివేకానందుని సూక్తిని స్ఫూర్తిగా తీసుకున్నారు ఓ మంచి మనిషి.. ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులను ఆదరిస్తూ.. కాలం కలిసిరాక కష్టాలపాలైన అభాగ్యులకు ఆశ్రయమిస్తూ.. పేదరికం కారాదు జీవితానికి శాపమని నిస్సాహయులకు అండగా నిలుస్తూ.. కనీసంగా కూడు, గుడ్డ కరువైన అనాథలకు ఆత్మీయునిగా జీవితాన్ని అంకితమిస్తూ.. ఆదర్శనీయునిగా తరించిపోతున్నారు.. పల్నాటి వివేకానందుడు.. మెట్టు గోవిందరెడ్డి.. ప్రతియేటా నిర్వహించే స్వామి వివేకానంద జయంత్యుత్సవాల సందర్భంగా



**మానవ సేవయే పరమావధిగా..**

విద్యార్థి దశ నుంచే మానవ సేవయే పరమావధిగా బావించారు పట్టణానికి చెందిన మెట్టు గోవిందరెడ్డి. స్వామి వివేకానందుని సూక్తులు ఆయన జీవితంలో ప్రాణపదంగా నిలిచాయి. సేవ చేసేందుకు జీవితాన్ని అంకితమిస్తూ సాగిపోతున్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నారాయణ సేవ పేరిట దశాబ్ద కాలంగా పట్టణ పరిధిలోని వృద్ధులు, యాచకులు, అనాధలకు నిత్యం కడుపు నిండా భోజనం పెడుతున్నారు. భోజనం తయారు చేయించుకొని వ్యానులో బస్టాండ్, దేవాలయాల కూడళ్ళు, రైల్వేస్టేషన్‌లకు వెళ్లి ఆయా చోట్ల బిక్షాటన చేస్తున్న వారికి భోజనం అందిస్తున్నారు. చలి తీవ్రతకు తట్టుకోలేక అల్లాడిపోతున్న వారికి దుప్పట్లను అందజేస్తున్నారు. దాతల సహకారంతో పేదవారికి చీరలను చీరలను, దుస్తులను అందిస్తున్నారు.

**నాథ పిల్లల కోసం స్టూడెంట్ హోం**

ఫ్యాక్షన్, కుటుంబసమస్యలు, రోడ్డు ప్రమాదం తదితర కారణాలతో అనాధలుగా మిగిలిన పిల్లల కోసం పట్టణంలోని సొసైటీ కాలనీ వద్ద స్టూడెంట్ హోంను ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో ఆ పిల్లలను చదివిస్తున్నారు. వారికి అవసరమయ్యే దుస్తులు, పుస్తకాలను అందించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అలాగే పేద విద్యార్థుల కోసం పాత దుస్తులు, పుస్తకాలను సేకరించి శివారు కాలనీలైన లెప్రసీ, గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులకు అందజేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు క్విజ్, డిబేట్, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహిస్తూ వారిలోని నైపుణ్యతను వెలికితీస్తున్నారు.

**కరోనా సమయంలోనూ కలవరపడకుండా..**

కరోనా సమయంలో దేశం మొత్తం భయభ్రాంతులు చెందితే గోవిందరెడ్డి ధైర్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేసేందుకు ముందుకు వచ్చారు. కరోనాతో మరణించిన వారికి దగ్గరుండి అంత్యక్రియలు చేయించారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వలస కూలీలకు అన్నదానం చేశారు. ఉచితంగా మాస్కులు, శానిటైజర్లు, మెడిసిన్ అందించారు. ఇప్పటికీ కూడా అనాథ మృతదేహాలకు అంత్య





క్రియలు చేయిస్తున్నారు. దాతలు ద్వారా మూడు మార్చురీ బాక్సులు సేకరించి పేదవారి అంత్యక్రియలకు ఉచితంగా అందిస్తున్నారు. గోవిందరెడ్డి సేవలను గుర్తించి 2021 ఆగష్టు 15న జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవా అవార్డును అందించారు. ఒంగోలు లిటిల్ చాంప్స్ అకాడమి, వైజాగ్ అకాడమిలు బెస్ట్ సిటిజన్ అవార్డులను అందించారు. మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అదాలత్ సభ్యునిగా నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈయన్ను అర్బన్ హెల్త్ సెంటర్లో కోఆర్డినేటర్‌గా నియమించింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిరోధానికి కూడా తనవంతు కృషి చేస్తున్నారు మెట్టు గోవిందరెడ్డి. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో ఎటువంటి బ్లడ్ గ్రూపునైనా తన తెలిసిన వారి వద్ద నుంచి రక్తాన్ని ఇప్పించి ప్రాణదాతగా నిలిచారు. ఇప్పటి వరకు 270 మందికి రక్తదానం చేయించగా, తాను స్వయంగా 15సార్లు రక్తదానం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు తాను ముందుటానని, అవసరమైన వారు తనను సంప్రదించవచ్చని మెట్టు గోవిందరెడ్డి (సెల్: 9440006813) చెప్పారు.

# కాశిపాడులో మాటామంతి కార్యక్రమం

**పెదకూరపాడు, జనవరి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాశిపాడు గ్రామంలో పల్నాడు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి ముంతాజ్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు కృష్ణకుమారి ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాలన పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



నాడు తెదేపా ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, నేడు వైకాపా ప్రభుత్వం అందిస్తున్న పాలన గురించి మాటామంతి కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో సుదర్శన హోమం

**సత్తెనపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లిలో వేంచేసియున్న శ్రీ రామాలయ సమేత వేంకటేశ్వరుని దేవాలయంలో స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం పండితులచే సుదర్శన



హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. హోమం అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# పెదకూరపాడులో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**పెదకూరపాడు, జనవరి 12 ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించిన పంటలతో తెలుగు లోగిళ్ళకు చేరి ఆనందాలు పంచే పండుగ సంక్రాంతి అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని శ్రీ చైతన్య స్కూల్‌లో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆయన సతీమణి వసంతకుమారి పాల్గొన్నారు. చైతన్య స్కూల్ వ్యవస్థాపకులు గుప్తా రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే శంకరరావు దంపతులకు ఘన స్వాగతం పలికారు. మొదట బోగి మంటలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలను తిలకించారు. కార్యక్రమంలో భాగంగా



జీవనోపాధి కల్పన కోసం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రైతులకు పంట చేతికొచ్చిన ఆనందంలో జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, హరిదాసులు వంటివి తెలుగు జాతి గొప్పతనానికి ప్రతీకలన్నారు. విద్యార్థుల మధ్య సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు పండుగల ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. తెలుగు వారు జరుపుకునే ప్రతి పండుగ వెనుక ఎంతో గొప్ప సందేశం ఉంటుందన్నారు. రేపటి తరానికి ప్రతినిధులైన విద్యార్థులు తెలుగు సంప్రదాయాలను మర్చిపోకుండా తర్వాతి తరాలకు అందజేసే విధంగా కృషి చేయాలన్నారు.

# 'వార్త కథనానికి స్పందన'

## - సినిమా హాళ్ళను తనిఖీ చేసిన ఆర్డీవో రాజకుమారి

**సత్తెనపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు సినిమాహాళ్ళను ఆర్డీవో బి.ఎల్.రాజకుమారి గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వీరసింహారెడ్డి, వాల్‌తేరువీరయ్య సినిమా టిక్కెట్లను అధిక ధరలకు థియేటర్ యజమానులు విక్రయిస్తున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు, 'వార్త దినపత్రికలో' వీరసింహారెడ్డి సినిమాకు జేబులు ఖాళీ అనే శీర్షిక ప్రచురితమైన వార్తకు స్పందించి ఆర్డీవో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె థియేటర్‌లోని ప్రేక్షకులను సినిమా టిక్కెట్ల ధరలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సినిమాహాళ్ళలోని బుకింగ్ కౌంటర్‌లో కూర్చోని ప్రేక్షకులకు ప్రభుత్వ ధరలకే టిక్కెట్లు విక్రయించేలా చూశారు. కాగా తనిఖీలో ఆర్డీవో ఏ విధమైన లోపాలను గుర్తించారు ? సంబంధిత సినిమాహాళ్ళ నిర్వాహకులపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారు ? సినిమా టిక్కెట్లను అధిక ధరలకు విక్రయిస్తున్న రెవిన్యూశాఖ సిబ్బంది నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించడం పట్ల ఆర్డీవో రాజకుమారి ఏమి చర్యలు తీసుకుంటారోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. పండుగ సందర్భంగా ఇద్దరు పెద్ద హీరోల చిత్రాలు రిలీజ్ కావడాన్ని సొమ్ము చేసుకునేందుకు యత్నిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, పలు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# బిసి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించిన బిసిల ద్రోహి జగన్‌రెడ్డి

**పెదకూరపాడు, జనవరి 12 ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన బిసిల యొక్క సంక్షేమ పథకాలను రద్దు చేసి రూ.34 వేల కోట్ల బిసి నిధులను దారి మళ్ళించిన జగన్‌రెడ్డి బిసిల ద్రోహి అని టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మండిపడ్డారు. బిసిలను మరోసారి మోసం చేసేందుకు జగన్‌రెడ్డి, వైకాపా బిసి మంత్రులు, నేతల సమావేశం జరిపి వారితో అబద్దపు ప్రకటనలు చేయించారని గంగాధర్ మండిపడ్డారు. అన్ని వర్గాలకూ అమలు చేసిన పథకాలే బిసిలకు అందిస్తూ వాటినే ప్రత్యేక పథకాలుగా ప్రచారం చేస్తున్నారని గంగాధర్ అన్నారు. మూడున్నరేళ్ళలో రూ.34 వేల కోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధుల్ని దారి మళ్ళించి బిసి సాధికారితను మంటగలిపారన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16,800 రాజ్యాంగ బద్ధ పదవులను బిసిలకు దూరం చేశారన్నారు. బిసిల అసైన్డ్ భూములు 8 వేల ఎకరాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. బిసిలకు విదేశీ విద్య, పెళ్ళి కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేశారన్నారు. బిసి భవనాలను నిలిపివేశారని, 26 మంది బిసి నేతల్ని హత్య చేశారన్నారు. 650 మంది బిసి నేతలపై తప్పుడు కేసులు పెట్టారని, వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారన్నారు. బిసి వర్గానికి (చేనేత) చెందిన జింకా వెంకట నరసయ్యను జగన్‌రెడ్డి తాత హత్య చేసి, ఆయన బైరైటీస్ గనిని దురాక్రమించుకున్నారన్నారు. జీవో నెల.217తో మత్స్యకారుల మృతికి ఉరితాడు బిగించారు. ఎన్‌హెచ్‌డిపి పథకాలను రద్దు చేసి చేనేత వర్గాల వారికి కేంద్ర సబ్సిడీలు దూరం చేశారన్నారు. వైకాపా రీజనల్‌కోఆర్డినేటర్లుగా ఇద్దరు బిసిలను పెట్టి వారిని సెట్ చేయటానికి రిమోట్ కంట్రోల్‌గా తన సొంతవర్గం నేతలను నియమించారని గంగాధర్ అన్నారు. 56 కార్పోరేషన్లు పెట్టి వాటికి నిధులు ఇవ్వలేదని, సామాజిక న్యాయాన్ని ఇలా గొంతు కోస్తుంటే బిసి మంత్రులు నిలదీయలేని దుస్థితిలో ఉన్నారన్నారు. దారి మళ్ళించిన రూ.34 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, రద్దు చేసిన బిసి రిజర్వేషన్లు, ఆదరణ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ డిమాండ్ చేశారు.

# నకిలీ పత్తి విత్తనాల డీలర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలంటూ ఏడిప కార్యాలయం ముట్టడి

**అచ్చంపేట, జనవరి 12 ప్రభాతవార్త :**

నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన డీలర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలంటూ పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన రైతులు గురువారం క్రోసూరు ఏడిప కార్యాలయానికి తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో తాళ్ళచెరువు గ్రామానికి చెందిన గంగా కావేరి రకానికి చెందిన సిక్సర్ నకిలీ పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా రైతు సంఘ కార్యదర్శి ఏపూరి గోపాలరావు ధర్నాలో పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రత్యక్షంగా పరిశీలించి రైతులు నష్టపోయారని తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు డిఎన్‌ఏ టెస్ట్ అంటూ కాలయాపన చేస్తూ నష్టపరిహారం అందించకుండా డీలర్లు కంపెనీ ప్రతినిధులతో చేతులు కలిపి రైతులను పట్టించుకోవడం లేదంటూ ఆందోళన వెలిబుచ్చారు. జూన్ నెలలో నాటిన పత్తి విత్తనాలు 100 రోజు అయినా కాపుకు రాకపోవడంతో నష్టపోయామని తెలుసుకొని అక్టోబర్ నెల నుండి రైతు భరోసా కేంద్రాలకు వ్యవసాయ అధికారులకు లాం శాస్త్రవేత్తలకు ఫిర్యాదులు చేసినా కాలయాపన చేస్తున్నారన్నారు. డీలర్‌పై అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫజర్యాదు చేసినా అరెస్ట్ చేయలేదన్నారు. తాళ్ళచెరువు ఒక్క గ్రామంలో 600 ఎకరాలలో 200 మంది రైతులు గంగా కావేరి రకానికి చెందిన సిక్సర్ పత్తి విత్తనాలను సాగు చేసి రూ.3 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.

# గంగా నాగభూషణం చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి

**చిలకలూరిపేట, జనవరి12, ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన గంగా నాగభూషణం ఇటీవల మృతిచెందారు. కాగా ఆయన పెదకర్మ సందర్భ ంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గరువారం వేలూరు గ్రామంలోని గంగా నాగభూషణం నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల



వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద

## బిజెపి నాయకుడు అన్నం శ్రీనివాసరావు

**చిలకలూరిపేట, జనవరి12, ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని బిజెపి ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని బిజెపి కార్యాలయంలో స్వామి



వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత వివేకానంద అడుగుజాడలలో నడవాలని, ప్రపంచ దేశాలకు మన భారతదేశ చరిత్రను సంస్కృతిని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అన్నపరెడ్డి లక్ష్మణ్, పట్టణ ఓబిసి మోర్చా అధన్యక్షుడు కుప్ప ం కళ్యాణదుర్గారావు, పట్టణ ఉపాధ్యక్షుడు ఎ వెంకటేశ్వరరావు, పొత్తూరి బ్రహ్మానందం, ఓబిసి నాయకులు బాలకృష్ణ, రాయుడు, ఎ సుబ్బారావు పాల్గొన్నారు.



యువతకు ఆదర్శం స్వామి వివేకానంద జీవితం అని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి అన్నారు. గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా వివేకానందుడి చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ బలహీనులు అని భావిస్తే బలహీనులు అవుతారని, శక్తిని స్మరిస్తే బలవంతులు అవుతారని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. చికాగో ప్రసంగం ద్వారా భారతదేశ కీర్తిని ఇనుమడింపచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి నాయకులు ఆదిమూలం గురుస్వామి, పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, ఉపాధ్యక్షులు గోపదేశి అశోక్, సీనియర్ నాయకుడు కాయల రాఘవబాబు, పట్టణ కార్యదర్శి డాక్టర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న వైకాపా

**చిలకలూరిపేట, జనవరి12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని సిపిఐ నాయకులు అన్నారు. గురువారం నరసరావుపేట సెంటర్‌లో ఈమేరకు నిరసన ర్యాలి నిర్వహించి అనంతరం జివో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కటానికి ప్రభుత్వం ఈ జీవోను విడుదల చేసిందని మండిపడ్డారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేవిధంగా ఉన్న జీవో నెంబర్1ను రద్దు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, ఏఐటియుసి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, సిపిఐ నాయకులు నాయుడు శివ, బొంతా భగత్‌సింగ్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# మోడరన్ గాంధీపేట క్యాంపస్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**చిలకలూరిపేట, జనవరి12, ప్రభాతవార్త:** మోడరన్ గాంధీపేట క్యాంపస్‌లో విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముందుగా విద్యాసంస్థల చైర్మన్ సతీమణి చేబ్రోలు సుజాత, కుమార్తె ప్రత్యూష, డైరక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, చేబ్రోలు వెంకటలక్ష్మీ, మరియు ప్రిన్సిపల్ జి రాజ్యలక్ష్మీలు పూజచేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. భోగిపండ్లుపోసి చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం



భోగిమంటలువేసి హరిదాసు మరియు కోలాటం నృత్యం తదితర కార్య క్రమాలు నిర్వహించారు. ముగ్గులపోటీలు నిర్వహించి విజేతలకు చిలకలూరిపేట మండల జడ్‌పిటిసి కోడె సుధారాణీ చే బహుమతులు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల, విద్యార్దిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**శ్రీ సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో**

పట్టణంలోని శ్రీ సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా



మద్దిరాల నవోదయ వైస్ ప్రిన్సిపల్ జాలి, మంజుల, వీణాతోపాటు ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరక్టర్ రాఘవరెడ్డిగారి కుమార్తె కవిత, ధనలక్ష్మి కంపెనీస్ డైరక్టర్ యం లింగయ్య చౌదరి తదితరులు హజరయ్యారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్దినీలకు ముఖ్య అతిధులు బహుమతులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిద ండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన విజ్ఞాన్‌విహార పాఠశాల విద్యార్థులు

**చిలకలూరిపేట, జనవరి12, ప్రభాతవార్త :** పట్టణంలోని విజ్ఞానవిహార పాఠశాల విద్యార్థులు క్షేత్రపర్యటనలో భాగంగా గురువారం మండంలోని లింగంగుంట్ల గ్రామంలోని గుడిపల్లి నాగభూషణం నిర్వహిస్తున్న గో ఆదారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ వ్యవసాయ క్షేత్రంలో రసాయనాలు, ఎరువలతో ప్రమేయం లేకుండా కేవలం గో విసర్జన ధ్వారా నిర్వహింపబడుతున్న



సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యతను విద్యార్థులకు గుడిపల్లి నాగభూషణం వివరించారు. ఈ కార్యక్రమంలో కందుల రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస ప్రసాద్, గ్రామస్థులు షేక్ ఖాజావలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

## : గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు డాక్టర్ పివి సుబ్బారావు

**చిలకలూరిపేట, జనవరి12, ప్రభాతవార్త:**

యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు డాక్టర్ పివి సుబ్బారావు అన్నారు. గురువారం శాఖా గ్రంథాలయంలో స్వామి వివేకానందుడి 160వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌ఛార్జి నాగూల్‌మీరావలి, అభివృద్ధి కమిటి కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, సహయ కార్యదర్శి ఎ గురులింగం, గ్రంథాలయ సిబ్బంది వీర్రాజు, సరోజని, సాంబిరెడ్డి, వెంకటేశ్వర్లు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# భువినేలిన ధృవతార స్వామి వివేకానంద

**యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త :** వివేకానందుని జీవితం మరియు అయన భోధనలు నాటి, నేటి తరానికి సూర్తిదాయకాలుగా నిలిచాయని, భారతదేశ యువతకు గొప్ప సందేశాన్నిచ్చి యావత్ భారతావనికి భువినేలిన ధృవతారగా చిరస్మరణీయులైనారని దేసు సురేష్ మాస్టారు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం స్వామి వివేకానందుని 160వ జయంతి ఉత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి గ్రంథాలయాధికారి సిహెచ్ అంజమ్మ మాట్లాడుతూ మనిషి నిరంతర



జ్ఞానాన్వేషి, అమార్గంలో అనేక మంది తారస పడుతుండడం వలన జ్ఞానాభివృద్ధి కలుగుతుందని జీవితానికి పరిపూర్ణత లభిస్తుందని, నిస్తేజ ం, అలసత్వం విడనాడి జాతిపురోభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించగలరని, విద్యార్థినీ, విద్యార్థుల నుద్దేశించి వివేకానందుని కొన్ని బోధనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో దేసు అమరేశ్వరరావు, జి శివరామకృష్ణ, ఎమ్ వెంకట గిరికుమార్ జిఎల్ రావు, ఎమ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొని మృతి చెందిన పాత్రికేయుడు

**యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సును రాంగ్ రూట్‌లో ఢీకొట్టి సంఘటనా స్థలంలోనే మృతి చెందిన సొంత యూట్యూబ్ చానల్ పాత్రికేయుడు పల్లపు శివపోలయ్య. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని పార్వతీ దేవి అమ్మవారి గుడి వద్ద నుండి రాంగ్ రూట్‌లో గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు బుధవారం రాత్రి సుమారు 11.30గంటల ప్రాంతములో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి అదుపు తప్పి పక్కనే వస్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొనటంతో శివపోలయ్య సంఘటన స్థలంలోనే మృతి చెందటం జరిగిందన్నారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని ఎస్సై పైడి రాంబాబు తెలిపారు.



పల్లపు శివపోలయ్య(38)

# వైద్య సేవలను సద్వినియోగ పర్చుకోండి

**యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని మండల ప్రాధమిక వైద్యులు గోపీనాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సచివాలయం వద్ద గురువారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఈ కార్యక్రమంలో గ్రామీణులకు 14రకాల వ్యాధినిర్ధారణ పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే వాటికి సంబంధించిన 68రకాల మందులను గ్రామ ప్రజలకు అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైద్యులు సాయికృష్ణ రోగులకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 55మంది ఓపిలో పాల్గొన్నారని, వీరికి



ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో పున్నారావు, హెచ్ కోటేశ్వరరావు, ఎన్ఎమ్ జోష్‌మేరీ, ఎమ్ఎల్‌హెచ్‌పిలు ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ యలమందయ్య, 104 సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు గవర్నర్‌ను భర్తరఫ్ చేయాలి

**గుంటూరు విద్య, జనవరి 12, ప్రభాతవార్త :** తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేడ్కర్ పేరును చదవకుండా అవమానకరంగా ప్రవర్తించిన ఆ రాష్ట్ర గవర్నర్ కెఎన్ రవి ని తక్షణమే భర్తరఫ్ చేయాలని దళిత బహుజన పార్టీ డిబిపి జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ కేంద్ర సర్కార్‌ను డిమాండ్ చేశారు. తమిళనాడు బడ్జెట్ సమావేశాలు నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన రాష్ట్ర గవర్నర్ ప్రసంగంలో ఆ రాష్ట్ర నేతల పేర్లు, తమిళనాడు రాష్ట్రంపేరు ప్రపంచమేధావి బాబా సాహెబ్ డాక్టర్ అంబేడ్కర్ పేరును చదవకుండా ఉద్దేశ్య పూర్వకంగా కుల వివక్షతో అవమానకరంగా వ్యవహరించారని చివరకు జనగణ మన జాతీయగీతం పూర్తికాకుండా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమణ చేసి వ్యవహరించాలరని తెలిపారు. జాతీయ నేత అంబేడ్కర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన



గవర్నర్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలని, ఆయన మీద దేశద్రోహం నేరం క్రింద కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్‌లు కేంద్ర ప్రభుత్వానికి, ఆర్ఎస్ఎస్ బిజేపిలకు ఏజెంట్‌లుగా మారిపోయారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ హెడ్ క్వార్టర్ ఆదేశాల మేరకే ద్రావిడ ఉద్యమానికి కేంద్ర బిందువుగా ఉన్న తమిళనాడును తమిళభాష పట్ల గవర్నర్ అవమానంగా ప్రవర్తించారని విమర్శలు చేశారు. ఇండియా రాజ్యాంగ స్ఫూర్తిలౌకిక, సోషలిస్టు, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జాతీయ సమైక్యతా ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ ప్రవర్తించారని ఇతనిపైన దేశద్రోహం, ఎసీ స, ఎస్టీ చట్టాల ప్రకారం శిక్షించాలని భారత రాష్ట్రపతి, ప్రధాని తక్షణమే స్పందించాలని కృష్ణ స్వరూప్ కోరారు. గవర్నర్ వ్యవస్థకే మాయని మచ్చ తెచ్చిన తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌ని రీకాల్ చేయాలని కేంద్ర సర్కార్‌ను డిమాండ్ చేశారు.

# టార్గెట్ ఐఎఎస్ అకాడమీ స్కాలర్‌షిప్ టెస్ట్


**గుంటూరు విద్య, జనవరి 12, ప్రభాతవార్త :**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు పోటీపడే అభ్యర్థులకు సివిల్స్ శిక్షణ ఫీజులో 90శాతం వరకు స్కాలర్‌షిప్‌లను అందించడానికి అభ్యర్థుల ఎంపిక పరీక్ష ఫిబ్రవరి 5 ఉదయం 10గంటలకు ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ పద్ధతిలో స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహించనున్నట్లు టార్గెట్ ఐఎఎస్ అకాడమీ గుంటూరు డైరెక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఏదైనా డిగ్రీ చదివిన, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు జనవరి 31వ తేది లోగా దరఖాస్తులు దాఖలు చేయాలని వెల్లడించారు. ఈ స్కాలర్‌షిప్ టెస్టుకు జనరల్ స్టడిస్ నుంచి 100మార్కులకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులకు వచ్చిన ఆ మార్కులను బట్టి స్కాలర్‌షిప్ శాతాన్ని అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. 80మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు 90శాతం స్కాలర్‌షిప్, 65నుంచి 79మధ్య మార్కులు సాధించిన విద్యార్థులకు 75శాతం స్కాలర్‌షిప్, 50 నుంచి 64మధ్య మార్కులు సాధించిన విద్యార్థులకు 50శాతం స్కాలర్‌షిప్, 35నుంచి 49మధ్య మార్కులు సాధించిన అభ్యర్థులకు 30శాతం స్కాలర్‌షిప్‌లు అందించడం జరుగుతుందన్నారు. ఎన్‌రోల్‌మెంట్ ఫీజుగా ప్రతి అభ్యర్థి రూ.100లు చెల్లించాల్సి ఉంటుందని మరిన్ని వివరాల కొరకు పొనూరు రోడ్డులోని కనకదుర్గమ్మ దేవాలయం పక్కన గల టార్గెట్ ఐఎఎస్ అకాడమీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9030562728, 9440989629, 9494353728 మొబైల్ నంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

# పేకాట రాయుళ్ళు అరెస్టు నగదు స్వాధీనం

**వట్టిచెరుకూరు, జనవరి 12, ప్రభాతవార్త :**

వట్టిచెరుకూరు ఎస్సై కలగయ్య తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని చమళ్ళమూడి గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం అందిందని తెలిపారు. దర్యాప్తు చేయగా, 5గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించి వారిని అదుపులోనికి తీసుకున్నామని తెలిపారు. వారి వద్ద నుండి రూ.2780/- స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, జూదం ఇతర చట్ట విరుద్ధమైన వ్యసనాల బారినపడిన వారిని ప్రోత్సహించే వారిని సహించబోమని, అట్టి



వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కలగయ్య తెలిపారు. వ్యసనపరులు తమ వ్యసనాలతో వారి జీవితాలను, కుటుంబాలను చీకటిమయం చేసుకోవద్దని సూచించారు.

# దేశవ్యాప్తంగా బిఐఎస్ తనిఖీలు


## 25 రిటైల్ స్టోర్ల నుంచి 18,600 బొమ్మలు స్వాధీనం

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశవ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో 25 రిటైల్ స్టోర్లనుంచి సుమారు 18,600 బొమ్మలను స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ అధికారులు తెలిపారు. భారతీయ ప్రమాణాల సంస్థ నిర్వహించిన నాణ్యతా తనిఖీల్లో ఇవన్నీ నాసిరకంతో ఉన్నట్లు తేలడంతో వాటిని స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ప్రకటించింది. బిఐఎస్ ధృవీకరణలేకుండా వాటిని ఉత్పత్తిచేయడం లేదా అమ్మడం, దిగుమతిచేసుకోవడం, లేదా పంపిణీచేయడం వంటివి చేయకూడదు. కానీ ఇవన్నీ కూడా బిఐఎస్ ముద్రలేకుండానే విక్రయిస్తున్నట్లు



తేలింది. వినియోగరంగ పరిరక్షణ సంస్థ అమెజాన్, ఫ్లిప్కార్ట్, స్నాప్డీల్ వంటి ఇతర ఆన్లైన్ మార్కెటింగ్ వెబ్సైట్లకు కూడానోటీసులు జారీచేసింది. బిఐఎస్ క్వాలిటి ఈమార్కులేకుండా విక్రయించడానికి వీల్లేదని కూడా వాటిని హెచ్చరించింది. ఇందుకు సంబంధించి సిసిపిఎ చీఫ్ నిధి ఖేర్ వివరాలను వెల్లడించారు. గత ఏడాదిజనవరినుంచి బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరి అని సంస్థ ప్రకటించింది. ఇందుకు విరుద్ధంగా నాసిరకం, చౌకరకం బొమ్మలను మార్కెట్లలో యధేచ్ఛగా విక్రయిస్తున్నట్లు బిఐఎస్ అధికారులు గుర్తించారు.వీటిలో విద్యుత్, విద్యుత్కాని బొమ్మలు కూడా ఉన్నాయి. బొమ్మలున స్లైడ్లు వేటిని విక్రయించినా విధిగా బిఐఎస్ మార్కు ఉండాలని తేల్చారు. వీటికిసంబందించి స్థానిక ఉత్పత్తిదారులనుంచి అనేక ఫిర్యాదులు అందాయని ఇందుకు సంబంధించి 44 ప్రాంతాల్లో దాడులునిర్వహించి 18,6900 బొమ్మలను స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ డైరెక్టర్జనరల్ప్రమోద్కుమార్ తివారి వెల్లడించారు. హామ్లేస్, ఆర్చీస్, డబ్ల్యుహెచ్స్మిత్; కిడ్స్ జోన్; కోకోకార్ట్ వంటి స్టాల్స్ లో సోదాలునిర్వహించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా మేజర్ ఎయిర్పోర్టులు, భారీ షాపింగ్మాల్స్ ల్లోనే ఉంటున్నట్లు తేలింది. అంతేకాకుండా ఈసంస్థలపై న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తివారిచెప్పారు. మందేగుణం, పదునుగా ఉన్న బొమ్మలతోపాటు పేలుడు తత్వం కలిగిన బొమ్మలకు విధిగా బిఐఎస్ మారున ఉంటేనే అనుమతిస్తారన్నారు. కొందరు అయితే విదేశీ బొమ్మలను దిగుమతిచేసుకుంటున్నారని ఆయన చెప్పారు. విధిగా విదేశీ సంస్థలు కూడా బిఐఎస్ ముద్రనను పొందాల్సి ఉంటుందని స్పష్టంచేసారు. 2020లో ప్రవేశపెట్టినా చట్టం 2021నుంచి అమలుకువచ్చిందని, ఉత్పత్తిదారులు,ట్రేడర్లకు తగినంత వ్యవధిని కూడా ఇచ్చామని తివారిచెప్పారు. వారి పాతస్టాక్ క్లియర్చేసుకునేందుకు ఉత్పత్తిచేసే బొమ్మలకు ఇకపై ఐఎస్ఐ మార్కు విధిగా ఉండాలన్న సర్క్యులర్ను కూడాజారీచేసామని, అయినా కూడా నాసిరకం నాణ్యతలేని బొమ్మల విక్రయం జోరుగా సాగుతున్నట్లు బిఐఎస్ డైరెక్టర్జనరల్చెప్పారు.

# శబరిమల అరవణ ప్రసాదం




## అమ్మకాలు నిలిపివేత

**కోచి, జనవరి 12:** శబరిమల ఆలయంలో పవిత్ర 'అరవణ ప్రసాదం' విక్రయాలు నిలిచిపోయాయి. ఈ ప్రసాదం తయారీ, అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని కేరళ హైకోర్టు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డునే ఆదేశించింది. దీనిలో ఉపయోగించే యాలకుల్లో పరిమితికి మించి రసాయనాలు వినియోగించారన్న నివేదిక ఆధారంగా హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసింది. వీటిని లేకుండా తయారుచేసిన ప్రసాదం విక్రయించుకోవచ్చని న్యాయస్థానం సూచించింది. అరవణ ప్రసాదంలో వినియోగించే యాలకులను ట్రావెన్కోర్ బోర్డు అంతకుముందు అయ్యప్ప స్పైసెస్ అనే కంపెనీ నుంచి కొనుగోలు చేసింది. అయితే 2022-23 సీజన్లో ఈ యాలకుల కాంట్రాక్టును కొల్లాంకు చెందిన ఓ స్లయియర్కు బోర్డు అక్రమంగా అప్పగించింది అయ్యప్ప స్పైసెస్ కంపెనీ ఆరోపించింది. ఈ క్రమంలోనే యాలకుల నాణ్యతపై ఈ కంపెనీ ఫిర్యాదు చేయడంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫన ఇండియా లాబొరేటరీలో పరీక్షించారు. ఈ యాలకులు అసురక్షితమైనవిగా తేలాయి. కొల్లాం కంపెనీ సప్లయ్ చేసిన వాటిల్లో 14 రకాల రసాయనాలు మోతాదుకు మించి ఉన్నాయని ఎఫ్ఎస్ఎస్ఎఐ నివేదిక ఇచ్చింది. అనంతరం ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన ధర్మాసనం, ప్రసాదం విక్రయాలపై మధ్యంతర ఆదేశాలు జారీచేసింది." అరవణ తయారీలో వినియోగించే యాలకుల మొత్తం చాలా తక్కువే అయినప్పటికీ, నాణ్యత లేని, అసురక్షితమైన పదార్థాలను ఉపయోగించడం సరైంది కాదు. అలాంటి వాటితో తయారైన ప్రసాదాలను బోర్డు విక్రయించకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో అరవణ ప్రసాదాన్ని భక్తులకు అమ్మకుండా ట్రావెన్కోర్ బోర్డుకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ దీన్ని విక్రయించకుండా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలి అని కోర్టు స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 13వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రపంచ దేశాలను భయపెడుతున్న కరోనా వేరియంట్లు

## 67.01కోట్లకు పెరిగిన కేసులు

## 67.21 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 12:** ప్రపంచదేశాల్లో కొత్తకొత్త వేరియంట్లతో మహమ్మారి కరోనా భయపెడుతోంది. చిన్నదేశాలకు వ్యాక్సిన్ సరఫరాలో అవాంతరాల కారణంగా వైరస్ బారినపడుతున్న రోగులు రోజు రోజుకూ పెరుగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 67.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.21 లక్షల మంది చనిపోయారు. మరో 48,429 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 64.12 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.21 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.37 కోట్లమందికి కరోనా సోకి వారిలో 19.91 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.85 లక్షలమందిచనిపోయారు. మరో 10,089 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.73 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.02 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.19 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 19.50 కోట్లకు పైగా నమోదయ్యాయి. మరో 1.36కోట్లమంది ఇప్ప టికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. మరో 19,768 మందిపరిస్థితి క్లిష్టంగా ఉంది. దక్షిణ అమె రికా దేశాల్లో మొత్తం 6.73 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.44 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 6.50 కోట్లకుపైగా నమోదు కాగా మరో 8.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. మరో 10,317 మదిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,391 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23,861 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండామరో 2,62,075 మందిపరిస్థితి మరింతగా విషమించినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.



## ఆరు యూట్యూబ్ చానళ్లపై కేంద్రం వేటు


**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వ సమాచారప్రసార మంత్రిత్వశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఆరు యూట్యూబ్ఛానళ్లలో బోగస్ వార్తలుప్రసారం అవుతున్నట్లు గుర్తించి వాటిపై వేటువేసింది. మంత్రిత్వశాఖపరిధిలోని పిఐబి ఫ్యాక్ట్చెక్ విబాగం ఈ ఆరుఛానళ్లు విడుదలచేసిన వందకుపైగా విడియోలను పరిశీలించింది. ఇవన్నీ బోగస్ వార్తలని వీటిని సుమారు 50 కోట్లమంది వీక్షించినట్లు గుర్తించింది. ఇలాంటి బోగస్ వార్తలకు కళ్లెంవేసేందుకు మంత్రిత్వశాఖపరిధిలోని పిఐబిలో ఫ్యాక్ట్చెక్ విభాగం ఏర్పాటుచేసింది. ఇలాంటి బోగస్ వార్తల పరంగా సుమారు 20 లక్షలవరకూ చెలామణి అవుతోంది.

ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్లకు సంబంధించి ఇలాంటి బోగస్ వార్తలను ఎలాంటి ధృవీకరణలేకుండా ప్రసారంచేస్తున్నట్లు గుర్తించారు. వీటిలో నేషన్టివి, సమ్వాద్టివి, సరోకార్భారత్; నేషనల్24, స్వర్ణిమ్భారత్, సమ్వాద్ సమాచార్యూట్యూబ్ఛానళ్లపై వేటువేసినట్లు వెల్లడించింది.

# రామసేతుపై ఫిబ్రవరిలోనే విచారణచేస్తాం

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 12:** రామ్సేతుపై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఫిబ్రవరిలో విచారణచేస్తామని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రహ్మణ్యస్వామి రామసేతును జాతీయ చరిత్రాత్మక కట్టడంగా ప్రకటించాలని రామ్సేతుకు ఆ హోదా కల్పించాలని డిమాండ్చేస్తూ వ్యాజ్యాన్ని దాఖలుచేసారు. స్వామి దాఖలుచేసిన ఈ పిటిషన్ చీఫ్ఝస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలు ఉన్న బెంచ్పైకి వచ్చింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇందుకు సంబంధించి గత ఏడాది డిసెంబరు 12వ తేదీ ప్రభుత్వ వివరణ ఇస్తామని చెప్పారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటి అఫిడవిట్ దాఖలుకాలేదని సుప్రీం అభిశంసించింది. ప్రస్తుతం ఈప్రాజెక్టు సమస్య ప్రభుత్వ రిశీలనలో ఉందని, చర్చలుజరుగుతున్నాయన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో విచారించేందుకు కోర్టు అవకాశం కల్పించాలని సొలిసిటర్జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. అప్పటికి ప్రభుత్వ స్పందన కూడా దాఖలు చేస్తామని చెప్పారు. దీనితో సంతృప్తి చెందిన సుప్రీంబెంచ్ విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదావేసింది. అయితే ఈ పిటిషన్లో సుబ్రహ్మణ్యస్వామి కేబినెట్ కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరయి ప్రభుత్వ జాప్యానికి వివరణ ఇవ్వాలని కోరారు. అయితే చీఫ్జస్టిస్ ఈ వాదనను అంగీకరించలేదు. రామసేతు సున్నపురాళ్లు, గులకరాళ్లతో తమిళనాడులోని రామేశ్వరం దీవినుంచి శ్రీలంకలోని మన్నార్ దీవివరకూ నిర్మించినట్లు చరిత్ర చెపుతోంది. 2007కు ముందు సుబ్రహ్మణ్య స్వామి ఈ ప్రాజెక్టును జాతీయ కట్టడంగా పరిగణించాలని ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. రామ్సేతును ప్రాచీన పురాతన కట్టడంగా పేర్కొనాలని ఆదేశించాలని బిజెపినేత కోర్టును ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి కేంద్రం పురావస్తుసర్వేశాఖ, భూగర్భసర్వే శాఖలను సమగ్రసర్వేచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.





## బిజెపి మాజీ అధికార ప్రతినిధి నూపుర్శర్మకు గన్ లైసెన్స్ మంజూరు

**న్యూఢిల్లీ, జనవరి 12:** గతేడాది ఓ టివి చర్చా కార్యక్రమంలో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ అధికార ప్రతినిధి నుపూర్శర్మకు ఢిల్లీ పోలీసులు గన్ లైసెన్స్ ఇచ్చారు. తన భద్రతకు ముప్పు ఉన్నదని, తన రక్షణ కోసం తాను తుపాకీ వెంట తీసుకువెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా.. ఢిల్లీ పోలీస్ విభాగం సానుకూలంగా స్పందించింది. గన్ లైసెన్స్ను మంజూరు చేసింది. జ్ఞానవాపి మసీదు విషయంలో గతేడాది నుపూర్శర్మ ఓ టివి చర్చలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మహమ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దుమారం రేపాయి. దాంతో, ఆమెను బిజెపి నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత ఆమె తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. తన వ్యాఖ్యలు మతపరమైన మనోభావాల్ని గాయపరచడం కోసం కాదని, చర్చలో పాల్గొన్న ఓ వ్యక్తి శివలింగాన్ని ఎగతాలి చేస్తూ మాట్లాడి నందుకు కౌంటర్ ఇచ్చానని నుపూర్శర్మ వివ రించారు. అయినప్పటికీ ఆమెను హత్య చేస్తా మంటూ మతోన్మాదులు హెచ్చరించారు.

# కర్ణాటకలో బిజెపికి షాకిచ్చిన ఎమ్మెల్సీ విశ్వనాథ్

## త్వరలో కాంగ్రెస్లో చేరుతానన్న సీనియర్ నేత

### 2019లో జెడిఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడంలో కీలక పాత్ర



**బెంగళూర్, జనవరి 12:** కర్నాటకలో అధికార బిజెపికి ఆ పార్టీ ఎంఎల్సి, సీనియర్ నేత హెచ్.విశ్వనాథ్(73) షాకిచ్చారు. త్వరలో బిజెపిని వీడి కాంగ్రెస్లో చేరుతానని స్వయంగా ప్రకటించారు. తన రక్తంలోనే కాంగ్రెస్ ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. 2019 జులైలో జెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చడంలో విశ్వనాథ్ది కీలక పాత్రగా భావిస్తారు. సాహిత్యరంగం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించిన విశ్వనాథ్ పలు రాజకీయ పార్టీలను మారారు. అయితే, సుదీర్ఘకాలంపాటు ఆయనకు కాంగ్రెస్తోనే అనుబంధమున్నది. అంతేగాక ఆ పార్టీలో పలు పదవుల్ని కూడా ఆయన అనుభవించారు. 2018 ఎన్నికలకు ముందు అప్పటి సిఎం సిద్ధరామయ్యతో విభేదించి కాంగ్రెస్ను వీడి జెడిఎస్లో చేరారు. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారు. ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ తర్వాత సంకీర్ణ ప్రభుత్వంలో అప్పటి సిఎం కుమారస్వామితో విభేదించి జెడిఎస్ను వీడారు. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసిన విశ్వనాథ్..ఆ తర్వాత బిజెపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కళాకారుల కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. మూడేళ్లపాటు ఎమ్మెల్సీగా కొనసాగిన విశ్వనాథ్..బిజెపి అగ్రనేత యడియూరప్పతో విభేదించారు. తాజాగా తన రక్తంలోనే కాంగ్రెస్ ఉన్నదంటూ విశ్వనాథ్ పేర్కొనడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వ్యక్తి జెడిఎస్లో రెండేళ్లు, బిజెపిలో మూడేళ్లు ఎందుకు ఉన్నట్లు అని వారు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్లో ఉన్నపుడు రెండుసార్లు( 1993 నుంచి 1994 వరకు, 1999 నుంచి 2004 వరకు) ఆ రాష్ట్రమంత్రిగా, 2009 నుంచి 2014 వరకు ఎంపీగా విశ్వనాథ్ పని చేశారు.

# పబ్లిసిటీ ఖర్చు 163.62 కోట్లు చెల్లించాలంటూ ఆప్కు నోటీసులు

## పదిరోజుల్లోపు చెల్లించాలని డిఐపిఆర్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఆమ్ ఆద్మీపార్టీకి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ 163.62 కోట్లరూపాయలు చెల్లించాలని రికవరీనోటీసులు జారీచేసింది. రాజకీయ ప్రచారప్రకటనలను ప్రచురించిందని, ప్రభుత్వ ప్రకటనల మాటున రాజకీయ ప్రకటనలు కూడా ప్రకటించినట్లు కేంద్రం తన నోటీసులో పొందుపరిచింది. ఆమ్ ఆద్మీపార్టీ ఈ మొత్తాన్ని పదిరోజుల్లోపు చెల్లించాలని లేనిపక్షంలో పార్టీ కార్యాలయానికి సీల్వేసి రికవరీ చేస్తామని డిఐపి కార్యాలయంనోటీసులు జారీచేసింది. అంతకుముందే నెలరోజులక్రితం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఆమ్ ఆద్మీపార్టీకి నోటీసుజారీచేసి 97 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రభుత్వ ప్రకటనల మాటున రాజకీయ ప్రకటనలు ప్రచురించారంటూ ఇందుకుగాను వ్యయంచేసిన మొత్తం రికవరీ చేయాల్సి ఉంటుందని వెంటనే వాటిని చెల్లించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఆప్ కన్వీనర్ అరవింద్కేజ్రీవాల్ వెంటనే చెల్లింపులు చేయనిపక్షంలో న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, పార్టీ ఆస్తులను జప్తుచేస్తామని, సమయానుకూలంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లెఫ్టినెంట్ గవర్నర్ వెల్లడించారు. మొత్తం 99.31 కోట్లు




ప్రిన్సిపల్ మొత్తమని, 2017 మార్చి 31వ తేదీవరకూ జారీచేసిన రాజకీయ ప్రకటనలకు అయిన ఖర్చు ని మిగిలిన 64.31 కోట్ల రూపాయలు అపరాధవడ్డీగా పరిగణించి వసూలుచేస్తామని డిఐపి వెల్లడించింది. దీనిపై డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా మాట్లాడుతూ ఢిల్లీలోని అధికారులు, ప్రభుత్వ కార్యాలయాలను లెఫ్టినెంట్ గవర్నర్; బిజెపి దుర్వినియోగంచేస్తున్నాయని, వారిని ఎలాంటి ప్రజాపనులు చేయవద్దని హెచ్చరికలు చేస్తున్నారని, ఎన్నికైన మంత్రులను భయాలకు గురిచేసేం దుకు ఆప్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసేందుకే ఈచర్యలు చేపట్టినట్లు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని అందరు సిఎంలు కూడా ఢిల్లీ పత్రికల్లో భారీ ప్రకటనలు ఇచ్చారని, ప్రభుతన హోర్డింగ్లు, వారి ముఖ్యమంత్రు ఫోటోలతో అన్నిచోట్లా ప్రదర్శన ఏర్పాట్లుచేసారని, వాటికి అయిన ఖర్చులను కూడా ఆ బిజెపి ముఖ్యమంత్రులనుంచి రికవరీచేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగేతర శక్తులపరిధిలో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపించాలని బిజెపి భావిస్తోందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రతినిధి షెహజాద్పూనావాలా స్పందిస్తూ ఆప్ పార్టీని ఔర్ అడ్వర్టఐజ్మెంట్ వాలిపార్టీగా ఆయన పేర్కొంటూ ఎద్దేవాచేసారు. వెంటనే సొమ్ము చెల్లించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.



## 5.72%గా రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశంలో రిటైల్ద్రవ్యోల్బణం డిసెంబరునెలలో 5.72శాతంగా ఉంది. ఆర్బిఐ వేసిన అంచనాలకు అనుగుణంగానే రిటైల్ద్రవ్యోల్బణ గణాంకాలున్నట్లు ఆర్థికరంగ నిపుణులుచెపుతున్నారు. నవంబరు నెలలో రిటైల్ద్రవ్యోల్బణం 11నెలల గరిష్టానికి అంటే 5.88శాతంగా నిలిచింది. భారతీయ రిజర్వుబ్యాంకు నాలుగుశాతంకు అంచనావేసి రెండునుంచి ఆరుశాతంగా ఉంటుందని ప్రకటించింది. అక్టోబరునెలలో 6.7శాతం, సెప్టెంబరులో 7.14శాతం, 2021డిసెంబరులో రిటైల్ద్రవ్యోల్బణం 5.66శాతంగా నిలిచింది. కాగా గత ఏడాది రిటైల్ద్రవ్యోల్బణం అంతకుముందు సంవత్సర రిటైల్ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగానే ఉంది. ఆహార ఉత్పత్తులదరల్లో తగ్గుదల, కూరగాయల ధరలు తగ్గుముఖం వంటివి రిటైల్ద్రవ్యోల్బణం తగ్గుదలకు కారణంగా కేంద్ర అర్థగణాంకశాఖ వివరిస్తోంది. ద్రవ్యోల్బణంలో 40శాతంవరకూ ఆహారద్రవ్యోల్బణమే ఉంటుంది. డిసెంబరులో 4.19శాతంగా నమోదయింది. అంతకుముందునెలలో 4.67శాతంనుంచి తగ్గింది. ఏటికేడాదిపెరుగుతూ ఇందన ద్రవ్యోల్బణం ఇంధనం, విద్యుత్కేటగిరీల్లో 10.97శాతంగా ఉంది. ఇక దుస్తులు, పాదరక్షల కేటగిరీలో 9.58శాతంగా ఉంది. ఇక ఆహారం శీతల పానీయాల కేటగిరీలో ద్రవ్యోల్బణం 4.58 శాతంగా ఉన్నట్లు తేలింది. గ్రామీణద్రవ్యోల్బణం 6.05శాతంగా ఉంది. అదే పట్టణప్రాంతాల్లో 5.39శాతంగా ఉంది. డిసెంబరునెలలో పట్టణప్రాంతాల్లోకూడా ద్రవ్యోల్బణం గరిష్ఠంగా ఉంది. మధ్యంతర లక్ష్యం నాలుగు శాతంగా ఉండాలన్నదే ఆర్బీఐ అంచనా. కనీసం మూడేళ్లపాటు కొనసాగించాలని ఆర్బిఐ చూస్తోంది. ఆర్బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ ప్రతికూలంగా ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్బిఐ కూడా తనవంతుకృషిచేస్తుందని, సమీపభవిష్యత్తులో ద్రవ్యోల్బణంపై మరింత నిఘా ఉంటుందని వెల్లడించారు.

## ఒక్క రోజులో కరోనా కేసులు 196

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,583

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి12:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 196 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,583కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,551మంది కోలుకోగా 2309మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,723కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,865కి చేరగా,79,88,302 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,040కి చేరింది.అందులో 67,56,119మంది కోలుకున్నారు. 71,568మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,398 చేరింది.అందులో 40,31,896మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,531కి చేరింది.అందులో 35,56,429 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# దగ్గు మందు తయారీ కంపెనీ ఉత్పత్తి లైసెన్స్ రద్దు

## నాణ్యతాపరీక్షలకు దగ్గు మందు శాంపిల్స్

**నోయిడా, జనవరి 12:** ఢిల్లీ యుపి సరిహద్దుల్లోని నోయిడా క్లస్టర్లో ఉన్న మారియన్ బయోటెక్ ఉత్పత్తి లైసెన్సును కేంద్రం రద్దుచేసింది.సంస్థ ఉత్పత్తిచేసిన దగ్గుమందును తీసుకున్న ఉజ్బెకిస్తాన్ చిన్నారులు చనిపోవడంతో కేంద్రం సీరియస్గా పరిగణించి వెంటనేఉత్పత్తి లైసెన్సును రద్దుచేసింది. దగ్గుమందును ప్రయోగశాలల విశ్లేషణకు పంపించామని వివరాలు అందాల్సి ఉందని యుపి అదికారులు తెలిపారు. ఉత్తరప్రదేశ్లోన ఇఔషధ నియంత్రణశాఖ అధికారులు గతనెల 29వ తేదీ మరో ఆరు శాంపిల్స్ సేకరించారు. తనిఖీల్లో కంపెనీ ప్రతినిదులు ఎలాంటి పత్రాలను అందచేయలేదని, డాక్వన్ మాక్స్ దగ్గు మందు ఉత్పత్తికి వినియోగించే ఫార్ములా సంబంధి తపత్రాలను నివేదించలేదని తేలింది. దీనివల్లనే ప్రభుత్వం వెంటనే కంపెనీ ఉత్పత్తిని నిలిపివేయాలని ఆదేశించింది. గౌతమ్బుద్ధనగర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ వైభవ్ బబ్బర్ మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తిలైసెన్సు తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకూ రద్దుచేసామని గత ఏడాది 29వ తేదీనే ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. అలాగేఈ సస్పెన్షన్ ఉత్తర్వులను లిఃతపూర్వకంగా సంస్థకు ఈనెల 10వ తేదీ అందచేసామని, కంపెనీకూడా తమకు అందినట్లు రసీదులు ఇచ్చిందన్నారు. ఉజ్బెకిస్తాన్లో ఈసంస్థ దగ్గుముందను సేవించి 18 మంది చిన్నారులు చనిపోయినట్లు తేలింది. దీనితో సిడిఎస్సిఒ మారియన్ బయోటెక్ కంపెనీకి సంబంధించి దగ్గుమందును ఎగుమతి చేసినట్లు తేలింది.

మారియన్బయోటక్ న్యాయప్రతినిధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, యుపి ప్రభుత్వంతోపాటు ఉజ్బెకిస్తాన్ స్థాయిలో ఈ కేసుకు సంబంధించి దర్యాప్తుజరుగుతున్నదని తెలిపారు. కంపెనీ ఇప్పటికే ఈ దగ్గుమందు ఉత్పత్తిని నిలిపివేసినట్లు తెలిపారు.

## హర్యానాలో ఘోరం..సిలిండర్ పేలి ఆరుగురు మృతి

**ఛండీగఢ్, జనవరి 12:** హర్యానాలో ఘోరం జరిగింది. పానిపట్ జిల్లాలో గురువారం ఉదయం సిలిండర్ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఉదయం వంట చేస్తుండగా సిలిండర్ లీక్ అయ్యి పేలినట్లు తెలుస్తోంది. గది తలుపులు తెరుచుకోకపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సజీవ దహనమయ్యారు. పానిపట్లో సిలిండర్ పేలి ఆరుగురు మృతి చెందడం ఈ ప్రాంతంలో కలకలం సృష్టించింది. మృతుడు పానిపట్ తహసీల్ క్యాంపు ప్రాంతంలో అద్దెకు ఉంటున్నట్లు తెలిసింది. మృతులను అబ్దుల్కరీమ్(50), అఫ్రోజా(46), ఇష్రత్ ఖటుమ్(17), రేష్మా(16), అబ్దుల్ షకూర్(10), అఫాన్ (7)గా పోలీసులు గుర్తించారు. కాగా వీరంతా బంగాల్కు చెందిన ఉత్తర దినాజ్ పుర్ వాసులని పోలీసులు తెలిపారు. అయితే ఉదయం వంట వండుతున్నప్పుడు గ్యాస్ లీకై ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు. సిలిండర్కు ఎలా మంటలు అంటుకున్నది ఇంకా తెలియరాలేదు.



# పాలకులు పారిశుధ్య నిర్వహణపై కఠిన వైఖరినవలంభించాలి

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు

## కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యునిగా మంగు సాయి చైతన్య శర్మ ఎన్నిక

**జగ్గయ్యపేట, జనవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు సైతం పారిశుద్ధ్య నిర్వహణ తీరుతెన్నులపై విమర్శలు, ఆరోపణలు, సూచనలు చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. తొలుత ఇటీవల రాజీనామాచేసిన కో-ఆప్షన్ సభ్యులు చౌడవరపు జగదీష్ స్థానంలో అధికార వైఎస్ఆర్‌సిపి ప్రతిపాదనతో మంగు సాయి చైతన్య శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్ రాఘవేంద్ర సాయిచైతన్యశర్మ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం నియామక ఉత్తర్వును అందజేశారు. అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో నెలకున్న పలు సమస్యలపై పాలక, ప్రతిపక్ష సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపర్చారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానాలిస్తూ, సంబంధిత అధికారులతో వివరణలు వెల్లడింపజేశారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను సబ్‌లీజులకివ్వటం, బినామీలుగా షాపుల్లో వ్యాపారాలు చేస్తుండటం వంటి మున్సిపల్ చట్ట ఉల్లంఘన అంశాలపై టిడిపి కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి పలు సందేహాలు వెలిబుచ్చారు. అందుకు చైర్మన్ రాఘవేంద్ర నేరుగా సమాధానమివ్వకుండా అనారోగ్యంతోఉండేవారు, తమకు మారుగా సహాయకులను ఏర్పాటుచేసుకుని వ్యాపారాలు చేసేవారు ఉన్నారని పేర్కొన్నారు. ఇంకా పారిశుద్ధ్యం, విద్యుత్, రేషన్, మంచినీటి సరఫరా, పైపులైన్లు-రోడ్లు-డ్రైన్ల నిర్మాణ పనుల గురించి వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు సామినేని వెంకటకృష్ణప్రసాదు, తుమ్మల ప్రభాకరరావు, హఫీజున్నీసా, వట్టెం మనోహర్, వేదులాపురి అలేఖ్య, గీతారాణి, జి వెంట్రామయ్య, పి రోశయ్య, నూకల సాంబ తదితరులు ప్రశ్నించారు. కమిషనర్ ఇన్‌ఛార్జి డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, పలు విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. భరతమాత ముద్దుబిడ్డడు, ఆదర్శమూర్తి, నవయుగ వైతాళికుడు స్వామి వివేకానందుడు నిర్దేశించిన మార్గం యువతకు ఎంతగానో ఉపకరిస్తుందని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలోని ఆర్టీసి బస్‌స్టేషన్ ఎదురుగాగల శ్రీసామినేని విశ్వనాథం మున్సిపల్ ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో గల వివేకానందుని విగ్రహానికి వైఎస్ఆర్‌సిపి నాయకులు గురువారం వివేకానందుని జయంతి సందర్భంగా పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న నితిన్ సాయిగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి గోనుగుంట్ల నితిన్‌సాయి

# టిటిడికి నితిన్ సాయిగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి గోనుగుంట్ల నితిన్‌సాయి 60 లక్షలు విరాళం

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పలు సంస్థలకు నితిన్‌సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తనయుడు గోనుగుట్ల నితిన్‌సాయి భారీ విరాళం అందజేశారు. నితిన్‌సాయి ఇవాళ ఉదయం శ్రీవారిని దర్శించుకుని టిటిడి డొనేషన్ సెల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సెల్వంని కలిసి రూ.60 లక్షల డీడీలను అందజేశారు. ఎస్‌వి అన్నప్రసాదం కొరకు రూ.10లక్షలు, ఎస్‌వి గోసంరక్షణ ట్రస్టు కొరకు రూ.10లక్షలు, అనాథ పిల్లలసంరక్షణకు రూ.10లక్షలు, తిరుమలలో కాటేజీల నిర్మాణానికి రూ.10లక్షలు అందజేశారు. ఇవాళ శ్రీవారిని దర్శించుకున్న గోనుగుంట్ల నితిన్‌సాయి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర యంలో జరుగుతున్న పలు ధార్మిక సేవా కార్యక్రమాలకు తనవంతు చేయూతను ఇవ్వాలని ముందు నుంచి అనుకున్న నితిన్‌సాయి ఇవాళ టీటీడీ అధికారులను కలిసి తన స్వయం సంపాదనను డిడిల రూపంలో నిధులు అందజేశారు.

# దేశవ్యాప్తంగా విద్యుత్ స్కూటర్ల షోరూమ్‌లు

## డిసెంబర్ నాటికి 200 ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యుత్ స్కూటర్ల షోరూమ్‌లను ఏర్పాటు చేయాలని విద్యుత్ స్కూటర్ల తయారీ సంస్థ ఫ్రాంక్లిన్ ప్రకటించింది. విద్యుత్ స్కూటర్ల తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఫ్రాంక్లిన్ దేశ వ్యాప్త విస్తరణపై దృష్టిపెట్టినట్టు ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ ముగింపు వరకు 200 షోరూంలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేసుకున్నట్టు సంస్థ ఫౌండర్ డాక్టర్ శశిధర్, కో-ఫౌండర్స్ రంజిత్ కుమార్, నవీన్ కుమార్ తెలిపారు. తమ లక్ష్యాలను చేరుకోవడానికి రూ. 50 కోట్లు వ్యయం చేయనున్నట్టు తెలిపారు. తమ సంస్థ ఇప్పటికే హైదారబాద్, బెంగళూరు, చెన్నై, వైజాగ్, విజయవాడ వంటి 30 నగరాల్లో మొత్తం 54 షోరూంలను నిర్వహిస్తోందని తెలిపారు. ఒక్క హైదారబాద్‌లోనే 14 షోరూంలను కొనసాగిస్తున్నట్టు చెప్పారు. రెండేళ్లలోనే 6 వేల మంది వినియోగదారులను సొంతం చేసుకున్నట్టు ప్రకటించారు. కొత్తగా ఫ్రాంచైజీల కోసం 30 మంది ఔత్సాహికులతో చర్చలు జరుగు తున్నాయని వారు తెలిపారు. తమ విద్యుత్ స్కూటర్లను నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్రికాకు ఎగుమతి చేస్తున్నట్టు శశిధర్ తెలిపారు.

# ఏకాదశరుద్రుల దర్శనం సర్వపాప హరణం



జగ్గన్నతోట ప్రభల తీర్థంలో కొలువైన ఏకాదశరుద్రులు ( ఫైల్‌ఫోటో)

**అంబాజీపేట, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రతీ ఏటా ధనుర్మాసంలో వచ్చే సంక్రాంతి పండుగను పురష్కరించుకుని కనుమనాడు జగ్గన్నతోటలో నిర్వహించే ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవంను కనులారా తిలకించడం మహాబాగ్యం.ఒకే చోట కొలువైయుండే 'ఏకాదశరుద్రుల దర్శనం...సర్వపాప హరణం' అని భక్తుల నమ్మకం.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోట ప్రభల తీర్థంలో కొలువైయుండే రుద్రప్రభలను ఏకా దశరుద్రులంటారు. అంబాజీపేట మండలంలోని తొమ్మిది గ్రామాలు,అయినవిల్లి మండలం నేదునూరు,అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మిల నుండి భాజాభతింత్రీలు, మేళతాళాలు,మంగళవాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా కనుమనాడు జగ్గన్నతోటకు చేరుకుంటాయి. ఏకాదశరుద్రులను ఏకకాలంలో దర్శించుకునేందుకు జగ్గన్నతోటకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు.ఏకాదశరుద్రులు ఒకేచోట కలిసి దర్శనమీయడం చాలా అరుదని వేద పండితులు చెబుతారు.ఈ ఏకాదశరుద్రులలో ఎంతో శక్తివంతమైన ఈశ్వరునిగా శ్రీ బాలా త్రిపురసందరీ సమేత వ్యాఘ్రేశ్వరునిగా నిత్యం బిల్వార్చన అందుకుంటున్నాడు.

**1.విశ్వేశ్వరరుద్రుడు- వ్యాఘ్రేశ్వరం**
**(శ్రీబాలా త్రిపుర సందరీ సమేత వ్యాఘ్రేశ్వరస్వామి)**

పూర్వకాలంలో ఒక బ్రాహ్మణుడు పత్రిని తీసుకువచ్చేందుకు అడవికి వెళతాడు.అక్కడ ఒక పెద్దపులి అతనిని తరుముతూ వస్తే ప్రాణభయంతో ఎదురుగా కనిపించిన చెట్టు ఎక్కేస్తాడు.ఆ చెట్టు మారేడు చెట్టు.క్రిందకు వచ్చే బ్రాహ్మణుడిపై దాడి చేసేందుకు ఆ పులి చెట్టు క్రిందనే కూర్చుంటుంది.చీకటి పడింది.రాత్రంతా బ్రాహ్మణుడు చెట్టుపైన,పులి చెట్టు క్రింద.ఆ బ్రాహ్మణుడు శివుడిని తులుసుకుంటూ తాను కూర్చున్న చెట్టు మారేడు దళాలను పీకి క్రిందకు వేస్తాడు.తెల్లవారి చూసేసరికి చెట్టు క్రింద పులి ఉండదు. అక్కడ ఆ బ్రాహ్మణునికి శివలింగం కనిపిస్తుంది.మారేడు దళాలతో శివుని ధ్యానిస్తూ అర్చన చేయడం వలన ఆ పెద్దపులి ( వ్యాఘ్రము) శివలింగ రూపం పొందిందని కథనం.అప్పటినుండి ఆ పరమశివుడు వ్యాఘ్రేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు.

**2.మహాదేవరుద్రుడు-కె.పెదపూడి**
**( శ్రీ పార్వతీ మేనకేశ్వరస్వామి)**

విశ్వామిత్రుడుని కలిసిన మేనక ఇచ్చట ఒక శివలింగమును ప్రతిష్ఠించి స్వర్గమునకు పోవ కరుణించెనని కథనం.మేనకచే ప్రతిష్ఠింపబడుటచే మేనకేశ్వరస్వామి అని పిలువబడెను.

**3.త్రయంబకేశ్వరుడు-ఇరుసుమండ**
**(శ్రీ బాలా త్రిపుర సందరీ సమేత ఆనందరామేశ్వరస్వామి)**

రావణ సంహారం తర్వాత శ్రీరామచంద్రమూర్తి ఆయోధ్యకు వెల్తుండగా వారి పుష్పకవిమానం ఇరుసుమండలో నిలిసిపోయింది.శ్రీరాముడు అక్కడ శివలింగం ప్రతిష్ఠించి,పూజలు చేయడంతో పుష్పక విమాణం ముందుకు కదిలిందని కథనం.శ్రీరామునిచే ప్రతిష్ఠింపబడినది కావున రామేశ్వరునికి,అందరికీ ఆనందదాయకమమగుటచే ఆనందరామేశ్వరుడని పిలువబడెను.

**4.త్రిపురాంతకరుద్రుడు-వక్కలంక**
**( శ్రీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి)**

దేవతలందరూ త్రిపురాసులను సంహరింపుమని శివుని ప్రార్థింపగా రాక్షసులను శివుడు సంహరించి వక్కలంకలో శివలింగ రూపంలో ఆవిర్భవించెనని కథనం.

**5.త్రికాగ్నికాలరుద్రుడు-నేదునూరు**
**( శ్రీ సర్వమంగళాపార్వతీ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి)**

మూడు అగ్నిగుండములలో హోమము చేసిన ద్రవ్యములను స్వీకరించిన శివుడు లింగరూపమును పొందుటచే త్రికాగ్నికాలునిగా పిలువబడినాడు. అగస్త్య మహర్షిచే నేదునూరు గ్రామమున ఈ శివలింగము ప్రతిష్ఠింపబడినది.

**6.కాలాగ్నిరుద్రుడు-ముక్కామల**
**( శ్రీ బాలా త్రిపురసుందరీ సమేత శ్రీ రాఘవేశ్వరస్వామి)**

రావణ సంహారం తర్వాత అగస్త్యమహాముని అయోధ్యకేగుచున్న రామునిచే ఈ ప్రదేశాన శివలింగమును ప్రతిష్ఠింపజేసెను.రాఘవునిచే ప్రతిష్టింపబడుల వలన రాఘవేశ్వరస్వామిగా పిలువబడెను.

**7.నీలకంఠరుద్రుడు-మొసలపల్లి**
**( శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత అనంత భోగేశ్వరస్వామి)**

శివుడు హాలమును తన కంఠమునందు నిక్షిప్తము చేసికొని నీలకంఠుడైనాడు.ఆ గరళకంఠుడే మొసలపల్లి గ్రామమునందు లింగరూపమున ఆవిర్భవించెను.కొలిసిన వారికి అనంత భోగాలను అందించేవాడుగా పేరు.అనేక భోగులను (పాములను)ఆభరణములుగా ధరించినవాడు అగుటవలన అనంత భోగేశ్వరస్వామిగా కొలువుదీరాడు.

**8.మృత్యుంజరుద్రుడు-పాలగుమ్మి**
**(శ్యామలాంబ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి)**

అర్థాయుష్కుడైన మార్కండేయుడిని శివుడు మృత్యు ముఖమునుండి రక్షించెను.ఈ మృత్యుంజయ రుద్రుడు పాలగుమ్మి గ్రామమునందు లింగరూపమున ఆవిర్భవించిన పరమశివుడు చెన్నమల్లేశ్వరస్వామిగా పూజలందుకుంటున్నాడు.

**9.సర్వేశ్వరరుద్రుడు-గంగలకుర్రు అగ్రహారం**
**(ఉమాపార్వతీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి)**

శివాంశ సంభూతుడైన వీరభద్రుడు దక్ష యజ్ఞమును ధ్వంసం చేస్తాడు.ఉగ్రరూపుడైన శివుడు వీరేశ్వరస్వామిగా లింగరూపమున గంగలకుర్రు అగ్రహారం నందు వేదపండితులైన బ్రాహ్మణోత్తములచే ప్రతిష్ఠింపబడెను.

**10. సదాశివరుద్రుడు-గంగలకుర్రు**
**( సర్వమంగళా పార్వతీ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి)**

లింగరూపమును ధరించిన శివుని తల చూసితినన్న అబద్ధం వల్ల బ్రహ్మను పూజా పునస్కారములు లేకుండునని శపించి, విష్ణువే అగ్రగణ్యుడని చెప్పెను.ఆ లింగధారియైన సదాశివుడు గంగలకుర్రు గ్రామంలో వేదపండితులైన బ్రాహ్మణోత్తములచే ప్రతిష్ఠింపబడెను.

**11. శ్రీమన్మహాదేవరుద్రుడు-పుల్లేటికుర్రు**
**(శ్రీబాలా త్రిపుర సందరీ సమేత అభినవ వ్యాఘ్రేశ్వరుడు)**

విష్ణుమూర్తి పూజలకు సంతసించిన మహాదేవుడు విష్ణువుకు సుదర్శన చక్రమును బహుకరించెను.ఆ మహాదేవుడు పుల్లేటికుర్రు గ్రామమునందు లింగరూపమున ఆవిర్భవించెను.( పుల్లేటికుర్రు 'పుండరీకపురము').వ్యాఘ్రేశ్వరం నందు వ్యాఘ్రేశ్వరస్వామి ఉండుటచేత ఇక్కడ అభినవ వ్యాఘ్రేశ్వరస్వామిగా భక్తులచే పూజలందుకుంటున్నాడు.

# రాష్ట్రస్థాయిలో స్వీప్ కోర్ కమిటీలను ఏర్పాటు చేయాలి



రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, జనవరి 12, ప్రభాతవార్త :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన రాష్ట్రస్థాయిలో స్వీప్ కోర్ కమిటీలను ఎన్నికల కమిషన్ ఏర్పాటుచెయ్యాలని కోరుతూ ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు ఏపి రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి వెంకటేశ్వరరావును కలుసుకుని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో కూడా ఈకమిటీల ఆవశ్యకత ఉందని విన్నవించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిఘా వేదిక గత మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో ప్రధానంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఎలక్ట్రోలర్స్ లిటరసీ క్లబ్స్ ఏర్పాటుకు నిఘా వేదిక సహకరించినట్లు వివరించారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (ఎస్‌విఇఐపి) క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యంపై ప్రజల్లో చైతన్యం నిరంతర కార్యక్రమంగా పేర్కొన్నారు. ఎన్నికల నిఘావేదిక విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని వెంటనే స్పందించిన జిల్ల కలెక్టర్ డిఆర్ఓలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని, రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు ఎన్నికల నిఘా వేదిక తరపున కృతజ్ఞతలను తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో కన్వీనర్స్ మోగులూరు నాగేశ్వరరావు (ఒంగోలు), మోత్కూరు వెంకటేశ్వరరావు (విజయవాడ), మహ్మద్ బాజీ తదితరులతో సిఇఒను కలిసినట్లు తెలిపారు.

## తెలంగాణ సిఎస్ శాంతికుమారికి మెగాస్టార్ చిరంజీవి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ ఐఎఎస్ అధికారి శాంతికమారికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన శాంతికుమారికి టాలీవుడ్ హీరో, మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలిపారు. ఈ మేరకు గురువారంనాడు చిరంజీవి ట్వీట్ చేశారు.

శాంతికుమారి చిత్తశుద్ధి తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని మెగాస్టార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తెలంగాణకు తొలి మహిళా సిఎస్‌గా శాంతికుమారి నియామకం కావడం సంతోషంగా ఉందని చిరంజీవి తెలిపారు.

# జగ్గయ్యపేటలో సాంప్రదాయక క్రీడలు ప్రారంభించిన పోలీసులు



**జగ్గయ్యపేట, జనవరి 12, ప్రభాతవార్త :** విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసి మేరి ప్రశాంతి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి నాగేశ్వరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి జగ్గయ్యపేట పట్టణం, మండల ప్రాంతాల్లో పోలీసు సంప్రదాయ క్రీడలను గురువారం ప్రారంభించారు. పట్టణంలోని ఆర్‌టిసి డిపో క్రీడామైదానంలో జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో సంక్రాంతి సందర్భంగా యువత తప్పుదోవ పట్టకుండా వారి కోసం బాల్‌బ్యాట్మింటన్, ముగ్గుల పోటీలు, గోనెసంచుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ తదితర ఆటల పోటీలను ప్రారంభించారు. విజేతలకు సాయంత్రం ఎస్ఐలు బహుమతి ప్రధానంచేశారు. సిఐ నాగమురళి మాట్లాడుతూ కోడి పందాలు, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో వ్యాయామశాఖ ఉపాధ్యాయుడు గంటా వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది, పలు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# 'హిడ్మా' క్షేమమే

● మావోయిస్టుల ప్రకటన

**ప్రభాతవార్త, చర్ల:** ఖమ్మం జిల్లాకు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన కాల్పులపై మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. మావోయిస్టు అగ్రనేత మాడావి హిడ్మా అలియాస్ సంతోష్ చనిపోలేదని అందులో పేర్కొన్నారు. ఆయన చనిపోయినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపారు. హిడ్మా సురక్షితంగా ఉన్నాడని దక్షిణ బస్తర్ కమిటీ కార్యదర్శి గంగ, అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో విడుదలైన వేరువేరు ప్రకటనల్లో మావోయిస్టులు తెలిపారు. వారి లేఖలోని వివరాల ప్రకారం.. అటవీ ప్రాంతంలోని కొండలపై పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్రోన్‌లు, హెలికాప్టర్‌లతో దాడులు చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లోనూ వైమానిక బాంబు దాడి జరిగింది. మావోయిస్టు పార్టీ నాయకత్వం, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని దెబ్బతీయాని వందల సంఖ్యలో బాంబులు పేల్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల లోపు మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. దీనిలో భాగంగానే మాపై ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ భీకర దాడుల కారణంగా ప్రజలు పోలాలకు వెళ్లలేకపోతున్నారని, దేశంలోని పాలకవర్గాలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య కూటములు ఏకం కావాలని అని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. హిడ్మా కోసం కొంత కాలంగా చత్తీస్‌గడ్ పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ కోబ్రా బలగాలు, తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయని, నాలుగు నెలల కిందట సైతం భద్రతా బలగాల ఆపరేషన్ నుంచి హిడ్మా తప్పించుకున్నాడని, చత్తీస్‌గడ్-తెలంగాణ-ఒడిశా సరిహద్దుల్లో హిడ్మా తన అనుచరులతో మకాం వేసినట్లు బలగాలకు తాజాగా సమాచారం అందడంతో బీజాపూర్-సుక్మా సరిహద్దులో ధరేబీ-కామరతోగు మధ్య కూబింగ్ నిర్వహించాయని తెలిపారు.

# పంట రుణాల మాఫీలో వెనుకబడిన రాష్ట్రాలు

● ఎంపి, పంజాబ్, కర్ణాటక, యుపిల్లో స్వల్పఅమలు
● తెలంగాణలో 5 శాతం మాత్రమే వర్తింపు
● కష్టాల్లో ఉన్న రైతులకు ఉపశమనం కలిగించని మాఫీ
● స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీ చేసే విషయంలో తెలంగాణలో అత్యంత పేలవంగా అమలవుతోందని బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అధ్యయనంలో తేలింది. తెలంగాణతో పాటు, మధ్యప్రదేశ్, పంజాబ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రుణాల మాఫీ అమలు రేటు దారుణంగా ఉందని నివేదికలో వెల్లడించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధకుల అధ్యయనం ప్రకారం 2014 సంవత్సరం నుండి తొమ్మిది రాష్ట్రాలు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించాయని పేర్కొంది. అయితే ఈ తొమ్మిది రాష్ట్రాల్లో ఇటీవల కాలం వరకూ వ్యవసాయ రుణాల మాఫీ యొక్క ఉద్దేశించిన లబ్దిదారుల్లో సగం మంది మాత్రమే వాస్తవానికి రుణ మాఫీని అందుకున్నారని తెలిపింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం, మధ్యప్రదేశ్‌లో 12 శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, పంజాబ్ రాష్ట్రంలో 13 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ అమలు అత్యంత పేలవంగా నమోదైందని వివరించింది. వ్యవసాయ రుణాల మాఫీని ప్రకటించిన నేపధ్యంలో అర్హులైన రైతులకు వాటిని అమలు చేసే సందర్భంలో వెనుకబడి పోయాయయని వ్యాఖ్యానించింది. అయితే కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రం రుణ మాఫీ అమలుకు సంబంధించి రైతులకు ఒకింత మెరుగ్గా ఉందని తెలియచేసింది. ఇందులో భాంగా కర్నాటకలో 38 శాతం, ఉత్తర్రప్రదేశ్‌లో 52 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ జరిగడం ఒకింత రైతులకు ఊరట కలిగించే అంశమని పేర్కొంది. కాగా 2018 సంవత్సరంలో చత్తీస్‌గఢ్, 2020లో మహారాష్ట్ర అమలు చేసిన వ్యవసాయ రుణాల మాఫీ వరుసగా 100 శాతం, 91 శాతం మేర అర్హులైన రైతులకు అమలు చేశాయి. 2017 సంవత్సరంలో మహారాష్ట్ర ప్రకటించిన 67 లక్షల మంది రైతులకు 34 వేల కోట్ల రూపాయల విలువైన మాఫీ 68 శాతం మంది లబ్దిదారులైన రైతులకు అమలు చేయబడిందని ఎస్‌బిఐ పరిశోధకులు ఆ నివేదికలో తెలిపారు.2014లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణతో ప్రా రంభించి తొమ్మిది రాష్ట్రా లు ప్రకటిం చిన సుమారు 2.53 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవ సాయ రుణాల మాఫీ ఫలితాలపై ఆధారపడింది. ఆంధ్రప్రదేశ్ లోని 42 లక్షల మంది రైతులలో 92 శాతం మంది రుణాల మాఫీకి అర్హులైన రైతులు ప్రయోజనం పొందారు. తెలంగాణలో ఆ సంఖ్య కేవలం 5 శాతం మాత్రమే అని పేర్కొంది. 2014 సంవ త్సరం నుండి 3.7 కోట్ల మంది అర్హులైన రైతుల్లో కేవలం 50 శాతం మంది రైతులు మాత్రమే ఈ ఏడాది మార్చి నెల నాటికి రుణ మాఫీ మొత్తాన్ని అందుకున్నారు. రుణ మాఫీ ప్రచారం పెద్ద ఎత్తున ప్రకటించినప్పటికీ వ్యవసాయ రుణాల మాఫీలు ఉద్దేశించిన అంశాలకు ఉపశమనం కలిగించడంలో విఫలమైనట్లు వెల్లడించింది. రైతుల క్లైములను తిరస్కరించడం, వాగ్దానాలను పరిమితి విధించడ వంటి వాటి వల్ల రుణ మాఫీ రేటు తక్కువగా ఉండటానికి కారణమయ్యాయని ఎస్‌బిఐ పేర్కొంది.

న్యూ ఫొటోలుక్:
జాన్వీ కపూర్



# తెలుగులో కూడ బ్లాక్‌బస్టర్ అవుతుంది

## -మీడియా సమావేశంలో 'వారసుడు' టీం

దళపతి విజయ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీపైడిపల్లిల ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వారసుడు..విజయ్ సరసన రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్‌వి.పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. జనవరి 11నతమిళంలో విడుదలైన వారిసు అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించింది. జనవరి14న తెలుగులో వారసుడుగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వంశీపైడిపల్లి మాట్లాడుతూ, నా జీవితంలో కుటుంబానికి చాలా ప్రాధాన ఉంటుందని, ఎన్ని కష్టాల్లో కూడ మనతో తోడుగా ఉండేది మనకుటుంబమే అన్నారు.. ప్రతి కుటుంబాల్లో లోపాలు ఉంటాయని, కానీ ఉన్నది ఒకటే కుటుంబం అన్నారు. ఈ ఆలోచనతోనే కథపై వర్క్‌చేశామన్నారు. విజయ్ గారి కథ చెబితే ఒకే ఒక సిట్టింగ్‌లో ఒకే అయిపోయిన కథ ఇది అన్నారు. అయితే విజయ్‌గారితో ఈసినిమా చేస్తున్నామన్న తర్వాత టెన్షన్ మొదలైందన్నారు.. ఆయన ఇండియాలోనే బిగ్గెస్ట్ స్టార్ అన్నారు.. ఆయనకు సరిపడే విధంగా ఈ సినిమాచేయటం కోసం మంచి టీం వర్క్‌చేశామన్నారు. వారిసు సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు.. సినిమా చూసి అందరూ క్లాప్స్ కొడుతున్నారన్నారు. ఒక మంచి కథనిచెబితే ప్రేక్షకులు ఎంత గొప్పగా ఆదరిస్తారో వారసుడు మురోసారి నిరూపించిందన్నారు.. ఈ సంక్రాంతికి వారసుడు సంక్రాంతి సెలబ్రేట్ అవుతుందని నమ్మకం ఉందన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ఈసినిమాపై మాకు నమ్మకం ఉందనానరు. సినిమా బావుందనే నమ్మకం ఉన్నపుడు భయపడాల్సిన అవసరం లేదన్నారు.



క్లైమాక్స్ పూర్తవ్వగానే వంశీని హగ్ చేసుకున్నా అన్నారు. కష్టాలు మర్చిపోయాం అన్నారు. ఈసినిమా కోసం అందరం కష్టపడ్డామన్నారు.. వంశీ ప్రతిసినిమాను కొత్తగా చెప్పాలనే తపన ఉన్న దర్శకుడు అన్నారు.. ఈసినిమా కోసం దాదాపు ఏడున్నరేళ్ల ప్రయాణించా అన్నారు. తమన్‌మాట్లాడుతూ, చాలా బిగ్ కాన్వాస్‌లో చేసిన సినిమా అన్నారు. జయసుధగారిలో మా అమ్మను చూశానని అన్నారు. అందుకే అమ్మ పాట అంత ఈజీగా రావటం జరిగిందన్నారు.. జయసుధగారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో శరత్‌కుమార్, జయసుధ, శ్రీకాంత్, శ్యామ్, హరి, డైలాగ్ రైటర్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

# ఈ విషయంలో చాలా గర్వంగా ఉంది

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలోపూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. చిరంజీవి సరసనశృతిహాసన్‌హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలోనిర్మిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే వాల్తేరు వీరయ్య ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.**

**ఒకవైపు జై చిరంజీవి, మరోవైపు జైబాలయ్య అంటున్నారు? ఏమైనా ఒత్తిడి ఉందా?**

ఎలాంటి ఒత్తిడి లేదండి.. కథ ప్రకారమే మ్యూజిక్ చేస్తాం.. పైగా వాల్తేరు వీరయ్య , వీరసింహారెడ్డి చిత్రాలను నిర్మించి మా నిర్మాతలే.. రెండు సినిమాలు మావే.. ఈ విషయంలో చాలా గర్వంగాఉంది.. రెండు సినిమాలు అద్భుతంగా ఆడాలి

**వాల్తేరు వీరయ్యలోమ్యూజిక్ పరంగా కొత్తగాచేసే అవకాశం దొరికిందా?**

పూనకాలు లోడింగ్ పాట చూసే ఉంటారు.. బూరలాంటి వాయిద్యంతోఆ ట్యూన్‌ను కంపోజ్ చేయటం జరిగింది.. చిరంజీవిగారికి చాలా నచ్చింది. అదంగొట్టావ్ అబ్బాయ్ .. అన్నారు. నేను కంపోజ్ చేసిన ట్యూన్ ఒక ఎత్తు అయితే మెగాస్టార్ గారు ఆయన డ్యాన్సులతో పాటను మరోస్థాయికి తీసుకెళ్లారు.. బాస్ పార్టీ యూత్‌కు కనెక్ట్ అయ్యేలా చేశాం.. బాస్‌ని చాలా రోజుల తర్వాత పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌లో చూస్తున్నాం.. ఎక్కడా తగ్గకూడదని ప్రతి పాట విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం..

**వాల్తేరు వీరయ్యలోఎలాంటి ఎలిమెట్స్ ఇవ్వబోతున్నారు?**

ఈచిత్రం గురించి చెప్పాలంటే ముందు దర్శకుడు బాబీ గురించి చెప్పాలి.. బాబీతో నాకు చాలా అనుబంధం ఉంది. వాల్తేరు వీరయ్యలో అని ్న పాటలు హిట్ కావటానికి కారణం బాబీగారు చెప్పిన సబ్జెక్టు.. నాపై పెట్టుకున్న నమ్మకం. అన్నిటికిమించి బాస్ మా ఇద్దరిపై పెట్టుకున్న నమ్మకం.. ఈసినిమాతో మెగాస్టార్‌తో సినిమా చేయాలనే బాబీ డ్రీమ్ నెరవేరటం చాలా ఆనందంగా ఉంది.. ఇందులో మాస మహారాజా రవితేజ గారిని తీసుకురావటం బాబీ వల్లే సాధ్యమైది.. ఇందులో రవితేజగారిది కీలకపాత్ర.. సినిమా చూసి చిరంజీవిగారితో ఒకే ఒకమాట చెపాప.. నవ్విస్తూ ఏడిపించారు.. ఏడిపిస్తూ నవి ్వంచారు.. అనిచెప్పా.. ఆయన కాసేపు మౌనంగా ఉండి ఎంత బాగా చెప్పావ్ మై బాయ్ అన్నారు. ఇందులో కంటతడితో నవ్వుతూ క్లాప్స్ కొట్టే సీన్స్ చాలా ఉంటాయి.. బాబీ చాలా అద్భుతంగాతీర్చిదిద్దారు.. రవితేజ, చిరంజీవి గారి సీన్స్‌కు క్లాప్స్ మామూలుగా ఉండవు... మాస్ యుఫోరియా మామూలుగాఉండదు.. బాస్‌ని మంనెలా అయితే చూస్తే పెరిగామో, ఆ ఎలిమెంట్స్ అనీన ఉంటూ వాటితోపాటు కొన్నికొత్త ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి.. కామెడీ, డ్యాన్స్, ఫైట్స్, అన్నీ కుమ్మేశారు.

**ఈ సినిమాలో మీకు సవాల్‌గా అన్పించిన పాట?**

ప్రతి సినిమా సవాల్‌గానే ఉంటుంది. నేను పెద్ద ఒత్తిడిపెట్టను.. చాలా సరదాగా చేసాతను.. నేను బాస్‌ని చూస్తూపెరిగాను.. ఆయన్నిచూడగానే ఒక ఎనర్జీ వస్తుంది.. ఇందులో నువ్వు శ్రీదేవి పాట ఆయన స్క్రీన్‌పై ఎలా చేస్తారో ముందే ఊహించేసి కంపోజ్ చేసి బాబీకిచూపించా... అలాగే పూనకాలు పాట కూడ అంతే ..రవితేజగారు చిరంజీవిగారు కన్పిస్తే ఎంత సందడిగా ఉంటుందో ఆ ఎనర్జీ పాటలో ఇచ్చేశాం.. శేఖర్ మాస్టర్ గారికి కూడ థాంక్స్ చెప్పాలి.. నేను, బాబీ,శేఖర్ ఎలాంటి ఈగోలు లేకుండా పనిచేస్తాం... ఈ మధ్య కాలంలో శేఖర్ కంపోజ్ చేసిన సిగ్నేచర్ స్టెప్స్ ఎక్కువగా హిట్స్ కావటం చాలా ఆనందంగా ఉంది.



# ఏటీఎం ..క్రెడిట్ అంతా దర్శకుడికే దక్కాలి: హరీశ్ శంకర్

టాలీవుడ్‌లో స్టార్ ఫిల్మ్ డైరెక్టర్ హరీశ్‌శంకర్‌కు సెపరేట్ గుర్తింపుఉంది.. సినిమాలను డైరెక్టు చేయటంతోపాటు ఆయన తన రూట్‌నుమార్చారు.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి సిద్ధమయ్యారు.అందులో భాగంగా ప్రముఖ ఓటిటి సంస్థ జీ5తో కలిశారు. శంకర్ ఆయనకు సపోర్ట్‌గా టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడ జాయిన్ అయా ్యరు. వీరిద్దరూ కలిసి ఏటీఎం అనేవెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. బిగ్ బాస్ విన్నర్ వీజే సన్నీ, కృష్ణ,రవిరాజ్ , రాయల్‌శ్రీ, దివి తదితరులు కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సి.చంద్రమోహన్ దర్శకత్వం



వహించారు.. జనవరి 20న రాబోతున్న ఈ ఏటిఎం ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ ట్రైలర్ రిలీజ్ కార్యక్రమంలో దర్శకుడు చంద్రమోహన్ మాట్లాడారు.. ఈ కథను నాకు ఇచ్చి చేయని చెప్పిన హరీష్‌శంకర్‌గారికి థాంక్స్ అన్నారు. దిల్‌రాజుగారి ప్రొడక్షన్‌లో సినిమా చేయాలని ఎంతో మది కలలు కంటారని, నాకు ఈ ప్రాజెక్టుతోఅవకాశం దొరికిందన్నారు. నా టీం ఎంతో సహకరించిందన్నారు. మాస్ వైబ్ అనేది మ్యూజిక్ ఆర్‌ఆర్‌తో అర్థమవుతుందనానరు.. సుబ్బరాజుగారి పాత్ర , షఫీగారి పాత్ర చాలా బాగుంటుందన్నారు. జీ5 టీంకు థాంక్స్ అన్నారు. అంతా కలిసి కష్టపడినందుకే ఈ ప్రాజెక్టు ఇంత బాగా వచ్చిందన్నారు. హరీశ్ శంకర్‌గారు మా వెనకాల ఉన్నారనే ధైర్యంతోనే ముందుకు వెళ్లామని అన్నారు.. నిర్మాతహన్షిత మాట్లాడూత, హరీష్ శంకర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లాంటి వారన్నారు. ఆయన ఆలోచనల్లోంచే ఈ ఏటీఎం కథ పుట్టిందన్నారు.. దర్శకుడుచాలా బాగా తెరకెక్కించారన్నారు. నటీనటులంతా కూడ చక్కగా నటించారన్నారు. నిర్మాత హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, ఏటీఎం ప్రాజెక్టు హరీష్ శంకర్ అన్న వల్లే మొదలైందన్నారు. దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, కరోనాకంటే ముందు ఈ కథను రాసుకున్నట్టు తెలిపారు. కరోనాలో ఇంకా డెవలప్ చేశామన్నారు.. ఓటిటిలకు రాస్తే క్రియేటివ్ లిబర్టీ ఉంటుందని , మంచి కంటెంట్‌ను జనాలముందుకు తీసుకురావటానికి ఫైనాన్షియల్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, తర్వాత నాకు అన్పించిందన్నారు. ఏటిఎంసినిమాకు ప్రశంసలు వస్తే అవన్నీ దర్శకుడు చంద్రమోహన్‌కు మాత్రమే దక్కాలన్నారు.. సినిమాను అద్భుతంగా తీశారన్నారు.. బడ్జెట్ విషయంలోసహకరించిన జీ5టీంకు థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో జీ5 కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ దేశ సాయితేజ్, హీరో సన్నీ, ప్రశాంత్ ఆర్ విహారి, దివి, షఫీ ,సుబ్బరాజు తదితరులు మాట్లాడారు.




# రామ్‌చరణ్‌చే 'అహింస' ట్రైలర్

యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లను రూపొందంచటంలో స్పెషలిస్టు అయిన దర్శకుడు తేజ,,. అభిరామ్, తొలిచిత్రంగా తెరకెక్కుతున్న అహింస చిత్రంతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ముందుగా విడుదల చేసిన ఈసినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా అహింస ట్రైలర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ లాంచ్ చేసి టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ట్రైలర్ సూచించి నట్టుగా అహింస టిపికల్ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కాదు. ఈచిత్రంలో ఆహ్లాదకరమైన ప్రేమకథ ఉన్నప్పటికీ అనిన వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయన్నారు. ట్రైలర్ సినిమాలోని విభిన్నకోణాలను ప్రజెంట్ చేసింది... అభిరామ్‌ను క్రిమినల్ కేసులో అరెస్టు చేయటం, హీరోను కొందరు క్రిమినల్స్ వెంబడించటంతో క్రైమ్ థ్రిల్లర్ మొదలవుతుంది.. ఒక ప్రముఖ క్రిమినల్ లాయర్ అభిరామ్ కేసును టేకప్ చేయటానికి నిరాకరించటంతో అభిరామ్‌ను కాపాడటానికి యంగ్ లాయర్‌సదా వస్తుంది. ట్రైలర్ విలేజ్‌లో అభిరామ్, మరదలు గీతికల అందమైన ప్రేమకథను కూడచూపిస్తుంది.. తన కష్టాలు నుంచి బయటపడటానికి శ్రీకృష్ణుని మార్గాన్ని అవలంభిస్తాడు అభిరామ్..ట్రైలర్‌ను పరిశీలిస్తే దర్శకుడు తేజ విభిన్నమైనకథాంశంతో ముందుకు వచ్చాడని స్పష్టంగా తెలుస్తోంది.. ఈచిత్రం క్రైమ్ అంశాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా ఉటుందని తెలుస్తోంది. అభిరామ్ చాలా షేడ్స్‌తో కూడిన ఇంటెన్స్ క్యారెక్టర్‌లోఅద్భుతంగా కని ్పంచాడు.. ఇందులో గీతిక అతని ప్రేయసిగా ఆకట్టుకుంది.. సదా లాయర్‌గా కీలకపాత్రలో కన్పించింది.. ఆర్పీపట్నాయక్ అద్భుతమైన సంగీతం అందించారు.. త్వరలోనే ఈచిత్రాన్ని థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్‌చేస్తున్నారు.



# సెన్సార్ పూర్తిచేసుకున్న 'దేశం కోసం భగత్‌సింగ్'



తెలుగు సినీ చరిత్రలోఎవరూ ఇంతవరకు చేయనటువంటి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల చరిత్రను ఆధారంగా తీసుకుని అద్భుతంగా తెరకెక్కించిన చిత్రం దేశం కోసం భగత్ సింగ్.. గతంలో అన్నలరాజ్యం, నాగమ నాయుడు, రాఘవేం ద్ర మహాత్మ్యం వంటిచిత్రాలను నిర్మించిన నాగలక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత రవీంద్ర గోపాల దేశం కోసం భగత్‌సింగ్ చిత్రాన్ని నిర్మించారు.. రవీంద్ర.జి. ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తూ ఈచిత్రాన్ని నిర్మించారు.. దేశభక్తి నేపథ్యంలో నిర్మించిన ఈచిత్రంలో రవీంద్ర గోపాల, రాఘవ, మనోహర్ ప్రధానపాత్రలో నటించారు.. సూర్య, జీవా, ప్రసాద్‌బాబు, అశోక్‌కుమార్, సుధ నటించారు.. మిగిలిన తారాగణం పాతకొత్త నటీనటుల కలయికలతో నిర్మించారు..

# కుటుంబ కథాచిత్రంగా.. 'కళ్యాణం కమనీయం'

యువహీరో సంతోష్ శోభన్, కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం... ఈచిత్రాన్నియూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన కథనాలతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించారు. జనవరి 14న ఈచిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానుంది... కంటెంట్ ఉనన మూవీ. సకుటుంబంగా థియేటర్‌కు వెళ్లి ఎంజాయ్ చేసే మూవీగాటాక్ రావటంతో పాటు విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి..ఈసందర్భగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు . హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, దర్శకుడికి, హీరోయిన్ ప్రియకి తెలుగులో ఇదే మొదటి సినిమా అన్నారు. ఎలాంటి కోవిడ్ నియమాలు లేని సంక్రాంతికి ఈసినిమా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు . పెద్దస్టార్లసినిమాలతో కూడ సంక్రాంతికి



మళ్లీ ఒక కళ వచ్చిందన్నారు. వారి సినిమాలతో పాటు మా సినిమాకు కూడ ఈ అవకాశం రావటం చాలా అదృ ష్టంగా భావిస్తున్నానని అన్నారు. యూవీ క్రియేషన్స్ అనే ది నా ఫ్యామిలీ అన్నారు. వాళ్లెపుడూ నాకు వెన్నుదన్నుగా ఉంటారన్నారు.. వంశీ, విక్కీ, అజయ్ అన్న థాంక్స్ అన్నారు. నాకు దర్శకుడు అంటే దేవుడితో సమానం అన్నారు. ఇప్పటి వరకు చేసిన సినిమాలు కంటే ఇది చాలా కొత్తగా ఉంటుందన్నారు. ఈసినిమాకు ఎంత క్రెడిట్ వచ్చినా అది మొత్తం అనిల్‌కే దక్కాలి అన్నారు.. ప్రియా చాలాబాగా చేసిందన్నారు.. తను చేసిన పాత్ర అంత ఈజీ కాదని అన్నారు. కానీ అద్భుతంగా చేసిందన్నారు.. ప్రతి పాట కథను ముందకు తీసుకెళ్లేదిగా ఉంటుందన్నారు. హీరోయిన్ ప్రియ భవానీ శంకర్ మాట్లాడుతూ, ఇది తెలుగులోనా మొదటి సినిమా అన్నారు. చాలా ఎక్స్ యింటింగ్‌గా ఉందని అన్నారు. అలాగే భయంగానూ ఉందన్నారు. ఈసారి తెలుగులో మాట్లాడటానికి ట్రై చేస్తానని అన్నారు.. నటుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చినందుకు అనిల్‌కు, మేకర్స్‌కు చాలా థాంక్స్ అన్నారు.



## అఫ్ఘాన్‌తో వన్డేసిరీస్ రద్దుచేసుకున్న ఆసీస్!

**సిడ్నీ:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరగాలిసన వన్డేసిరీస్‌ను ఆస్ట్రేలియా రద్దుచేసుకుంది. మార్చిలో భారత్‌పర్యటన అనంతరం ఆసీస్‌నేరుగాయుఎఇ వెళ్లి ఆఫ్ఘన్‌తో మూడు వన్డేల సిరీస్‌ను ఆడాల్సి ఉంది. అయితే ఆఫ్ఘన్ తాలిబన్‌ప్రభుత్వం అక్కడి మహిళలపై కఠిన ఆంక్షలు విధించడంపై నిరసన తెలియజేసేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఆస్ట్రేలియా ప్రభుత్వం అనుమతితోనే సిఎ ఇలాంటిప్రకటనచేసింది. ఇటీవల తాలిబన్లు ఆఫ్ఘన్‌లోని మహిళలు, ఆడపిల్లలపట్ల విధించిన కఠిన ఆంక్షలుకు విరుద్ధంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈనిర్ణయం తీసుకుంది. విద్య ఉద్యోగాల్లో మహిళల సామర్థ్యానికి తగినట్లు అవకాశాలు కల్పించడంలో తాలిబన్లు విఫలం అయ్యారని, ఆఫ్ఘన్‌సహా ప్రపంచవ్యాప్తంగా పురుషులతోసమానంగా మహిళలు క్రీడల్లో ఎదిగేందుకు మద్దతుగా నిలవాలని సిఎ నిర్ణయంచింది. ఈక్రమంలో ఆఫ్ఘన్‌క్రికెట్‌బోర్డుతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటాని, ఆదేశంలో మహిళలు, చిన్నారుల పరిస్థితులు మెరుగయ్యేందుకు అండగా నిలుస్తాం అని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది.

## తొలిరౌండ్‌లోనే ఓటమి!



**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్‌లో భారత్ ఫాన్స్‌కు షాక్ తగిలింది. భారత స్టార్ షట్లర్ పివిసింధు తొలిరౌండ్‌లోనేఓటమి పాలయింది. ఈ ఓటమితో ఆమె తొలిరౌండ్‌లోనే ఇంటిదారిపట్టింది. ఎన్నో అంచనాలతో బరిలో దిగిన సింధు ఇలా ఓడిపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఇదే టోర్నీలో భారత క్రీడాకారులు హెచ్‌ఎస్ ప్రణయ్ సాత్విక్‌జోడీ ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల సింగిల్స్ విభాగంలో సింధుపోటీపడింది. ఆరోసీడ్ అయిన సింధుస్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో 12:21, 21:10, 15:21తో ఓడిన సింధు ఇంటిదారిపట్టింది. ఇంతకుముందు కామన్వెల్త్‌క్రీడల సమయంలో సింధు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగా కొన్నినెలలపాటు విశ్రాంతితీసుకున్న ఆమె మలేసియా ఓపెన్‌లో తొలిసారి బరిలో దిగింది. ఈ టోర్నీలో తను ఆడిన తొలిమ్యాచ్‌లోనే ఓటమి పాలవడం గమనార్హం. తొలి మ్యాచ్ ఓటమి అయినా రెండోగేమ్‌లో అద్భుతంగా ఆడిప్రత్యర్థికి ధీటుగా బదులిచ్చింది. కానీ నిర్ణయాత్మక మూడోగేమ్‌లో మారిన్‌జోరుపెంచడంతో సింధు వెనకడుగు వేయాల్సివచ్చింది. సింధుతోపాటు మరో భారత క్రీడాకారిణి మాళవిక భన్సోడ్‌కూడా ఓటమి చవిచూసింది. కొరియాకు చెందిన అన్‌సియంగ్‌చేతిలో 9:21, 13:21తో వరుసగేమ్స్ కోల్పోయి ఓడిపోయింది. పురుషుల సింగిల్స్‌లో ఇద్దరుభారత ఆటగాళ్లమధ్య జరిగిన మ్యాచ్‌లో 22:24, 21:12, 21:18 తేడాతో ఏడోసీడ్ లక్ష్యసేన్‌నుప్రణయ్ ఓడించాడు. డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టి జోడీ కొరియాకు చెందిన చోయ్‌సోల్‌గ్యూకిమ్‌వోన్‌హోపై 21:16, 21:13తో ఘనవిజయం సాధించింది.

## రెండోవన్డేలో చెలరేగిన సిరాజ్

**కోల్‌కత్తా:** ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన శ్రీలంకతో జరిగిన వన్డేలో టీమిండియా పేసర్ మహ్మద్‌సిరాజ్ అదరగొట్టాడు. మ్యాచ్‌లో 5.4 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 30 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఈ మ్యాచ్‌లో లంక ఓపెనర్ అవిష్క ఫెర్నాండోను సిరాజ్ ఒక సంచలన బంతితో పెవిలియన్‌కు పంపించాడు. ఫెర్నాండోను సిరాజ్ అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఎలంక ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్‌వేసిన చివరి బంతిని ఫెర్నాండో కవర్‌డ్రైవ్‌షాట్ ఆడే ప్రయత్నంచేయగా బంతి స్వింగ్ అయి మిడిల్‌స్టంప్‌ను గిరాటేసింది. దీనితో అవిష్కఫెర్నాండో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. ఇందుకు సంబంధించిన విడియోప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఇక టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక భారత బౌలర్లు చెలరేగిపోవడంతో 215 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్, సిరాజ్ చెరోమూడు వికెట్లతో లంక పతనాన్ని శాసించగా ఉమ్రాన్‌మాలిక్ రెండు అక్షర్ ఒక వికెట్‌సాధించారు.

# శ్రీలంకతో వన్డేసిరీస్ భారత్ కైవసం

## నాలుగు వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి



**కోల్‌కత్తా:** నగరంలోని ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన రెండో వన్డేలో భారత్ శ్రీలంకజట్టుపై నాలుగు వికెట్ల తేడాతో 40 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. శ్రీలంక నిర్దేశించిన 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు గట్టిపట్టుదలతో ఆడింది. తొలివన్డేలో రెచ్చిపోయిన భారత బ్యాటర్లు రెండో వన్డేలోమాత్రం కాస్త నెమ్మదించారు. పిచ్‌కూడా స్లోగా ఉండటంతో ఎలంక బౌలర్లుక్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ భారత్‌పై ఒత్తిడినిపెంచారు. అయినాకూడా 43.2 ఓవర్లలో ఆరువికెట్లునష్టపోయి 219 పరుగులుచేసి భారత్‌నెగ్గింది. దీనితో సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతంచేసుకుంది. కెఎల్‌రాహుల్ 103 బంతుల్లో 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. హార్దిక్ పాండ్యా 53 బంతుల్లో 36 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఆయన ఖాతాలో వేసుకున్నాడు. చివరిలో అక్షర్‌పటేల్ 21 బంతుల్లో 21 పరుగులుచేసి ఒకఫోరు, ఒకసిక్స్ సాధించి వేగంచూపించాడు. స్వల్పలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు తొలి వన్డేలో తరహాలో ఈసారి బోణి లేదు. రెండుఫోర్లు, ఒకసిక్స్‌తో 17 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఐదుఫోర్లతో 12 బంతుల్లోనే 21 పరుగులుచేసినశుభ్‌మన్‌గిల్‌తమకు లభించిన ఆరంభాలను భారీ స్కోర్లుగా చేయలేకపనోయారు. తొలివన్డేసెంచరీ హీరో విరాట్‌కోహ్లీ 4 పరుగులకే విఫలం అయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 28 పరుగులతో పర్వా లేదనిపించాడు. అయితేభారత్ ఒకదశలో 86 పరుగులకే నాలుగు వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. ఈదశలో కెఎల్‌రాహుల్, హార్దిక్‌పాండ్యాలు జట్టును ఆదుకున్నారు. తక్కువ లక్ష్యమే కావడంతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తూ స్కోరును రాబట్టారు. ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించారు. హార్దిక్ పెవిలియన్‌కు చేరాడు. అనంతరం వచ్చిన అక్షర్‌పటేల్ వేగంగాపరుగులుచేసాడు. చివరిలో కుల్దీప్‌యాదవ్ పది పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రాహుల్ మ్యాచ్‌ను విక్టరీతో ముగించాడు.

తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 39.4 ఓవర్లలోనే 215 పరుగులకు ఆలౌట్ అయింది. అరంగేట్రంచేసిన శ్రీలంక ఓపెనర్ నువనిందు ఫెర్నాడో 63 బంతుల్లో 50 చేసి అర్థసెంచరీచేసాడు. చివరిలోదునిత్ వెల్లలాగే 32 పరుగులతో ఆకట్టుకున్నాడు. గత మ్యాచ్‌లోసెంచరీ హీరో దసున్‌శనక రెండుపరుగులకే కుల్దీప్ బౌలింగ్‌లో కీన్‌బౌల్డ్ అయ్యాడు. ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లుతీసాడు. అక్షర్‌పటేల్ ఒక వికెట్‌తీసాడు. యుజువేంద్ర చాహల్‌స్థానంలో జట్టులోకి వచ్చిన కుల్దీప్‌యాదవ్ మెరు



పులు మెరిపించాడు. ప్రమాదకరంగా మారిన కుశాల్ మెండిస్, నువనిందుఫెర్నాండో జోడీని విడగొట్టాడు. కుల్దీప్ బంతిని అర్థంచేసుకోలేక పోయిన కుశాల్‌మెండిస్ ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాత చరిత్ అసలంక 15, దసున్‌శనక రెండుపరుగులకే కుల్దీప్ పెవిలియన్‌కు పంపిచ్చాఆడు. అర్థసెంచరీచేసిన నువనిందు ఫెర్నాండోసమన్వయలోపంతో రనౌట్ అయ్యాడు. ధనంజయ డిసిల్వా అక్షర్‌పటేల్‌బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లోయర్ ఆర్డర్‌ను ఉమ్రాన్‌మాలిక్,సిరాజ్‌లు ఔట్‌చేసారు. దీనితో శ్రీలంక 215 పరుగులకే ఆలౌట్ అయింది.

## ఆపోస్టులు ఎవ్వరినీ కించపరచేందుకు కాదు!

### ఇన్‌స్టా స్టోరీపై పృథ్వీషా క్లారిటీ



**న్యూఢిల్లీ:** సోషల్‌మీడియా వేదికగా తానుచేసేపోస్టులు ఎవరినీ ఉద్దేశించి చేసినవికాదని, అవిపూర్తిగా తన వ్యక్తిగతమని టీమిండియా యువోపెనర్ పృథ్వీషా అన్నాడు. రంజీట్రోఫీలో అస్సాంపై ట్రిపుల్ సెంచరీబాది అందరిదృష్టిని ఆకర్షించిన పృథ్వీషా భారత సెలక్టర్లకు తన ఆటతో స్ట్రాంగ్ సందేశం ఇచ్చాడు. రంజీ క్రికెట్ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదుచేసినప్లేయర్‌గా నిలిచిన పృథ్వీషా ఆస్ట్రేలియాతోజరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. 2021 జులైలో టీమిండియా తరఫున చివరిసారి ఆడిన పృథ్వీషా రీఎంట్రీకోసం తీవ్రంగాప్రయత్నిస్తున్నాడు. దేశవాళీ, ఐపిఎల్‌లో సత్తాచాటినా సెలక్టర్లు ఆతడిని పట్టించుకోలేదు. ద్వితీయ శ్రేణి జట్టుకు కూడా ఆతడిని ఎంపికచేయలేదు. తీవ్ర ఆగ్రహంతో పృథ్వీషా ట్విట్టర్‌వేదికగా తన అసంతృప్తి వెళ్లగక్కాడు. ఇన్‌స్టాస్టోరీలో సాయిబాబా అంటూ చేసిన పోస్ట్ తీవ్ర చర్చనీయాంశం అయింది. న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికచేయకపోవడంపై సాయిబాబా అంతా నువ్వుచూస్తూనే ఉంటావని ఆశిస్తున్నా అని పృథ్వీషా షేర్‌చేసాడు. సెలక్టర్లనుద్దేశించే ఈపోస్ట్‌చేసాడని అప్పట్లో ప్రచారంజరిగింది. ఆపోస్ట్ ఎవరినీ ఉద్దేశించి చేసింది కాదని తాజాగా షా స్పష్టంచేసాడు. అది నాపర్సనల్ అని ఆయన పేర్కొన్నాడు. తనపై జరిగిన ట్రోలింగ్‌ను పట్టించుకోనన్నాడు. డబ్బు, పేరుప్రఖ్యాతులవల్ల నాకు తలపొగరు వచ్చిందని విమర్శించేవాళ్లుఉన్నారని, కొంతమంది తమకు ఏదితోస్తే అదే సోషల్‌మీడియాలో రాస్తారని, నిజానికి అలాంటివాళ్లు నేరుగా నన్నుకలిసి మాట్లాడేదేమీ ఉండదని కానీ పిచ్చిరాతలు రాస్తారని వాటిని పట్టించుకోనన్నాడు. మంచి ప్రదర్శన చూపించినా సెలక్టర్లుపట్టించుకోకపోతే తీవ్రంగా బాధపడతానని పృథ్వీషా వెల్లడించాడు. ఇపుడు నాదృష్టిమాత్రం రంజీమీదే ఉందని, ముంబైని విజేతగా నిలపడంల నావంతుకృషిచేయాలని పృథ్వీషా చెప్పాడు.

## పెళ్లిలేకుండానే నవోమికి ప్రెగ్నెన్సీ!



**సిడ్నీ:** జపాన్ టెన్నిస్‌స్టార్ నవోమి ఒసాకా తొలిగ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్‌కు దూరం అయింది. కెరీర్‌లో నాలుగుగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుచుకున్న ఈజపాన్‌స్టార్ ఈ ఏడాదిమొత్తం ఆటకు దూరంగా ఉంటానని చెప్పింది. తానుప్రస్తుతం గర్భవతినని తెలిపిన ఒసాకా త్వరలోనే తల్లిని కాబోతున్నట్లు ట్వీట్‌చేసింది. మళ్లీ టెన్నిస్‌కోర్టులోకి రావాలనిచూస్తున్నా. కానీ నాజీవితానికి సంబంధించి చిన్న అప్‌డేట్‌మీతో పంచుకుంటున్నా.

నేనుభవిష్యత్తులో ఆడాల్సిన ఆట చాలా మిగిలే ఉంది. నాకు పుట్టబోయే బిడ్డ నామ్యాచ్‌లుచూడాలి. చూసి తన స్నేహితులతో ఆమెనాతల్లి అని చెప్పుకోవాలని పేర్కొంది. ప్రెగ్నెన్సీకి సంబంధించిన స్కాన్ రిపోర్టులుకూడా షేర్‌చేసింది. అయితే ఒసాకాకు ఇంకా పెళ్లికాలేదు. ఆమెప్రముఖ అమెరికన్ ర్యాపర్ సింగర్ అయిన కోరేడ్‌తోసహజీవనంచేస్తోంది. 2019నుంచి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారు. ఒసాకాకంటే కోరేడ్ ఓ ఏడాదిచిన్నోడు. ఇద్దరూ ఏడాదిపాటు సీక్రెట్‌గా సహజీవనంచేసారు. 2020లో వీరి రిలేషన్‌షిప్ బయటపడింది. అప్పటినుంచి ఇద్దరూ బహిరంగంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. తమ పెళ్లిగురించి ప్రకటించకపోయినా ఒసాకా మాత్రం తాజాగా తన ప్రెగ్నెన్సీగురించి ప్రకటించింది.

## ప్రవాసులకూ యుపిఐ సేవలు

**ముంబై, జనవరి 12:** విదేశాల్లో ఉండే భారతీయులు, భారత సంతతి వ్యక్తులు కూడా యుపిఐ సేవలను ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పించనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ప్రకటించింది. యుపిఐని అభివృద్ధి చేయడమే కాకుండా, దీని అమలు బాధ్యతలను చూస్తోంది ఈ సంస్థ. భారతీయ బ్యాంకుల్లో ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలున్న వారు యుపిఐ ద్వారా చెల్లింపులు, నగదు సేవలను వినియోగించుకోవచ్చు.

విదేశాల్లో ఉండే వారికి అక్కడి ఫోన్ నంబర్లు ఉంటాయి. ఆఫోన్ నంబర్లకు అనుసంధానమైన ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలకు లింక్‌చేసి, యుపిఐ సేవలను పొందొచ్చు. అంటే యుపిఐ సేవల కోసం భారతీయ సిమ్ కార్డు అవసరం లేదు. ముందుగా సింగపూర్, అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, ఒమన్, ఖాతార్, యుఎఇ, సౌదీ అరేబియా, హాంగ్‌కాంగ్ దేశాల్లో ఉండే వారికి





ఈ అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ దేశాల్లో ఉండే వారికి అక్కడి ఫోన్ నంబర్లు ఉంటాయి. ఆ ఫోన్ నంబర్లకు అనుసంధానమైన ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలకు లింక్ చేసి, యుపిఐ సేవలను పొందవచ్చు. అంటే యుపిఐ సేవల కోసం భారతీయ సిమ్ కార్డు అవసరం లేదు. ముందుగా సింగపూర్, అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, ఒమన్, ఖతార్, యుఎఇ, సౌదీఅరేబియా, హాంగ్‌కాంగ్ దేశాల్లో ఉండే వారికి ఈ అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ దేశాల్లోని భారత సంతతి వారు ఎన్‌ఆర్‌ఇ ఖాతాను, ఈ దేశాల్లో నివసిస్తున్న భారతీయులు ఎన్‌ఆర్‌ఒ ఖాతాను తెరిచి, వాటితో యుపిఐ సేవలు పొందవచ్చు. మరో యుపిఐ యూజర్‌కు నగదు బదలీ, చెల్లిం పుల సేవలను చేసుకోవచ్చు. విదేశీ మారకం నిర్వహణ చట్టం, ఆర్‌బిఐ నిబంధనలు వీరికి వర్తిస్తాయి.

## రియల్ ఎస్టేట్‌లో నంబర్ త్రీ హైదరాబాద్

**హైదరాబాద్, జనవరి 12:** దేశంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో కూడా రియల్ ఎస్టేట్ జోరందుకుంది. గత యేడాది హైదరాబాద్ స్థిరాస్తి విభాగంలోవాణిజ్య స్థలం వినియోగం 12శాతం పెరిగిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తన తాజా నివేదికలో వెల్లడించింది. మొత్తం 67 లక్షల చదరపు అడుగుల నిర్మాణ స్థలాన్ని కంపెనీలు అద్దెకు తీసుకున్నట్లు పేర్కొంది. దీనిద్వారా దేశవ్యాప్తంగా 8 ప్రధాననగరాల్లో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ కమర్షియల్ స్థలానికి



ఐటికంపెనీల నుంచి ఎక్కువ గిరాకీ లభిస్తున్నా, ఇటీవల కాలంలో ఇతర రంగాల కంపెనీలు అద్దెకు తీసుకోవడం చాలా పెరిగింది. కో వర్కింగ్, బిఎఫ్‌ఎస్‌ఐ విభాగాల కంపెనీలు ఇందులో ముందున్నాయని తెలిపింది. హైదరాబాద్‌లో చదరపు అడుగుల నిర్మాణ స్థలానికి సగటు అద్దె రూ.65గా ఉందని, 2021సంవత్సరంతో పోలిస్తే 6శాతం అధికమని తెలిపింది. ఇక నివాసగృహాల విషయానికివస్తే 2021లో హైదరాబాద్‌లో 43,847 కొత్త ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, 31,046 కొత్త ఇళ్ల అమ్మకాలు నమోదు అయ్యాయని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఇక 2021తో పోలిస్తే కొత్త ఇళ్ల నిర్మాణంలో 22.7శాతం ఇళ్ల అమ్మకాలలో 27.7శాతం వృద్ధి నమోదైంది. నివాస గృహాల చదరపు అడుగుల సగటు ధర 2021తో పోలిస్తే 5.6 శాతం అధికమై రూ.4,984కు చేరింది. నగరంలోని హైటెక్ సిటీ, కొండాపూర్, కూకట్ పల్లి, రాయదుర్గం, మణికొండ తదితర ప్రాంతాల్లో కార్యాలయాల గిరాకీ కూడా బాగానే ఉంది. ఇక నివాసాల విషయానికి వస్తే, గండిపేట, తెల్లాపూర్, కొల్లూరు, నార్సింగ్‌లలో ఆదరణ ఎక్కువగా ఉంది. ఇక్కడ కొత్త ప్రాజెక్టులు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే హైరదాబాద్ స్థిరాస్తి విభాగంలో ఐటి రంగమే ఒక ఇంధనంగా ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా హైదరాబాద్ బ్రాంచ్ సీనియర్ డైరెక్టర్ శామ్సన్ ఆర్థర్ తెలిపారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లోనే ముగిసాయి. ఆరంభంలో పాజిటివ్‌గా ఉన్నప్పటికీ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్ట్‌ల గడువు ముగియనున్న నేపథ్యంలో ఎఫ్‌ఐఐల భారీ విక్రయాలతో లాభాలు ఆవిరైపోయాయి. రోజంతా ఊగిసలాడిన సెన్సెక్స్ చివరికి 147 పాయింట్లు క్షీణించి 59,958 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 38 పాయింట్లు నష్టపోయి 17,858 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరోవైపు ఐటి దిగ్గజాల డిసెంబరు త్రైమాసిక ఆదాయాలు, యుఎస్ ద్రవ్యోల్బణ డేటా అంచనాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తత కొనసాగుతోంది. అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బిఐ లైఫ్, లార్సెన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, దివీస్ ల్యాబ్స్, బిపిసిఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## సాహ్ పాలిమర్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, జనవరి 12:** స్టాక్ మార్కెట్లో గురువారం సాహ్ పాలిమర్స్ సూపర్ ఎంట్రీ ఇచ్చింది. ఒక్కో షేర్ ధర రూ.100 కంటే తక్కువ ధర కలిగి ఉన్న ఐపిఒ నమ్మక ఇన్వెస్టర్లకు మాత్రం బలమైన రాబడులను అందించింది. తొలిరోజే మార్కెట్ అరంగేట్రంలో దాదాపుగా 30 శాతానికిపైగా ప్రీమియం రేటుకు జాబితా చేయబడింది. బిఎస్‌ఇ సూచిలో 30.77శాతం ప్రీమియంతో రూ.85 వద్ద లిస్టయ్యాయి. ఐపిఒలో స్టాక్స్ ఎలాట్ అయిన ఇన్వెస్టర్ల పంట పడిందనే చెప్పుకోవాలి. అలా షేర్లు కేటాయించబడిన వారికి ఒక్కో షేరుపై రూ.20 లాభాన్ని ఆర్జించాయి. లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. ఇది ఇన్వెస్టర్లు ఊహించిన దాని కంటే అత్యధిక పనితీరు. లిస్టింగ్ తర్వాత బిస్‌ఇలో కంపెనీ షేర్లు 5శాతం వరకు పెరిగాయి. ఆ తర్వాత షా పాలిమర్స్ షేరు ధర రూ.89.25కి చేరుకుంది. కంపెనీ ఐపిఒ సమయంలో కంపెనీ షేర్లకు రూ.61-65ను ప్రైస్ బ్యాండ్‌గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ సమయానికి షా పాలిమర్స్ షేరు ధర ఇష్యూ ధర కంటే దాదాపుగా 37 శాతం వరకు పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చాయి. ఎన్‌ఎస్‌ఇలో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ 56,10,000 షేర్లకు వ్యతిరేకంగా 9,79,44,810 షేర్లకు బిడ్లను అందుకుంది. రిటైల్ ఇండివిజువల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 39.78 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ సెగ్మెంట్ 32.69 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ షేర్ 2.40 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది.

SAH POLYMERS LIMITED

## ఉద్యోగులకు టిసిఎస్ వేరియబుల్ పే

**ముంబై, జనవరి12:** ఐటి కంపెనీల్లో ఉద్యోగులకు వేరియబుల్ పే విధానాన్ని అమలు చేస్తారని మనందరికీ తెలిసిందే. అయితే కంపెనీ పనితీరును బట్టివాటి చెల్లింపులు ఆధారపడి ఉంటాయి. ఈ సమయంలో ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ వెల్లడించింది. తాను 100 శాతం వేరియబుల్ పే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన చేసింది. టిసిఎస్ ఇటీవల విడుదల చేసిన మూడో త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. దీంతో కంపెనీ షేర్లు కూడా స్టాక్ మార్కెట్లో నష్టాలను చవిచూశాయి. కానీ కంపెనీ తనఉద్యోగులకు మాత్రం శుభవార్త చెప్పింది. అర్హులైన ఉద్యోగులందరికీ 100 శాతం వేరియబుల్ పే చెల్లింపులు చేస్తామని తెలిపింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నిర్ణయం వల్ల దాదాపుగా 70శాతం మంది ఉద్యోగులు లాభపడనున్నట్లు సమాచారం. ఐటి రంగంలో అత్యుత్తమ కంపెనీగా కొనసాగుతున్న టిసిఎస్, మిగిలిన 30శాతం మంది ఉన్నతాధికారుల పనితీరు ఆధారంగా వేరియబుల్ వేతనాన్ని ప్రకటించింది. ఉన్నతాధికారుల పనితీరు అద్భుతంగా ఉంటే 100 శాతానికి పైగా చెల్లింపు చేయాలని కంపెనీ నిర్ణయించినట్లు సమాచారం. ఆపరేటింగ్ మార్జిన్ సమస్య ఉన్నప్పటికీ, రెండవ త్రైమాసికంలోనూ టిసిఎస్ తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ పే చెల్లించింది. టిసిఎస్ కంపెనీ ఆటుపోట్లు ఉన్నప్పటికీ తన ఉద్యోగులకు రెండు త్రైమాసికాల్లోనూ 100 శాతం వేరియబుల్ పే చెల్లించాలని నిర్ణయించింది. అయితే అదే సమయంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు 65శాతం వేరియబుల్ పే మొత్తం లభిస్తుందని, సి3ఎ కేటగిరీ, అంతకంటే ఎక్కువ ఉన్న ఉద్యోగులకు వారి పనితీరు ఆధారంగా బోనస్ ఇవ్వబడుతుందని కంపెనీ మానవ వనరుల డిపార్ట్‌మెంట్ పంపిన అంతర్గత మెయిల్‌లో వెల్లడించింది.

## 11% క్షీణించిన రత్నాభరణాల ఎగుమతులు

**న్యూఢిల్లీ, జనవరి 12:** గతేడాది డిసెంబర్‌లో మొత్తం రత్నాభరణాల ఎగుమతులు 11.25 శాతం తగ్గి రూ.19,432.88 కోట్లుగా నమోదయ్యాయని జెమ్స్ అండ్ జ్యుయెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) తెలిపింది. ధరలు పెరగడం, జీవనవ్యయంపై ప్రభావం చూపడం వంటి కారణాలతోనే ఎగుమతులు పడిపోయాయని కూడా జిజెఇపిసి ఒక ప్రకటనలో తెలిపింది. అంతకుముందు 2021, డిసెంబర్‌లో రత్నాభరణాల ఎగుమతులు రూ. 21,896.46 కోట్లుగా ఉంది. అలాగే 2022 ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో మొత్తం ఎగుమతులు 6.28 శాతం పెరిగి రూ.2,27,534.50 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో రూ.2,14,087.94 కోట్ల విలువైన రత్నాభరణాల ఎగుమతులు నమోదయ్యాయి. గతేడాది తొమ్మిది నెలల కాలంలో మొత్తం ఎగుమతులు సానుకూల ధోరణిని సూచిస్తున్నాయి. కానీ డిసెంబర్ నెలకు



సంబంధించి గణాంకాలు ద్రవ్యోల్బణం, ఇతర అంతర్జాతీయ ప్రతికూల పరిణామాల కారణంగా తగ్గాయని జిజెఇపిసి చైర్మన్ అన్నారు.

## వాణిజ్యం

### ఆమ్రపాలి గ్రూప్ ఎండీపై హత్య కేసు

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఎనిమిదేళ్ల క్రితం నాటి ఓ హత్య కేసులో ఆమ్రపాలి గ్రూప్ ఎండీ అనిల్ శర్మపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. ఆయనతో సహా మొత్తం ఆరుగురిపై అభియోగాలు మోపింది. బీహార్‌లోని లఖిసరాయ్‌లో ఉన్న బాలికా విద్యాపీఠ్ సెక్రటరీ డాక్టర్ శరత్ చంద్ర 2014 ఆగస్టులో హత్యకు గురయ్యారు. పాట్నా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. విద్యాపీఠ్‌కు చెందిన భూముల్ని, ఇతర ఆస్తుల్ని కాజేయాలన్న ఉద్దేశంతోనే శరత్ చంద్రను హత్యచేశారని సిబిఐ ఆరోపించింది. శరత్ చంద్ర భార్య ఫిర్యాదు మేరకు ఈ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

మరికొంత మందితో కలిసి అనిల్ శర్మ విద్యాపీఠ్ ట్రస్ట్‌ను దోచుకున్నారని ఆమె దానిలో ఆరోపించారు. 2009లో భూముల్ని, ఇతర ఆస్తుల్ని హస్తగతం చేసుకొని శరత్ చంద్రను పదవి నుంచి తొలగించారని పేర్కొన్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వివాదం ఏర్పడిందని తెలిపారు. హత్య జరగడానికి ముందు కూడా శరత్ చంద్రపై పలుసార్లు దాడులు జరిగాయని తాజాగా సిబిఐ పేర్కొంది. విద్యాపీఠ్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆయన పలుసార్లు ప్రశ్నించడం వల్లే అలా జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో తెలిసినట్లు తెలిపింది. విద్యాపీఠ్ ఆదాయాన్ని చట్టవిరుద్ధంగా వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేసుకోవడంపై శరత్ చంద్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొంది. దీంతో ఆయన, ఆయన ఇంటిపై పలుసార్లు దాడి చేసినట్లు వెల్లడించింది. మరోవైపు ఆమ్రపాలి గ్రూప్ నిధుల అవకతవకల నేపథ్యంలో అనిల్ శర్మపై ఇప్పటికే పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14